# వర్తమాన సమయప్రమాణంగా వైరాగ్యవృత్తిని ప్రత్యక్షం చేసి సాధన యొక్క వాయుమండలాన్ని తయారు చేయండి ..... 18-1-99

ఈరోజు స్నేహసాగరుడు బాప్‌దాదా తన యొక్క అతి స్నేహి పిల్లలను కలుసుకుంటున్నారు.

ఈరోజు విశేషంగా స్నేహం యొక్క రోజు. అమృతవేళ నుండి నలువైపుల పిల్లలు స్నేహం యొక్క అలలలో తేలియాడుతున్నారు, ప్రతి ఒక్కరి మనస్సు యొక్క స్నేహం మనోభిరాముడైన బాబా దగ్గరికి చేరుకుంది. బాప్‌దాదా కూడా పిల్లలందరికీ స్నేహానికి జవాబుగా స్నేహం మరియు సమర్ధత యొక్క వరదానాన్ని ఇస్తున్నారు. బాప్‌దాదా ఈరోజుని యజ్ఞ స్థాపనలో విశేష పరివర్తనారోజు అని అంటారు. ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా వెన్నెముక అయ్యి తన పిల్లలను సాకార రూపంలో విశ్వవేదికపై ప్రత్యక్షం చేసారు. అందువలనే ఈరోజుని పిల్లల ప్రత్యక్షతారోజు అని అంటారు. సమర్ధ రోజు అని అంటారు. విల్‌పవర్ ఇచ్చిన రోజు అని అంటారు. బ్రహ్మాబాబా గుప్త రూపంలో కార్యం చేయిస్తున్నారు. వేరు అవ్వలేదు, వెంటే ఉన్నారు కానీ గుప్త రూపంలో కార్యం చేయిస్తున్నారు. ఈ అవ్యక్తదినోత్సవం పిల్లల కార్యంలో తీవ్ర వేగాన్ని తీసుకువచ్చే రోజు. ఇప్పుడు కూడా ప్రతి ఒక బిడ్డకి ఛత్రఛాయ అయ్యి పాలనా కర్తవ్యాన్ని చేస్తున్నారు. ఎలా అయితే తల్లి, పిల్లలకు ఛత్రఛాయ అవుతుందో అలాగే బ్రహ్మా తల్లి అమృతవేళ నుండి నలువైపుల పిల్లలను సంభాళిస్తారు. సాకారంలో పిల్లలే నిమిత్తులు కానీ భాగ్యవిధాత బ్రహ్మా తల్లి ప్రతి బిడ్డ యొక్క భాగ్యాన్ని చూసి పిల్లలకు విశేష శక్తి, ధైర్యం, ఉత్సాహ, ఉల్లాసాలను ఇచ్చి పాలన చేస్తుంటారు. శివబాబా తోడుగా అయితే ఉంటారు కానీ విశేషంగా బ్రహ్మాబాబాకి పాలన యొక్క పాత్ర ఉంది.

ఈరోజు భాగ్యవిధాత బ్రహ్మాబాబా ప్రతి బిడ్డకి స్నేహానికి బదులుగా వరదానాల భండారాను పంచుతున్నారు. ఏ బిడ్డ అయితే అవ్యక్త స్థితిలో స్థితులై కలయిక జరుపుకుంటారో ఆ ప్రతి బిడ్డకి ఏ వరదానం కావాలంటే ఆ వరదానం సహజంగా ప్రాప్తిస్తుంది. వరదానాల భండారా తెరిచి ఉన్నది. ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత ప్రాప్తించే శ్రేష్టమైన రోజు. స్నేహానికి బదులు ఏమిటంటే సహజ వరదానాల బహుమతి. బహుమతి కోసం శ్రమ చేయవలసిన అవసరం ఉండదు, సహజంగా లభిస్తుంది. బహుమతిని అడగరు, స్వతహాగా లభిస్తుంది. పురుషార్ధం ద్వారా వరదానం యొక్క అనుభూతి అనేది వేరే విషయం. కానీ ఈరోజు బ్రహ్మా తల్లి పిల్లల స్నేహానికి ఫలితంగా వరదానం ఇస్తున్నారు. అయితే ఈరోజు అందరూ సహజ వరదానం పొందిన అనుభూతి చేసుకున్నారా? ఇప్పుడు కూడా సత్యమైన మనస్సు యొక్క స్నేహానికి రిటన్‌గా వరదానాన్ని పొందవచ్చు. వరదానం పొందడానికి సాధనం - మనస్సు యొక్క స్నేహం. ఎక్కడ మనస్సు యొక్క స్నేహం ఉంటుందో, స్నేహం ఎలాంటి ఖజానా అంటే ఆ ఖజానా ద్వారా, బాప్‌దాదా ద్వారా ఏది కావాలంటే ఆ అవినాశి వరదానాన్ని పొందవచ్చు. అటువంటి స్నేహ ఖజానా ప్రతి ఒక్కరి దగ్గర ఉందా? స్నేహం యొక్క ఖజానా ఉంది కనుకనే వచ్చారు కదా! స్నేహం ఆకర్షించి తీసుకువచ్చింది మరియు స్నేహంలో ఉండటం చాలా సహజం. పురుషార్ధం యొక్క శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. స్నేహం యొక్క అనుభూతి ప్రతి ఆత్మకి తప్పక ఉంటుంది. ఇప్పుడు స్నేహం చెల్లాచెదురు అయిపోయింది. కొంచెం అక్కడ, కొంచెం ఇక్కడ అలా చెల్లాచెదురు

Created by Universal Document Converter

అయిపోయిన స్నేహాన్ని ఒకేవైపు జోడించారు. ఎందుకంటే మొదట వేర్వేరు సంబంధాలు ఉండేవి. ఇప్పుడు ఒకనితోనే సర్వసంబంధాలు ఉన్నాయి. కనుక స్నేహం అంతా ఒకనితోనే ఉంది. అందువలనే ప్రతి ఒక్కరు నా బాబా అని అంటారు. స్నేహం ఎవరితో ఉంటుంది? నా వారు అని అనుకున్నవారితో ఉంటుంది. అందరు నా బాబా అంటారు కదా లేక దాదీల బాబా అంటారా? మహారథీల బాబా అంటారా? అందరి బాబా కదా! ఈరోజు ప్రతి ఒక్కరు ఎన్నిసార్లు మనస్సుతో నా బాబా, నా బాబా అని అన్నారు! అందరూ నా బాబా, నా బాబా అంటూ ఆత్మిక సంభాషణ చేశారు కదా? మొత్తం రోజంతా ఏమి చేసారు? స్నేహ పుష్పాలను బాప్‌దాదాకి అర్పించారు. బాప్‌దాదా దగ్గరికి స్నేహ పుష్పాలు చాలా చాలా చేరుకున్నాయి. స్నేహం చాలా బాగా ఉంది, ఇప్పుడు బాబా చెప్తున్నారు - స్నేహ స్వరూపాన్ని సాకారంలో ప్రత్యక్షం చేయండి సమానంగా అవ్వటం అంటే ఇదే. సమానంగా అయ్యే లక్ష్యం అయితే అందరికీ ఉంది కానీ ఇప్పుడు సాకారంలో లక్షణాలు కనిపించాలి. ఏ పిల్లలను చూసినా, ఎవరు కలిసినా, సంబంధ, సంపర్కంలోకి వచ్చినా, వారికి ఈ లక్షణాలు కనిపించాలి - పరమాత్మ బాబా యొక్క, బ్రహ్మాబాబా యొక్క గుణాలు మీ ముఖం మరియు మూర్తి ద్వారా కనిపించాలి, వీరి నయనాలు, వీరి మాటలు, వీరి వృత్తి, వీరి వైబ్రేషన్స్ అతీతమైనవి అని అనిపించాలి. మధువనానికి వస్తే ఇక్కడ బ్రహ్మాబాబా యొక్క కర్మ సాకారంగా జరిగిన కారణంగా ఈ భూమిలో తపస్సు, కర్మ మరియు త్యాగం యొక్క తరంగాలు నిండి ఉన్న కారణంగా ఇక్కడ సహజంగా అనుభవం చేసుకుంటారు - ఇది ఒక అతీత ప్రపంచం అని, ఎందుకంటే బ్రహ్మాబాబా మరియు విశేష పిల్లల యొక్క వైబ్రేషన్స్ ద్వారా వాయుమండలం అలౌకికంగా తయారై ఉంది. అలాగే ఏ పిల్లలు ఎక్కడ ఉంటున్నా కానీ, ఏ కర్మక్షేత్రమైనా, ప్రతి ఒక్క బిడ్డ ద్వారా బాబా సమానమైన గుణాలు, కర్మ మరియు శ్రేష్టవృత్తి యొక్క వాయుమండలం అనుభవంలోకి రావాలి. దీనినే బాబా సమానంగా అవ్వటం అని బాప్‌దాదా అంటారు. ఇప్పటివరకు బాబా సమానంగా అవ్వాల్సిందే అని ఏదైతే సంకల్పంలో ఉందో అది ఇప్పుడు ముఖం మరియు నడవడిక ద్వారా కనిపించాలి. ఎవరు సంబంధ, సంపర్కంలోకి వచ్చినా కానీ వీరు బాబా సమాన ఆత్మలు అనే మాట రావాలి. (మధ్యమధ్యలో దగ్గు వస్తుంది) ఈరోజు మైక్ కరాబుగా ఉంది అయినా కలుసుకోవాలి కదా! ఇది కూడా మైక్ కదా! ఈ మైక్ పని చేయకపోతే ఈ స్థూలమైన మైక్‌కి కూడా ఏమి పని ఉండదు. ఇది వాతావరణం యొక్క ఫలం, ఏమి ఫర్వాలేదు. బాప్‌దాదా పిల్లలందరి నుండి ఈ ప్రత్యక్షత కోరుకుంటున్నారు. ఎలా అయితే వాణీ ద్వారా ప్రత్యక్షం చేసి ప్రభావితం చేస్తున్నారు కదా, అంటే వాణి యొక్క ప్రభావం పడుతుంది దాని కంటే గుణాలు మరియు కర్మ యొక్క ప్రభావం ఎక్కువ. వీరి నయనాలలో ఏదో విశేషత ఉంది అని ప్రతి ఒక్క బిడ్డ యొక్క నయనాల ద్వారా అనుభవం అవ్వాలి. సాధారణమైనవిగా అనుభవం చేసుకోకూడదు. అలౌకికమైనవి అనిపించాలి. వీరు ఈవిధంగా ఎలా తయారయ్యారు మరియు ఎక్కడి నుండి తయారయ్యారు అని వారి మనస్సులో ప్రశ్న రావాలి. వీరిని తయారుచేసిన వారు ఎవరు? అని వారికి వారే అనుకోవాలి లేదా అడగాలి. ఈరోజులలో ఏదైనా గొప్ప వస్తువుని చూస్తే దీనిని తయారుచేసినవారు ఎవరు అని అడుగుతారు కదా! అదేవిధంగా బాబా సమానమైన మీ స్థితి ద్వారా బాబాని ప్రత్యక్షం చేయండి. ఈరోజులలో చాలామంది ఆత్మలు అనుకుంటున్నారు - ఈ సాకార సృష్టిలో, ఈ వాతావరణంలో ఉంటూ ఇటువంటి ఆత్మలు ఎవరైనా తయారుకాగలరా

Created by Universal Document Converter

అని! అలాంటి వారికి మీరు ప్రత్యక్షంగా చూపించండి - తయారవ్వవచ్చు మరియు మేము తయారుఅయ్యాము అని. ఈరోజులలో ప్రత్యక్షరుజువుని ఎక్కువగా అంగీకరిస్తున్నారు. వినటం కంటే కూడా ఎక్కువగా చూడాలి అనుకుంటున్నారు. నలువైపుల ఎంతమంది పిల్లలు ఉన్నారో అంతమంది బాబా సమానంగా ప్రత్యక్ష రుజువుగా అయిపోతే అందరూ తెలుసుకోవటంలో మరియు అంగీకరించడంలో శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. అప్పుడు మీ ప్రజలు త్వరత్వరగా తయారయిపోతారు. శ్రమ, సమయం తక్కువ పడతాయి మరియు ప్రత్యక్షరుజువుని అనుభవం చేసుకోవటం ద్వారా వారికి ప్రజలు అనే స్టాంప్ పడిపోతుంది. రాజా, రాణీగా అవ్వవలసింది మీరు కదా!

బాప్‌దాదా ఒక విషయం గురించి మరలా ధ్యాస ఇప్పిస్తున్నారు - వర్తమాన వాయుమండలం అనుసారంగా మనస్సులో, హృదయంతో ఇప్పుడు వైరాగ్యవృత్తిని ప్రత్యక్షం చేయండి. బాప్‌దాదా ప్రతి ఒక్కరిని కుటుంబంలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా, ఎక్కడ ఉంటున్నా కానీ ప్రతి ఒక్కరికి స్థూలసాధనాలను ఇచ్చారు, తినడానికి, త్రాగడానికి, ఉండడానికి కావలసిని సాధనాలు లేకుండా ఏ పిల్లలూ లేరు. బేహద్‌వైరాగ్య వృత్తిలో ఉంటూ అవసరమైన సాధనాలన్నీ అందరి దగ్గర ఉన్నాయి. ఒకవేళ ఎవరిదగ్గరైనా లేకపోతే అది వారి సోమరితనం మరియు నిర్లక్ష్యం కారణంగానే కానీ డ్రామానుసారం అందరి దగ్గర సాధనాలు ఉన్నాయి అనేది బాప్‌దాదాకి తెలుసు. అవసర సాధనాలు ఉండాలి కానీ అక్కడక్కడ అవసరాన్ని మించి సాధనాలు ఉన్నాయి. సాధన తక్కువ మరియు సాధనాలను ఉపయోగించటం మరియు ఉపయోగింపచేయటం ఎక్కువగా ఉంది. అందువలనే బాబా సమానంగా అయ్యే ఈరోజున బాప్‌దాదా విశేషంగా ధ్యాస ఇప్పిస్తున్నారు - సాధనాల ప్రయోగం యొక్క అనుభవం ఇప్పుడు చాలా చేసుకున్నారు, ఏది చేసుకున్నారో అది చాలా మంచిది కానీ ఇప్పుడు సాధనని పెంచాలి అంటే బేహద్‌వైరాగ్యవృత్తిని తెచ్చుకోవాలి. బ్రహ్మాబాబాని చూసారు కదా - అంతిమఘడియ వరకు పిల్లలకు చాలా సాధనాలు ఇచ్చారు కానీ స్వయం సాధనాల యొక్క ప్రయోగానికి దూరంగా ఉన్నారు, ఉంటూ కూడా దూరంగా ఉండటం - దీనినే వైరాగ్యం అంటారు. మన దగ్గర ఏమీ లేకుండా మాకు వైరాగ్యం, మేము వైరాగులం అని అంటే అది ఎలా కుదురుతుంది! ఆ విషయమే వేరు. అన్నీ ఉంటూ కూడా జ్ఞానం మరియు విశ్వకళ్యాణ భావన ద్వారా, బాబాని మరియు స్వయాన్ని ప్రత్యక్షం చేసే భావన ద్వారా ఇప్పుడు సాధనాలకు బదులు బేహద్‌వైరాగ్యం ఉండాలి. స్థాపన ఆదిలో సాధనాల లోటులేదు, కానీ బేహద్‌వైరాగ్యవృత్తి యొక్క భట్టీలో ఉండేవారు. 14 సంవత్సరాలు తపస్సు చేశారు, బేహద్‌వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలం ఉండేది. బాప్‌దాదా ఇప్పుడు చాలా సాదనాలను ఇచ్చారు, ఇప్పుడు సాధనాలకు ఏ లోటు లేదు, అన్నీ ఉంటూ కూడా బేహద్‌వైరాగ్యవృత్తిలో ఉండాలి. విశ్వ ఆత్మల కళ్యాణం కోసం ఈ సమయంలో ఈ విధి అవసరం ఎందుకంటే నలువైపుల కోరికలు పెరిగిపోతున్నాయి, కోరికలకు వశం అయ్యి ఆత్మలు అలజడిలో ఉన్నారు, ఎంత కోటీశ్వరులైనా అయినా కానీ కోరికల కారణంగా అలజడిగా ఉన్నారు. వాయుమండలంలో ఆత్మల యొక్క అలజడికి విశేషకారణం - ఈ హద్దులోని కోరికలు. ఇప్పుడు మీ యొక్క బేహద్‌వృరాగ్యవృత్తి ద్వారా ఆ ఆత్మలలో కూడా వైరాగ్యవృత్తిని వ్యాపింపచేయండి. మీ వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలం లేకుండా ఆత్మలు సుఖీగా, శాంతిగా కాలేవు. అలజడి నుండి ముక్తి

Created by Universal Document Converter

అవ్వరు. ఎందుకంటే మీరు వృక్షానికి వేర్లు. వృక్షంలో బ్రాహ్మణులకు ఏ స్థానం చూపించారు? వేర్లలో చూపించారు కదా! కనుక మీరు పునాది, మీ అల విశ్వంలో వ్యాపిస్తుంది. అందువలన బాప్‌దాదా విశేషంగా సాకారంలో బ్రహ్మాబాబా సమానంగా అయ్యే విధి మరియు వైరాగ్యవృత్తి వైపు విశేష ధ్యాస ఇప్పిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ అనుభవం చేసుకోవాలి - వీరు సాధనాలకు వశమయ్యేవారు కాదు, సాధనలో ఉండేవారు అని. అన్నీ ఉంటూ కూడా వైరాగ్యవృత్తిలో ఉండాలి. అవసర సాధనాలను ఉపయోగించుకోండి కానీ ఎంత వీలైతే అంత మనస్పూర్వక వైరాగ్య వృత్తితో ఉండాలి, సాధనాలకు వశీభూతమై ఉండకూడదు. ఇప్పుడు సాధన యొక్క వాయుమండలాన్ని నలువైపుల తయారు చేయండి. సమయం యొక్క సమీపతను అనుసరించి సత్యమైన తపస్సు లేక సాధన - బేహద్‌వైరాగ్యం. ఈ సంవత్సరంలో సేవను బాగా విస్తరించారు. ఈ సంవత్సరం నలువైపుల పెద్ద, పెద్ద ప్రోగ్రామ్స్ చేసారు మరియు సేవ ద్వారా సహయోగి ఆత్మలు కూడా చాలా మంది తయారయ్యారు. సమీపంగా వచ్చారు, సంపర్కంలోకి వచ్చారు కానీ కేవలం సహయోగిగానే తయారుచేయాలా? అంతవరకే ఉంచాలా ఏమిటి? సహయోగి ఆత్మలు మంచి మంచివారు ఉన్నారు, కానీ ఇప్పుడు ఆ సహయోగి క్వాలిటీ ఆత్మలను మరింత సంబంధంలోకి తీసుకురండి, అనుభవం చేయించండి దీని ద్వారా వారు సహయోగి నుండి సహజయోగి అయిపోవాలి. దీని కొరకు 1. సాధన యొక్క వాయుమండలం 2. బేహద్ వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలం ఉండాలి వీటి ద్వారా వారు సహయోగి నుండి సహజ యోగి అయిపోవాలి. వారి సేవ చేస్తూ ఉండండి కానీ వెనువెంట సాధన మరియు తపస్సు యొక్క వాయుమండలం అవసరం.

ఇప్పుడు నలువైపుల శక్తిశాలి తపస్సు చేయాలి. ఆ తపస్సు మనసాసేవకి నిమిత్తం అవ్వాలి. ఇప్పుడు ఈవిధమైన శక్తిశాలి సేవ తపస్సు ద్వారా చేయాలి. ఇప్పుడు మనసాసేవ అంటే సంకల్పం ద్వారా సేవ యొక్క ప్రేరణ రావాలి, ఇప్పుడు ఇది అవసరం. సమయం సమీపంగా వస్తూ ఉంది కనుక నిరంతరస్థితి మరియు నిరంతర శక్తిశాలి వాయుమండలం అవసరం. బాబా సమానంగా అవ్వాలంటే మొదట బేహద్‌వైరాగ్యవృత్తిని ధారణ చేయండి. బ్రహ్మాబాబాలో అంతిమం వరకు ఇదే విశేషతను చూశారు. వైభవాలపై తగుల్పాటు లేదు, పిల్లలపై తగుల్పాటు లేదు .... అన్నింటితో వైరాగ్యవృత్తి. ఈరోజు బాబా సమానంగా అవ్వాలనే పాఠాన్ని పక్కా చేసుకోవాలి. బ్రహ్మాబాబా సమానంగా అవ్వాల్సిందే అంతే. ఈవిధమైన దృఢనిశ్చయం తప్పకుండా ముందుకు తీసుకువెళ్తుంది.

ఈరోజు బహుమతి లభించాలి కదా అని పిల్లలందు ఆలోచిస్తున్నట్లు ఉన్నారు. ఇప్పుడు నలువైపుల పిల్లలందరు లేరు కేవలం ఇక్కడికి వచ్చిన మీకే బహుమతి ఇవ్వనా! ప్రైజ్ అయితే ఉంది కానీ బాప్‌దాదా చెప్తున్నారు - ప్రతి ఒక్కరు సంవత్సరం అంతా సర్వబంధనాల నుండి ముక్తిగా ఉండాలి. జాబితా తీసారు కదా! ఎన్ని బంధనాలు వచ్చాయి? (18 బంధనాలు) 18 బంధనాల నుండి స్వప్నం వరకు కూడా ముక్తి అవ్వాలి, స్వప్నంలో కూడా ఏ బంధన యొక్క రూపు రేఖ రాకుండా ఉండాలి. అటువంటి వారినే ముక్తులు అని అంటారు. చేతులు అయితే చాలా సహజంగా ఎత్తుతున్నారు. బాబాకి తెలుసు, చేతులు ఎత్తిస్తే చాలా రకాలుగా చేతులు ఎత్తుతారు అయినా కానీ బాప్‌దాదా చెప్తున్నారు - ఈ పరిశీలన ద్వారా చేతులు ఎత్తడానికి తయారుగా ఉన్నారా! ఎంత మంది తయారుగా ఉన్నారో, ఎవరెవరు తయారుగా ఉన్నారో బాప్‌దాదాకి తెలుసు. ఇప్పుడు కూడా మరింత అంతర్ముఖి అయ్యి సూక్ష్మ పరిశీలన చేసుకోండి

Created by Universal Document Converter

ఎవరికీ దు:ఖం ఇవ్వలేదు మంచిది, కానీ సుఖం యొక్క ఖాతా ఎంత జమ అవ్వాలో అంత అయ్యిందా? ఎవరినీ కోపగించుకోనివ్వలేదు కానీ రాజీ చేసుకున్నారా? వ్యర్థం ఆలోచించలేదు కానీ వ్యర్థానికి బదులు అంతగానే శ్రేష్ఠసంకల్పాలు జమ అయ్యాయా? అందరి పట్ల శుభభావన పెట్టుకున్నారు కానీ శుభభావనకి ఫలితం లభించిందా? అంటే వారు మారినా మారకపోయినా కానీ మీరు వారితో సంతుష్టంగా ఉన్నారా? ఈవిధమైన మిమ్మల్ని మీరు సూక్ష్మ పరిశీలన చేసుకోండి. ఈ సూక్ష్మ పరిశీలనలో పాస్ అయితే చాలా మంచిది. ఇలా పాస్ అయిన ఆత్మలు మీ మీ సేవాకేంద్రాలలో మీ పేరు మరియు అన్ని విషయాలో ఎంత శాతం ఫలితం ఉంది? సుఖం ఎంతమందికి ఇచ్చారు? ఎంతమందిని రాజీ చేసుకున్నారు? కోపగించు కున్నవారిని రాజీ చేసుకున్నారా? లేక రాజీగా ఉన్నవారినే రాజీ చేసుకున్నారా? ఇవన్నీ పరిశీలించుకుని చేసుకుని అన్నింటిలో మీరు పాస్‌విత్‌ఆనర్ అయితే మీ పేరు వ్రాసి మీ టీచర్‌కి ఇవ్వండి. చిన్న చిన్న సేవాకేంద్రాల వారు నిమిత్తమైన పెద్ద అక్కయ్యలకు ఇవ్వాలి అన్నీ కలిపి జోన్ యొక్క ముఖ్యకేంద్రానికి చేరాలి. అందరి పేర్లు జోన్ వారి వద్ద నమోదు చేయించుకోండి మరియు జోన్ వారు దగ్గరలో ఉన్న స్థానాలలోని ఆత్మల యొక్క పేర్లు మధువనానికి పంపాలి. ఆ తర్వాత బహుమతి లభిస్తుంది, ఆ తర్వాత చప్పట్లు కొడతారు. ఇలా పాస్‌విత్‌ఆనర్ అయినవారికి బహుమతి లభించవలసిందే. అది అయితే లభిస్తుంది కానీ సత్యమైన మనస్సుతో, సత్యమైన బాబాకి మీ సత్యమైన ఖాతా చెప్పాలి. మరియు బహుమతి తీసుకోవాలి ఎందుకంటే బాప్‌దాదా దగ్గరికి అందరి సంకల్పాలు అయితే చేరతాయి కదా! చేతులు ఎత్తిన వారిలో చాలా కల్తీ ఉన్నట్లు బాప్‌దాదా చూశారు మరియు అర్థం చేసుకోకుండానే చేతులు ఎత్తేస్తున్నారు. ఇలా కల్తీగా చేతులు ఎత్తితే బాప్‌దాదా బహుమతి ఇవ్వకపోతే బావుండదు కదా! అందువలన నియమానుసారంగా పాస్‌విత్‌ఆనర్ అయితే చాలా, చాలా మహిమ లభిస్తుంది మరియు అటువంటి వారి పేరు బ్రాహ్మణాత్మ లందరిలో ప్రసిద్ధి అవ్వాలి కదా! మంచిది, ఎక్కువమంది బాగా శ్రమించారు, ధ్యాస ఉంది కానీ సంపూర్ణం అనే విషయం చెప్తున్నాను. ఎవరైతే శ్రమ చేసారో వారికి ఈరోజు బహుమతికి బదులు శుభాకాంక్షలు ఇస్తున్నాను. తర్వాత బహుమతి ఇస్తాను. సరేనా!

మరోవిషయం ఏమిటంటే అన్ని జోన్‌ల వారు మార్చి లోపు మైక్‌ని తీసుకురావాలి. అందరికీ గుర్తు ఉండే ఉంటుంది. అయితే మొదట మార్చిలో బాప్‌దాదా జోన్ వారిని ఫలితం అడుగుతారు. ఎవరు, ఏ రకమైన మైక్‌ని తయారు చేశారు అని. వీరు మైక్ అని మీరు చెప్పేస్తారు కానీ వారు చిన్న మైక్ అవుతారు. కేవలం ఒక నగరానికే మైక్ అయిన వారు వస్తారు వారు ఆ పట్టణానికే కానీ జోన్‌కి కాదు, వారినే చిన్న మైక్ అని అంటారు. అటువంటి మైక్‌ని ఎవరు తయారుచేశారు అని బాప్‌దాదా అడుగుతారు. ఒకవేళ ఏ జోన్ వారు అయినా చివరి మిలనానికి రాలేకపోతే చీటీ వ్రాసి చివరి మిలనానికి పంపించాలి. వస్తే జోన్ హెడ్స్ అందరికీ ఆహ్వానం. ఒకవేళ రాలేకపోతే అంటే ఏ కారణంగా అయినా రాలేకపోతే చీటీ వ్రాసి పంపినా సరిపోతుంది. ఆ తర్వాత బాప్‌దాదా అలా మైక్ అయిన వారందరినీ కలిపి సంఘటనగా ఒక కార్యక్రమం పెడతారు. అలాగని మార్చికి మైక్‌లను తీసుకురమ్మని కాదు, వారిని అక్కడే ఉండనివ్వండి, మీరు రండి. మైక్ అయిన వారిని ఆర్భాటంగా స్వాగతించాలి కదా! కనుక వారికి ప్రత్యేకంగా కార్యక్రమం పెట్టి మొదటి నెంబర్, రెండవ నెంబర్, మూడవ నెంబర్ అని బహుమతి ఇస్తారు. సరే. జోన్‌వారికి స్పష్టంగా అర్థమైందా?

Created by Universal Document Converter

మార్చికి ఫలితం తీసుకురావాలి. మంచిది. ఇప్పుడు ఏమి జ్ఞాపకం ఉంచుకుంటారు? ఏ విషయంపై ధ్యాస పెట్టుకున్నారు? బేహద్‌వైరాగ్యంపై. ఇప్పుడు ఆత్మలను కోరికల నుండి రక్షించండి. పాపం చాలా దు:ఖంతో ఉన్నారు. చాలా అలజడిగా ఉన్నారు. కనుక ఇప్పుడు దయాహృదయులుగా అవ్వండి. బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా దయ యొక్క అలను వ్యాపింపచేయండి. ఇప్పుడు అందరు ఉన్నతోన్నతమైన పరంధామంలో బాబాతో పాటు కూర్చుని సర్వాత్మలకు దయాదృష్టినివ్వండి. వైబ్రేషన్స్ వ్యాపింపచేయండి. వ్యాపింపచేయగలరు కదా? ఇప్పుడు పరంధామంలో బాబాతో పాటు కూర్చోండి. అక్కడి నుండి బేహద్ దయ యొక్క వాయుమండలాన్ని వ్యాపింపచేయండి. (బాప్‌దాదా డ్రిల్ చేయించారు) మంచిది!

నలువైపుల ఉన్న అతిస్నేహి పిల్లలందరికీ, నలువైపుల ఉన్న సాధన చేసే శ్రేష్ఠ ఆత్మలకు, బాప్‌దాదాకి రోజంతటిలో చాలా ప్రియాతి ప్రియమైన, మధురాతి మధురమూన మనస్సు యొక్క పాట వినిపించేవారికి, ఆత్మికసంభాషణ చేసే శక్తులకు, గుణాల వరదానాలతో జోలెను నింపుకునేవారికి, బాప్‌దాదాకి అందరూ సంతోషం యొక్క పాట, స్నేహం యొక్క పాట, ఆత్మిక నషా యొక్క పాట, మధురాతి మధురమైన విషయాలు, మనస్సుని చాలా, చాలా మురిపించే విషయాలు వినిపించారు. మరియు బాప్‌దాదా కూడా వినటం మరియు కలయికలో లవలీనం అయిపోయారు. ఇలా సత్యంగా మనస్సు యొక్క ధ్వని వినిపించే పిల్లలు గొప్పవారు మరియు సదా గొప్పగానే ఉంటారు. ఇలా మదురాతి, మధురమైన పిల్లలకు, సదా బేహద్‌వైరాగ్యవృత్తి ధారణ చేసే వారికి, ధృఢనిశ్చయబుద్ధి పిల్లలకు, బాప్‌దాదా ఒకటికి కోటానుకోట్లరెట్లు స్నేహాన్ని బదులుగా ఇస్తున్నారు. మనోభిరాముని మనస్సులో ఉండే పిల్లలందరికీ చాలా, చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శివఅవతరణ మరియు పొదుపు యొక్క అవతారం ..... 13-2-99

ఈరోజు త్రిమూర్తి శివతండ్రి తన యొక్క అతి ప్రియాతిప్రియమైన, మధురాతిమధురమైన సాలిగ్రామ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు.

ఈరోజు శివుడు మరియు సాలిగ్రామాల యొక్క విశేషమైన రోజు. పిల్లలను కలుసుకుని బాబా సంతోషిస్తున్నారు. పిల్లల పుట్టినరోజు జరుపుకోవడానికి బాబా వచ్చారు మరియు మేము బాబా యొక్క పుట్టినరోజు జరుపుకోవడానికి వచ్చాము అని పిల్లలు అంటున్నారు. బాబాకి కూడా సంతోషంగా ఉంది మరియు పిల్లలకు కూడా సంతోషంగా ఉంది. ఎందుకు? ఎందుకంటే ఈ పుట్టినరోజు కల్పమంతటిలో అతీతమైనది మరియు ప్రియమైనది. మొత్తం కల్పంలో ఈవిధమైన పుట్టినరోజు ఎవరికీ జరగదు. తండ్రి మరియు పిల్లల యొక్క పుట్టినరోజు ఒకే సమయంలో - ఇలా మరే సమయంలో మరియు మరెవరిదీ జరగదు. కనుక మొదట బాప్‌దాదా పిల్లలకు కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లల యొక్క శుభాకాంక్షలు అయితే అమృతవేళ నుండి చాలా హృదయంతో చెప్పిన శుభాకాంక్షలన్నీ బాబా దగ్గరికి చేరాయి. బాప్‌దాదా ఇంతమంది పిల్లలను, సాలిగ్రామాలను చూసి ఓహో! గారాభ పిల్లలూ ఓహో!!, ఓహో! ప్రియమైన పిల్లలూ

Created by Universal Document Converter

మార్చ్‌కి ఫలితం తీసుకురావాలి. మంచిది. ఇప్పుడు ఏమి జ్ఞాపకం ఉంచుకుంటారు? ఏ విషయంపై ధ్యాస పెట్టుకున్నారు? బేహద్‌వైరాగ్యంపై. ఇప్పుడు ఆత్మలను కోరికల నుండి రక్షించండి. పాపం చాలా దు:ఖంతో ఉన్నారు. చాలా అలజడిగా ఉన్నారు. కనుక ఇప్పుడు దయాహృదయులుగా అవ్వండి. బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా దయ యొక్క అలను వ్యాపింపచేయండి. ఇప్పుడు అందరు ఉన్నతోన్నతమైన పరంధామంలో బాబాతో పాటు కూర్చుని సర్వాత్మలకు దయాదృష్టినివ్వండి. వైబ్రేషన్స్ వ్యాపింపచేయండి. వ్యాపింపచేయగలరు కదా? ఇప్పుడు పరంధామంలో బాబాతో పాటు కూర్చోండి. అక్కడి నుండి బేహద్ దయ యొక్క వాయుమండలాన్ని వ్యాపింపచేయండి. (బాప్‌దాదా డ్రిల్ చేయించారు) మంచిది!

నలువైపుల ఉన్న అతిస్నేహి పిల్లలందరికీ, నలువైపుల ఉన్న సాధన చేసే శ్రేష్ఠ ఆత్మలకు, బాప్‌దాదాకి రోజంతటిలో చాలా ప్రియాతి ప్రియమైన, మధురాతి మధురమూన మనస్సు యొక్క పాట వినిపించేవారికి, ఆత్మికసంభాషణ చేసే శక్తులకు, గుణాల వరదానాలతో జోలెను నింపుకునేవారికి, బాప్‌దాదాకి అందరూ సంతోషం యొక్క పాట, స్నేహం యొక్క పాట, ఆత్మిక నషా యొక్క పాట, మధురాతి మధురమైన విషయాలు, మనస్సుని చాలా, చాలా మురిపించే విషయాలు వినిపించారు. మరియు బాప్‌దాదా కూడా వినటం మరియు కలయికలో లవలీనం అయిపోయారు. ఇలా సత్యంగా మనస్సు యొక్క ధ్వని వినిపించే పిల్లలు గొప్పవారు మరియు సదా గొప్పగానే ఉంటారు. ఇలా మదురాతి, మధురమైన పిల్లలకు, సదా బేహద్‌వైరాగ్యవృత్తి ధారణ చేసే వారికి, ధృడనిశ్చయబుద్ధి పిల్లలకు, బాప్‌దాదా ఒకటికి కోటానుకోట్లరెట్లు స్నేహాన్ని బదులుగా ఇస్తున్నారు. మనోభిరాముని మనస్సులో ఉండే పిల్లలందరికీ చాలా, చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శివఅవతరణ మరియు పొదుపు యొక్క అవతారం ..... 13-2-99

**ఈరోజు త్రిమూర్తి శివతండ్రి తన యొక్క అతి ప్రియాతిప్రియమైన, మధురాతిమధురమైన సాలిగ్రామ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు.**

ఈరోజు శివుడు మరియు సాలిగ్రామాల యొక్క విశేషమైన రోజు. పిల్లలను కలుసుకుని బాబా సంతోషిస్తున్నారు. పిల్లల పుట్టినరోజు జరుపుకోవడానికి బాబా వచ్చారు మరియు మేము బాబా యొక్క పుట్టినరోజు జరుపుకోవడానికి వచ్చాము అని పిల్లలు అంటున్నారు. బాబాకి కూడా సంతోషంగా ఉంది మరియు పిల్లలకు కూడా సంతోషంగా ఉంది. ఎందుకు? ఎందుకంటే ఈ పుట్టినరోజు కల్పమంతటిలో అతీతమైనది మరియు ప్రియమైనది. మొత్తం కల్పంలో ఈవిధమైన పుట్టినరోజు ఎవరికీ జరగదు. తండ్రి మరియు పిల్లల యొక్క పుట్టినరోజు ఒకే సమయంలో - ఇలా మరే సమయంలో మరియు మరెవరిదీ జరగదు. కనుక మొదట బాప్‌దాదా పిల్లలకు కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లల యొక్క శుభాకాంక్షలు అయితే అమృతవేళ నుండి చాలా హృదయంతో చెప్పిన శుభాకాంక్షలన్నీ బాబా దగ్గరికి చేరాయి. బాప్‌దాదా ఇంతమంది పిల్లలను, సాలిగ్రామాలను చూసి ఓహో! గారాభ పిల్లలూ ఓహో!!, ఓహో! ప్రియమైన పిల్లలూ

Created by Universal Document Converter

ఓహో!!, ఓహో! అలౌకిక జన్మ, అలౌకిక పుట్టినరోజు జరుపుకునే పిల్లలూ ఓహో!! అని మనస్సులో సంతోష గీతాన్ని పాడుతున్నారు. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ గురించి ఓహో! ఓహో!! అనే పాట పాడుతున్నారు ఎందుకంటే మొత్తం విశ్వంలో ఆత్మలలో ఇంత కొద్దిమందియే నా పిల్లలై కోటానుకోట్ల భాగ్యవంతులుగా అయ్యారు మరియు ఇక ముందు కూడా భాగ్యవంతులుగా ఉంటారు అని. అర్ధకల్పం వరకు అమర భాగ్యవంతులుగా ఉంటారు. ఇది ఒక జన్మ యొక్క వరదానం కాదు, అనేక జన్మల కొరకు అమర వరదానిగా అయిపోయారు. ఇలా పిల్లలకు స్వయం యొక్క స్వమానం ఎంతవరకు స్మృతిలో ఉంటుంది? ఈ అలౌకిక పుట్టినరోజు లేక అలౌకిక జన్మ యొక్క తరగని వారసత్వాన్ని బాబా జన్మతోనే ఇస్తున్నారు. జన్మతోనే స్మృతి యొక్క శ్రేష్ట తిలకం ప్రతి ఒక్క బిడ్డకి బాబా పెట్టారు. తిలకం పెట్టి ఉంది కదా? బ్రాహ్మణజీవితం కనుక తిలకం కూడా అవినాశి. బ్రాహ్మణుల మస్తకంలో తిలకం శ్రేష్టభాగ్యానికి గుర్తు. మీరందరు మరియు నలువైపుల ఉన్న పిల్లలు దూరంగా కూర్చున్నా కానీ చాలా ఉత్సాహ, ఉల్లాసాలతో ఈ అతీతమైన, ప్రియమైన పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. జరుపుకుంటున్నారు కదా! బాబా మా పుట్టినరోజుని జరుపుకుంటున్నారు మరియు మేము బాబా యొక్క పుట్టినరోజు జరుపుకుంటన్నాం అని అందరికీ సంతోషంగా ఉంది. ఎంత సంతోషం ఉంది? సంతోషాన్ని కొలవగలరా? కొలిచారా? ఈ అలౌకిక సంతోషాన్ని కొలిచే సాధనం ఏదీ ఈ ప్రపంచంలో కనుగొనలేదు. సముద్రం అంత సంతోషం ఉందా అని అడిగితే ఏమంటారు? సముద్రం సరిపోదు అంటారు. మంచిది, అయితే ఆకాశం అంత ఉందా? ఆకాశం కంటే ఉన్నతంగా మీ ఇల్లు మరియు మీ సూక్ష్మవతనం ఉన్నాయి. అందువలన కొలవడానికి ఏదీ సరిపోలేదు మరియు సరిపోదు కూడా! ఇంత సంతోషం ఉంటే ఒక చేతితో చప్పట్లు కొట్టండి. (అందరు చప్పట్లు మ్రోగించారు) సంతోషం ఉంది అని దీనిలో అందరూ చేతులు ఎత్తారు, శుభాకాంక్షలు. ఇప్పుడు మరో ప్రశ్న (తెలిసిపోయి ఉంటుంది అందుకే నవ్వుతున్నారు) బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డని సదా వికసించి ఉన్న ఆత్మిగులాబి పుష్పం వలె చూడాలనుకుంటున్నారు. సగం వికసించి కాదు, సదా మరియు పూర్తిగా వికసించి ఉన్నట్లుగా చూడాలను కుంటున్నారు. వికసించి ఉన్న పుష్పం ఎంతో ప్రియంగా అనిపిస్తుంది! చూడడానికి ఇష్టం అనిపిస్తుంది. కొంచెం అయిన వాడిపోతే ఏమి చేస్తారు? తొలగించేస్తారు కానీ బాప్‌దాదా అయితే తొలగించరు వారికి వారే తొలగిపోతారు.

ఈరోజు జరుపుకునే రోజు కదా! మురళి అయితే సదా వింటూనే ఉంటారు. ఈరోజు బాగా సంతోషంతో మనస్సుతో నాట్యం చేయండి మరియు పాడండి. మనస్సుతో నాట్యం చేయండి కానీ పాదాలతో కాదు. పాదాలతో నాట్యం మొదలుపెడితే మొత్తం పెద్ద యుద్ధం అయిపోతుంది. బాప్‌దాదా చూస్తున్నారు – పిల్లలు నాట్యం చేస్తున్నారు మరియు మధురాతి మధురమైన బాబా యొక్క మహిమ, తమ అలౌకిక మహిమ యొక్క పాటలు చాలా పాడుతున్నారు. మీ మనస్సు యొక్క ధ్వని బాబా దగ్గరకి చేరుకుంటుంది. అన్ని దేశాల నుండి ధ్వని వస్తుంది. వారు బాబా యొక్క ధ్వని వింటున్నారు మరియు బాబా కూడా వారి ధ్వని వింటున్నారు. అందువలన బాబా కూడా చెప్తున్నారు – విశ్వానికి అతి స్నేహి అయిన ఓ పిల్లలూ! బాగా నాట్యం చేయండి, పాడండి, ఇక వేరే పని ఏమిటి? బ్రాహ్మణుల పని ఏమిటి? యోగం జోడించడం కూడా ఏమిటి? శ్రమ ఏదైనా ఉందా? యోగం అంటేనే ఆత్మ మరియు పరమాత్మల కలయిక అని అర్థం, కలయికలో

Created by Universal Document Converter

ఏమి ఉంటుంది? సంతోషంలో నాట్యం చేస్తారు. బాబా యొక్క మహిమ యొక్క మధురాతి మధుర పాటలు మనస్సు స్వతహాగానే పాడుతూ ఉంటుంది. బ్రాహ్మణుల పనే ఇది. పాడుతూ ఉండండి మరియు నాట్యం చేస్తూ ఉండండి. ఇది కష్టమా? నాట్యం చేయడం, పాడటం కష్టమా? కాదు కదా! ఎవరికైతే కష్టం అనిపి స్తుందో వారు చేతులు ఎత్తండి! ఈరోజులలో నాట్యం చేయడం, పాడటం సీజన్ అయితే మీరు కూడా ఏమి చేయాలి? నాట్యం చేయండి, పాడండి. సహజమే కదా? సహజం అయితే చేతులు ఊపండి! కష్టం కాదు కదా? తెలివితక్కువతనంతో సహజం నుండి తొలగి కష్టంలోకి వెళ్ళిపోతున్నారు. కష్టం కానే కాదు. చాలా సహజం ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు - అర్ధకల్పం కష్టజీవితాన్ని గడిపారు. అందువలన ఈ సమయంలో సహజమైనది లభించింది. కష్టం అనేవారు ఎవరైనా ఉన్నారా? అప్పుడప్పుడు కష్టం అనిపిస్తుందా? ఎలా అయితే ఎవరైనా నడుస్తూ, నడుస్తూ మార్గం మర్చిపోయి వేరే మార్గంలోకి వెళ్ళిపోతే కష్టం అనిపిస్తుంది కదా? జ్ఞానమార్గం కష్టంకాదు, బ్రాహ్మణజీవితం కష్టంకాదు. బ్రాహ్మణులకు బదులు క్షత్రియులు అయిపోతున్నారు. క్షత్రియుల పని యుద్ధం చేయడం, దెబ్బలాడటం ...... ఇది అయితే కష్టమే కదా! యుద్ధం చేయటం కష్టం కానీ ఆనందంగా ఉండటం అయితే సహజం.

డబల్ విదేశీయులు ఆనందంలో ఉండేవారే కదా? ఒక చేతితో చప్పట్లు కొట్టండి! ఆనందంలో ఉన్నారా? అక్కడికి వెళ్ళి అయోమయం అవ్వరు కదా? ఈరోజు శివజయంతి యొక్క గొప్పతనం రెండు విషయాలలో ఉంది. 1.ఈరోజు వ్రతం పెట్టుకుంటారు. డబల్‌విదేశీయులు అయితే అసలు జరపుకోరు. భారతదేశంలోనే జరుపుకుంటారు. ఈనాటి గొప్పతనం 1. వ్రతం పెట్టుకోవటం 2. జాగరణ చేయడం. మీరందరు వ్రతం తీసుకున్నారు కదా? ఫక్కా వ్రతం తీసుకున్నారా? లేక అప్పుడప్పుడు పచ్చిగా, అప్పుడప్పుడు ఫక్కాగా ఉంటున్నారా? పచ్చిగా ఉన్నతి ఇష్టమనిపింస్తుందా? పక్వం అయినది అందరికీ ఇష్టమనిపిస్తుంది కదా? అయితే ఏమి వ్రతం తీసుకున్నారు? బాప్‌దాదా అన్నింటికంటే మొదట ఏ వ్రతం ఇచ్చారు? స్మృతి తిలకం పెట్టుకునేటప్పుడు మొట్టమొదట ఏ వ్రతం తీసుకున్నారు? జ్ఞాపకం ఉంది కదా? సంపూర్ణ పవిత్రభవ! బాబా చెప్పారు మరియు పిల్లలు ధారణ చేసారు. పవిత్రత వ్రతం అంటే కేవలం బ్రహ్మచర్యవ్రతమే కాదు, కానీ బ్రహ్మాబాబా సమానంగా ప్రతి సంకల్పం, మాట, మరియు కర్మలో పవిత్రత - వీరినే బ్రహ్మాచారి మరియు బ్రహ్మాచారి అంటారు. ప్రతి మాటలో పవిత్రత యొక్క వైబ్రేషన్స్ నిండి ఉండాలి, ప్రతి సంకల్పంలో పవిత్రత యొక్క గొప్పతనం ఉండాలి. ప్రతి కర్మలో కర్మ మరియు యోగం అంటే కర్మయోగి యొక్క అనుభవం అవ్వాలి - వీరినే బ్రహ్మాచారి అంటారు. బ్రహ్మాబాబాని చూసారు కదా - ప్రతి మాట మహావాక్యంలా ఉండేది, సాధారణమైనది కాదు. ఎందుకంటే మీ జన్మయే సాధారణమైనది కాదు, అలౌకికమైనది. అలౌకికత అంటేనే పవిత్రత అని అర్థం. కనుక రోజూ రాత్రి మీకు మీరు టీచర్ అయ్యి పరిశీలన చేసుకోండి మరియు మీ శాతాన్ని అనుసరించి మీకు మీరే మార్కులు ఇచ్చుకోండి. 100 శాతం తయారవ్వాలి. కానీ ప్రతిరోజు మీకు మీరు చూసుకోండి, ఇతరులను చూడటం కాదు. బాప్‌దాదా చూస్తున్నారు - తమనితాము చూసుకోవడానికి బదులు ఇతరులను చూడటంలో నిమగ్నం అయిపోతున్నారు. అది అయితే సహజం, కానీ మిమ్మల్ని మీరు చూసుకోండి - ఈరోజు సంకల్పం, మాట మరియు కర్మలో ఎంత శాతం ఉంది? అని. మీరు ఈ సంవత్సరం నలువైపుల ఏ సందేశాన్ని ఇచ్చారు? పరివర్తన గురించి అన్నిఫంక్షన్స్‌లో

Created by Universal Document Converter

చెప్పారు. పరివర్తన టాఫిక్ గురించి అన్నిచోట్ల మంచి,మంచి ఉపన్యాసాలు చెప్పారు. ఈ సంవత్సరం నలువైపుల సేవలో ఇతరులకు కూడా పరివర్తన యొక్క లక్ష్యం చాలా మంచి ఆర్భాటంగా ఇచ్చారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. అయితే మీకు మీరు కూడా ప్రతిరోజు ఎంత శాతంలో పరివర్తన అయ్యాను? అని పరిశీలించుకోండి. పరివర్తన అనేది ఎక్కేకళలో ఉండాలి కానీ దిగిపోయే కళలో కాదు. బాప్‌దాదా కూడా ప్రతి ఒక పిల్లవాని చార్ట్ చూస్తారు - ప్రతి బిడ్డది చూస్తారా లేక విశేషమైనవారిదే చూస్తారా అని మీరనుకుంటున్నారు! బాప్‌దాదా పిల్లలందరి చార్ట్ అప్పుడప్పుడు చూస్తారు, రోజూ చూడరు కానీ అప్పుడప్పుడు చూస్తారు. చివరి వారు అయినా. తీవ్రమైనవారు అయినా అందరిదీ చూస్తారు. అందరు నవ్వుతున్నారు అయితే బాప్‌దాదానే ఏమి చార్ట్ ఉందో వినిపించమంటారా? ఈరోజు జరుపుకునే రోజు కదా కనుక ఈరోజు చెప్పడంలేదు. కానీ ఇకముందు కోసం సైగ చేస్తున్నారు - ఈరోజు యొక్క గొప్పతనం వ్రతం తీసుకోవడం అంటే ధృడసంకల్పం చేయడం. సత్యమైన భక్తులు ఎప్పుడు వ్రతాన్ని భంగపర్చరు. బాప్‌దాదా పిల్లలకు మరలా ముందు కోసం సైగ చేస్తున్నారు - ఇప్పుడు కూడా మొదటి పునాది సంకల్పశక్తి అప్పుడప్పుడు వ్యర్థానికి ఎక్కువగా ఉపయో గిస్తున్నారు మరియు అశుభం అనేది వ్యర్థం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఈ సంకల్పశక్తి యొక్క ఉపయోగాన్ని స్వయం పట్ల మరియు విశ్వం పట్ల ఎంత కావాలంటే అంత ఉపయోగించి పెంచుకోండి ఎందుకంటే సంకల్పం ఆధారంగా మాట మరియు కర్మ ఉంటాయి. కనుక సంకల్పశక్తిని పరివర్తన చేసుకోండి. ఏదైతే వ్యర్థంగా మరియు అశుభంగా పోతుందో దానిని పరివర్తన చేసి విశ్వకళ్యాణ కార్యంలో ఉపయోగించండి. బాప్‌దాదా సంకల్ప ఖజానాని అన్నింటికంటే శ్రేష్టమైనదిగా భావిస్తారు. అందువలన ఈ సంకల్ప ఖజానాలో పొదుపు యొక్క అవతారిగా అవ్వండి. ఈరోజుని అవతరణ రోజు అని అంటారు. కనుక బాప్‌దాదాకి పిల్లలందరి పట్ల ఇదే శుభ ఆశ ఉంది - ఈరోజు శివఅవతరణతో పాటు మీరందరు పొదుపు యొక్క అవతారిగా అవ్వండి. సంకల్పంలో పొదుపు అంటే అర్థం - వ్యర్థం నుండి రక్షించుకోవటం, దీని ద్వారా మిగతా ఖజానాలన్నీ స్వతహాగానే రక్షించబడతాయి. 99సం॥రంలో ఏమి అవుతుంది? 99 సం॥రం ప్రారంభమైపోయింది.99 సం॥రంలో ఏమి అవుతుందో అని అనుకుంటున్నారు. ఏమైనా అయ్యిందా? ఫిబ్రవరి కూడా వచ్చేసింది. ఒకవేళ అయితే కూడా మీకు ఏమిటి? మీకేమైనా నష్టమా? భయమా? ఏమవుతుందో అనే భయం ఉందా? మీకు అయితే అన్నీ మంచిగా జరుగుతాయి. ప్రపంచం వారికి అయితే ఏదైనా అయినా కానీ మీరు నిర్భయంగా అయ్యి హర్షితముఖిగా ఆటను చూడాలి. ఆటలో రక్తం కూడా చూపిస్తారు, ప్రేమను కూడా చూపిస్తారు, యుద్ధం కూడా చూపిస్తారు. మంచి విషయాలు కూడా చూపిస్తారు. అయినా ఆటలో (సినిమా) భయం అనిపిస్తుందా ఏమిటి? ఏమౌతుందో, ఏమయ్యిందో, ఏమయ్యిందో? అని అనుకుంటారా? కూర్చుని ఆనందంగా చూస్తారు? అదేవిధంగా ఇది కూడా బేహద్ ఆట. ఒకవేళ కొద్దిగా అయినా ఏమైపోయిందో....ఇలా అవ్వకూడదు కానీ ఎందుకు అయ్యింది..... ఇలా భయం లేదు అలజడి యొక్క స్థితి ఉన్నవారిపై ప్రభావం పడుతుంది. మంచిలో మంచిగా ఉంటారు, అలజడి స్థితిలో స్వయం కూడా అలజడి స్థితిలోకి వచ్చేస్తారు. అందువలనే 99 సం॥రంలో అయినా, 2000 సం॥రంలో అయినా మీకేంటి? ఆట అవ్వనివ్వండి, ఆనందంతో చూడండి, భయపడకండి. అయ్యో, ఇలా అయిపోయింది ఏమిటి అని సంకల్పంలో కూడా రాకూడదు. అందరు

Created by Universal Document Converter

అడుగుతున్నారు – 99లో ఏమౌతుంది? అని. ఏమైనా అవుతుందా, అవ్వదా అని. బాప్‌దాదా చెప్తున్నారు – మీరే మంచిగా శుభ్రం చేయమని ప్రకృతికి సేవ ఇచ్చారు. ప్రకృతికి శుభ్రం చేయమని పెద్ద, పెద్ద చీపురులు ఇచ్చారు. మరి ఎందుకు భయపడుతున్నారు? మీ ఆజ్ఞతోనే అది శుభ్రం చేస్తుంది మరి మీరెందుకు అలజడిలోకి వస్తున్నారు? ఆజ్ఞ ఇచ్చింది మీరే! కనుక అచంచలంగా, స్థిరంగా అయ్యి మనస్సు, బుద్ధిని పూర్తిగా శక్తిశాలిగా చేసుకుని అచంచల, స్థిరమైన స్థితిలో స్థితులవ్వండి. ప్రకృతి యొక్క ఆటను చూస్తూ నడవండి, భయపడకండి. మీరు సాధారణమైన వారు కాదు, అలౌకికమైన వారు.సాధారణమైనవారు అలజడిలోకి వస్తారు, భయపడతారు. అలౌకికమైన వారు, మాస్టర్‌సర్వశక్తివంతులు ఆటను చూస్తూ తమ విశ్వకళ్యాణ కార్యంలో బిజీగా ఉంటారు. మనస్సు, బుద్ధిని ఖాళీగా ఉంచితే భయపడతారు. మనస్సు, బుద్ధితో లైట్‌హౌస్ అయ్యి ప్రకాశాన్ని వ్యాపింపచేసే కార్యంలో బిజీగా ఉంటే బిజీగా ఉన్న ఆత్మకు భయం అనిపించదు. సాక్షి స్థితి ఉంటుంది. ఒకవేళ ఏదైనా అలజడి వచ్చినా మీ బుద్ధిని సదా స్పష్టంగా ఉంచుకోవాలి, ఎందుకు, ఏమిటి అనే విషయాలతో బుద్ధిని బిజీగా ఉంచకూడదు, నింపి ఉంచకూడదు, ఖాళీగా ఉంచాలి, ఒకే బాబా మరియు నేను ..... ఎప్పుడైతే సమయం అనుసారంగా ఉత్తరాలు లేక టెలిఫోన్, టి.వి. ఏవైతే సాధనాలు ఉన్నాయో వాటి ద్వారా కూడా సందేశం అందని సమయంలో కూడా బాప్‌దాదా యొక్క సలహా మీకు స్పష్టంగా అందుతుంది. కనుక ఈ విజ్ఞాన సాధనాలను ఎప్పుడు ఆధారంగా చేసుకోకండి. ఉపయోగించుకోండి కానీ వాటి ఆధారంగా మీ జీవితాన్ని తయారుచేసుకోకండి. అప్పుడప్పుడు విజ్ఞాన సాధనాలు ఉన్నప్పటికీ ఉపయోగించుకోలేరు. అందువలన శాంతి సాధన ఉంటే ఎక్కడ ఉన్నా కానీ, ఎటువంటి పరిస్థితి అయినా కానీ చాలా త్వరగా మరియు స్పష్టంగా ఉపయోగపడుతుంది. కానీ మీ బుద్ధి యొక్క లైన్ స్పష్టంగా ఉంచుకోవాలి, అర్థమైందా! మీరే ఆహ్వానం చేస్తున్నారు కదా –త్వరత్వరగా స్వర్ణిమయుగం వచ్చేయాలి అని. కనుక స్వర్ణిమయుగంలో ఈ శుభ్రత కావాలి కదా! కనుక ప్రకృతి మంచిగా శుభ్రం చేస్తుంది.

ఈరోజు సంకల్పం కాదు కానీ ఏ ధృడసంకల్పం చేశారు? పొదుపు యొక్క అవతారిగా అవ్వవలసిందే. సంకల్పంలో అయినా, మాటలో అయినా, సాధారణ కర్మలో అయినా పొదుపు చేయాలి. మరియు రెండవ విషయం – సదా బుద్ధిని స్పష్టంగా ఉంచుకోవాలి. దీనినే బాప్‌దాదా మరో మాటలో – సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అవుతారు అని అంటారు. సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన హృదయం ఉండాలి. వర్తమాన సమయంలో సత్యత మరియు స్వచ్ఛత అవసరం. మనస్సులో కూడా సత్యత, పరివారంలో కూడా సత్యత, మరియు బాబా దగ్గర కూడా సత్యత ఉండాలి. అర్థమైందా! ఈరోజు చెప్పాలనుకోలేదు కానీ చెప్పేశాను. బాబాకి పిల్లలంటే ప్రేమ అందువలన చిన్న బలహీనత కూడా చూడలేరు. బాప్‌దాదా ప్రతి ఒక బిడ్డని తన సమానంగా సంపూర్ణంగా చూడాలనుకుంటున్నారు.

నలువైపుల అలజడిగా ఉంది. ప్రకృతి యొక్క తత్వాలు చాలా ఎక్కువగా అలజడి చేస్తున్నాయి. ఒకవైపు కూడా అలజడి లేకుండా లేదు, వ్యక్తుల యొక్క అలజడి, ప్రకృతి యొక్క అలజడి ఉంది ఇలా నలువైపుల సృష్టిలో అలజడిగా ఉంటే ఆ సమయంలో మీరు ఏమి చేస్తారు? రక్షణ సాధనం ఏమిటి? సెకనులో మిమ్మల్ని మీరు విదేహిగా, అశరీరిగా లేక ఆత్మాభిమానిగా చేసుకుంటే అలజడిలో అచంచలంగా ఉండగలరు. దీనిలో సమయము అయితే పట్టదు కదా?

Created by Universal Document Converter

ఏమవుతుంది? ఇప్పుడు ప్రయత్నం చేయండి - ఒక సెకనులో మనస్సు, బుద్ధిని ఎక్కడ కావాలంటే అక్కడ స్థితులు చేయగలుగుతున్నారా? (డ్రిల్) దీనినే " సాధన" అని అంటారు. మంచిది.

దేశ, విదేశాలలో నలువైపుల బాబా యొక్క ప్రేమలో లవలీనమైన ఆత్మలకు, సదా స్వయాన్ని బ్రహ్మచారి స్థితిలో స్థితులు చేసుకునే స్నేహి, సహయోగి పిల్లలకు, సదా తోడుపు మరియు ఒకే పేరు ఈవిధమైన కార్యంలో నిమగ్నం అయ్యే ధైర్యవంతులైన పిల్లలకు, సదా అలజడిలో ఉంటూ అచంచలంగా ఉండే నిర్భయ ఆత్మలకు, సదా ఆనందంలో ఉండేవారికి, బాబాకి సమీపంగా ఉండే పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

పిల్లల యొక్క గ్రీటింగ్ కార్డులన్నీ అందాయి. బాప్‌దాదా చూస్తున్నారు - అందరూ జన్మదినం యొక్క కార్డులు మరియు విదేశీయులు ప్రేమికుల రోజు యొక్క కార్డులు పంపించారు. ప్రేమసాగరుడైన బాబా పిల్లలందరికీ శివరాత్రితో పాటు వెనువెంట ప్రేమలో లవలీనమైన రోజు యొక్క శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## హోలీ జరుపుకోవటం అంటే సంపూర్ణ పవిత్రంగా అయ్యి సంస్కారాల కలయిక జరుపుకోవటం ..... 1-3-99

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క పవిత్రమైన (హోలియస్ట్) మరియు ఉన్నతమైన (హైయస్ట్) పిల్లలను చూస్తున్నారు. విశ్వంలో అందరికంటే ఉన్నతోన్నతమైన శ్రేష్ఠ ఆత్మలు పిల్లలైన మీరు తప్ప మరెవరైనా ఉన్నారా? ఎందుకంటే మీరందరు ఉన్నతోన్నతమైన బాబా యొక్క పిల్లలు. కల్పం అంతటిలో చూడండి - అందరి కంటే ఉన్నత కర్తవ్యం గలవారు మరెవరైనా కనిపిస్తారా? రాజ్యాధికారి స్వరూపంలో కూడా మీ కంటే ఉన్నత రాజ్యాధికారిగా ఎవరైనా అయ్యారా? పూజ మరియు మహిమలో చూడండి - మీకు ఎంత విధిపూర్వకంగా పూజ జరుగుతుందో దాని కంటే ఎక్కువగా మరెవరికైనా జరుగుతుందా? డ్రామా యొక్క అద్భుతమైన రహస్యం ఎంత శ్రేష్ఠమైనది అంటే మీరు స్వయంగా చైతన్యరూపంలో ఉన్నారు మరియు మీ యొక్క పూజ్యాస్వరూపాన్ని ఈ సమయంలో జ్ఞానం ద్వారా తెలుసుకుంటున్నారు మరియు చూస్తున్నారు కూడా! ఒకవైపు మీరు చైతన్య ఆత్మలు, రెండవవైపు మీ జడచిత్రాలను పూజ్య రూపంలో ఉన్నాయి. మీ పూజ్య స్వరూపాన్ని మీరు చూస్తున్నారు కదా? జడ రూపంలో కూడా ఉన్నారు మరియు చైతన్య రూపంలో కూడా ఉన్నారు. కనుక అద్భుతమైన ఆట కదా! మరియు రాజ్యం యొక్క లెక్కప్రకారంగా కూడా కల్పం అంతటిలో నిర్విఘ్న అఖండ, స్థిరమైన రాజ్యం మీ ఒక్కరిదే నడుస్తుంది. రాజులుగా చాలామంది అవుతారు కానీ మీరు విశ్వానికి రాజులు మరియు విశ్వరాజు యొక్క రాయల్ ఫ్యామిలీ అందరికంటే శ్రేష్ఠమైనది. అంటే రాజ్యంలో కూడా ఉన్నతమైనవారు, పూజ్య రూపంలో కూడా ఉన్నతమైనవారు మరియు ఇప్పుడు సంగమయుగంలో పరమాత్మ వారసత్వానికి అధికారులు, పరమాత్మ కలయికకు అధికారులు, పరమాత్మ ప్రేమకు అధికారులు, పరమాత్మ పరివారంలోని ఆత్మలు... ఇలా మరెవరైనా అవుతారా? మీరే అయ్యారు కదా?

Created by Universal Document Converter

ఏమవుతుంది? ఇప్పుడు ప్రయత్నం చేయండి - ఒక సెకనులో మనస్సు, బుద్ధిని ఎక్కడ కావాలంటే అక్కడ స్థితులు చేయగలుగుతున్నారా? (డ్రిల్) దీనినే " సాధన" అని అంటారు. మంచిది.

దేశ, విదేశాలలో నలువైపుల బాబా యొక్క ప్రేమలో లవలీనమైన ఆత్మలకు, సదా స్వయాన్ని బ్రహ్మాచారి స్థితిలో స్థితులు చేసుకునే స్నేహి, సహయోగి పిల్లలకు, సదా పొదుపు మరియు ఒకే పేరు ఈవిధమైన కార్యంలో నిమగ్నం అయ్యే ధైర్యవంతులైన పిల్లలకు, సదా అలజడిలో ఉంటూ అచంచలంగా ఉండే నిర్భయ ఆత్మలకు, సదా ఆనందంలో ఉండేవారికి, బాబాకి సమీపంగా ఉండే పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

పిల్లల యొక్క గ్రీటింగ్ కార్డులన్నీ అందాయి. బాప్‌దాదా చూస్తున్నారు - అందరూ జన్మదినం యొక్క కార్డులు మరియు విదేశీయులు ప్రేమికుల రోజు యొక్క కార్డులు పంపించారు. ప్రేమసాగరుడైన బాబా పిల్లలందరికీ శివరాత్రితో పాటు వెనువెంట ప్రేమలో లవలీనమైన రోజు యొక్క శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## హోలీ జరుపుకోవటం అంటే సంపూర్ణ పవిత్రంగా అయ్యి సంస్కారాల కలయిక జరుపుకోవటం ..... 1-3-99

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క పవిత్రమైన (హోలియస్ట్) మరియు ఉన్నతమైన (హైయస్ట్) పిల్లలను చూస్తున్నారు. విశ్వంలో అందరికంటే ఉన్నతోన్నతమైన శ్రేష్ఠ ఆత్మలు పిల్లలైన మీరు తప్ప మరెవరైనా ఉన్నారా? ఎందుకంటే మీరందరు ఉన్నతోన్నతమైన బాబా యొక్క పిల్లలు. కల్పం అంతటిలో చూడండి - అందరి కంటే ఉన్నత కర్తవ్యం గలవారు మరెవరైనా కనిపిస్తారా? రాజ్యాధికారి స్వరూపంలో కూడా మీ కంటే ఉన్నత రాజ్యాధికారిగా ఎవరైనా అయ్యారా? పూజ మరియు మహిమలో చూడండి - మీకు ఎంత విధిపూర్వకంగా పూజ జరుగుతుందో దాని కంటే ఎక్కువగా మరెవరికైనా జరుగుతుందా? డ్రామా యొక్క అద్భుతమైన రహస్యం ఎంత శ్రేష్ఠమైనది అంటే మీరు స్వయంగా చైతన్యరూపంలో ఉన్నారు మరియు మీ యొక్క పూజ్యాస్వరూపాన్ని ఈ సమయంలో జ్ఞానం ద్వారా తెలుసుకుంటున్నారు మరియు చూస్తున్నారు కూడా! ఒకవైపు మీరు చైతన్య ఆత్మలు, రెండవవైపు మీ జడచిత్రాలను పూజ్య రూపంలో ఉన్నాయి. మీ పూజ్య స్వరూపాన్ని మీరు చూస్తున్నారు కదా? జడ రూపంలో కూడా ఉన్నారు మరియు చైతన్య రూపంలో కూడా ఉన్నారు. కనుక అద్భుతమైన ఆట కదా! మరియు రాజ్యం యొక్క లెక్కప్రకారంగా కూడా కల్పం అంతటిలో నిర్విఘ్న అఖండ, స్థిరమైన రాజ్యం మీ ఒక్కరిదే నడుస్తుంది. రాజులుగా చాలామంది అవుతారు కానీ మీరు విశ్వానికి రాజులు మరియు విశ్వరాజు యొక్క రాయల్ ఫ్యామిలీ అందరికంటే శ్రేష్ఠమైనది. అంటే రాజ్యంలో కూడా ఉన్నతమైనవారు, పూజ్య రూపంలో కూడా ఉన్నతమైనవారు మరియు ఇప్పుడు సంగమయుగంలో పరమాత్మ వారసత్వానికి అధికారులు, పరమాత్మ కలయికకు అధికారులు, పరమాత్మ ప్రేమకు అధికారులు, పరమాత్మ పరివారంలోని ఆత్మలు... ఇలా మరెవరైనా అవుతారా? మీరే అయ్యారు కదా?

Created by Universal Document Converter

అయిపోయారా లేక అవుతూ ఉన్నారా? అయిపోయారు కూడా కానీ ఇప్పుడు వారసత్వం తీసుకుని సంపన్నంగా అయ్యి బాబాతో పాటు మీ ఇంటికి కూడా వెళ్ళబోతున్నారు. సంగమయుగం యొక్క సుఖం, సంగమయుగం యొక్క ప్రాప్తులు, సంగమయుగం యొక్క సమయం ఇష్టమనిపిస్తున్నాయి కదా! చాలా ప్రియమనిస్తాయి. రాజ్య సమయం కంటే కూడా సంగమయుగి సమయం ప్రియమనిపిస్తుంది కదా? ప్రియంగా అనిపిస్తుందా లేక త్వరగా వెళ్ళిపోవాలని అనుకుంటున్నారా? మరయితే బాబా వినాశనం ఎప్పుడు అవుతుంది? అని ఎందుకు అడుగుతున్నారు? వినాశనం ఎప్పుడు అవుతుందో, ఏమవుతుందో, మేము ఎక్కడ ఉంటామో అని అనుకుంటున్నారు కదా? బాప్‌దాదా చెప్తున్నారు – ఎక్కడ ఉన్నా కానీ స్మృతిలో ఉంటారు, బాబాతో పాటు ఉంటారు. సాకారంలో లేదా ఆకారంలో బాబాతో పాటు ఉంటే ఏమీ అవ్వదు. సాకారంలో కథ చెప్పారు కదా! పిల్లిపిల్లలు భట్టీలో ఉండిపోయినా కానీ రక్షణగా ఉన్నాయా లేక కాలిపోయాయా? అన్ని రక్షణగా ఉన్నాయి. అదేవిధంగా పరమాత్మ పిల్లలైన మీరు బాబా తోడుగా ఉంటే రక్షణగా ఉంటారు. ఒకవేళ బుద్ధి మరెక్కడైనా ఉంటే ఎంతోకొంత సెగ తగులుతుంది అంటే కొంచెం అయినా ప్రభావం పడుతుంది. బాబాతో పాటు కంబైండ్‌గా, ఒక్క సెకను కూడా ఒంటరిగా లేకపోతే రక్షణగా ఉంటారు. అప్పుడప్పుడు కార్యవ్యవహారాలలో లేదా సేవలో ఒంటరిగా అనుభవం చేసుకుంటున్నారా? ఏమి చేయము, ఒంటరిగా ఉన్నాం, చాలా పని ఉంది అని. తిరిగి అలసిపోతున్నారు కూడా! బాబాని తోడుగా ఎందుకు చేసుకోవటం లేదు? రెండు భుజాలు గలవారిని తోడుగా చేసుకుంటున్నారు, వేయి భుజాలు గల బాబాని ఎందుకు తోడు చేసుకోవటం లేదు? ఎవరు ఎక్కువ సహయోగం ఇస్తారు? వేయి భుజాలు గల బాబాయా లేక రెండు భుజాలు గలవారా?

సంగమయుగంలో బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులు ఒంటరిగా ఉన్నవారు కాదు. సేవలో లేదా కర్మయోగంలో బాగా బిజీ అయిపోయినప్పుడు తోడుని కూడా మర్చిపోతున్నారు మరియు అలసిపోతున్నారు. అలసిపోయాము, ఇప్పుడు ఏమి చేయాలి అంటున్నారు. అందువలన అలసిపోకండి. బాప్‌దాదా సదా మీకు తోడు ఇవ్వడానికే వచ్చారు. పరంధామాన్ని వదిలి ఎందుకు వచ్చారు? నిద్రపోతూ, మేల్కొంటూ, కర్మ చేస్తూ, సేవ చేస్తూ ఉన్నప్పుడు తోడుని ఇవ్వడానికే వచ్చారు. బ్రహ్మాబాబా కూడా మీ అందరికీ సహయోగం ఇవ్వడానికే అవ్యక్తం అయ్యారు. వ్యక్త రూపం కంటే అవ్యక్తరూపంలో సహయోగం ఇచ్చే వేగం చాలా ఎక్కువ. అందువలనే బ్రహ్మాబాబా కూడా తన వతనాన్ని మార్చేసుకున్నారు. శివబాబా మరియు బ్రహ్మాబాబా ఇద్దరూ ప్రతి సమయం మీకు సహయోగం ఇవ్వడానికి సదా హాజరై ఉన్నారు. మీరు బాబా అని అనుకోగానే సహయోగాన్ని అనుభవం చేసుకుంటారు. ఒకవేళ సేవ, సేవ, సేవ ఇదే స్మృతిలో ఉంచుకుని, బాబాని వేరు చేసేసి దూరంగా కూర్చుని చూడమంటున్నారు అప్పుడు బాబా కూడా సాక్షి అయ్యి చూస్తూ ఉంటారు, ఎంత వరకు ఒంటరిగా చేస్తారో చూద్దాం అని. తిరిగి రావలసింది ఇక్కడికే కదా అందువలన తోడుని వదలకండి. అధికారికంగా మరియు మీ ప్రేమ అనే సూక్ష్మ త్రాడుతో బంధించి ఉంచండి. సోమరిగా వదిలేస్తున్నారు. స్నేహాన్ని వదులు చేసేస్తున్నారు, అధికారాన్ని కొద్దిగా స్మృతి నుండి తొలగించేస్తున్నారు. ఇలా చేయకండి. స్వయం సర్వశక్తివంతుడు స్నేహాన్ని ఆఫర్ చేస్తుంటే ఇటువంటి ఆఫర్ మరెప్పుడైనా లభిస్తుందా? లభించదు కదా? ఎంత వరకు ఒంటరిగా చేస్తారో చూద్దాం అని బాప్‌దాదా కూడా సాక్షి అయ్యి చూస్తారు.

Created by Universal Document Converter

సంగమయుగం యొక్క సుఖాన్ని మరియు సౌకర్యాల స్మృతిని ప్రత్యక్షంలో ఉంచుకోండి. బుద్ధి బిజీగా ఉంటుంది అందువలన స్మృతిని గుప్తం అయిపోతుంది. ఆలోచించండి – ఎవరినైనా కానీ రోజంతటిలో బాబా స్మృతి ఉంటుందా లేక బాబా స్మృతిని మర్చిపోతున్నారా అని అడిగితే ఏమంటారు? స్మృతి ఉంటుంది అంటారు. స్మృతి ఉంటుంది అనేది నిజమే కానీ ప్రత్యక్షంగా ఉంటుందా లేక గుప్తంగా ఉంటుందా? స్థితి ఎలా ఉంటుంది? ప్రత్యక్షరూపం యొక్క స్థితి మరియు గుప్తరూపం యొక్క స్మృతి; వీటిలో తేడా ఏమిటి? స్మృతిని ప్రత్యక్షరూపంలో ఎందుకు ఉంచుకోవటంలేదు? ప్రత్యక్షరూపం యొక్క నషా, శక్తి, సహయోగం, సఫలత చాలా ఉన్నత మైనవి. స్మృతి అయితే మర్చిపోలేరు ఎందుకంటే ఇది ఒక జన్మ యొక్క బంధం కాదు. శివబాబా అయితే సత్యయుగంలో వెంట ఉండరు కానీ బంధం ఇదే ఉంటుంది కదా! అందువలన మర్చిపోలేరు, ఇది నిజమే. ఏదో విఘ్నానికి వశమైపోయినప్పుడు మర్చిపోతున్నారు కూడా కానీ సహజ రూపంలో ఉన్నప్పుడు మర్చిపోవటం లేదు కానీ స్మృతి గుప్తంగా ఉంటుంది. అందువలన బాప్‌దాదా చెప్తున్నారు – బాబా తోడు యొక్క అనుభవం గుప్త రూపంలో ఉందా లేక ప్రత్యక్ష రూపంలో ఉందా అని మాటిమాటికీ పరిశీలించుకోండి. ప్రేమ అయితే ఉంది. ప్రేమ తెగిపోగలదా? తెగిపోలేదు కదా? ప్రేమ తెగిపోలేనప్పుడు ప్రేమ యొక్క లాభాన్ని పొందండి. లాభాన్ని పొందే పద్ధతి నేర్చుకోండి.

బాప్‌దాదా చూస్తున్నారు – ప్రేమయే బాబావారిగా చేసింది. ప్రేమయే మధువననివాసిగా చేస్తుంది. మీ మీ స్థానాలలో ఎలా ఉన్నా, ఎంత శ్రమ చేసినా అయినా సరే మధువనానికి వచ్చేస్తారు. బాప్‌దాదాకి తెలుసు, చూస్తున్నారు – కొంతమంది పిల్లలకు కలియుగీ పరిస్థితుల ప్రమాణంగా టికెట్ తీసుకోవటం కూడా కష్టం కానీ ప్రేమయే చేరుస్తుంది. అవును కదా? ప్రేమతో వచ్చేస్తున్నారు. పరిస్థితులు అయితే రోజురోజుకి పెరిగిపోతూనే ఉంటాయి. సత్యమైన మనస్సుకు యజమాని రాజీ అయిపోతారు సరే దానితో పాటూ స్థూల సహయోగం కూడా ఎక్కడో అక్కడ ఏదోక విధంగా లభించేస్తుంది. డబల్ విదేశీయులైనా, భారతవాసీయులైన అందరినీ బాబా యొక్క ఈ ప్రేమ పరిస్థితులనే గోడలను దాటిస్తుంది. అవును కదా? మీ, మీ సెంటర్స్‌లో కూడా చూడండి – కొంతమంది పిల్లలు ఇక్కడి నుండి వెళ్తూనే, మరలా సంవత్సరం వస్తామో, రామో అని అనుకుంటారు కానీ మరలా వచ్చేస్తారు. ఇటువంటి పిల్లలు కూడా ఉన్నారు ఇది ప్రేమకు రుజువు.

ఈరోజు హోలీ జరుపుకున్నారా? జరిపేసుకున్నారా హోలీ? బాప్‌దాదా హోలీ జరుపుకునే హోలీ హంసలను చూస్తున్నారు. పిల్లలందరి టైటిల్ ఒకటే – హోలీయస్ట్ (పవిత్రులు). ద్వాపరయుగం నుండి ఏ ధర్మాత్మ లేదా మహాత్మ కూడా సర్వులని పవిత్రంగా తయారు చేయలేదు. స్వయం తయారవుతారు కానీ తమ అనుచరులను, తమ తోటివారిని పవిత్రంగా తయారుచేయరు. కానీ ఇక్కడ పవిత్రత బ్రాహ్మణ జీవితానికి ముఖ్య ఆధారం. మీ చదువు కూడా ఏమిటి? మీ సూక్తి కూడా ఇదే – " పవిత్ర భవ! యోగి భవ!" స్లోగన్ ఉంది కదా? పవిత్రతయే మహానత, పవిత్రతయే యోగి జీవితానికి ఆధారం. అప్పుడప్పుడు పిల్లలు అనుభవం చేసుకుంటారు – నడుస్తూ, నడుస్తూ మనస్సులో అయినా కానీ అపవిత్రత అంటే వ్యర్థ లేదా అశుభ, పరచింతన సంకల్పాలు నడిస్తే యోగం శక్తిశాలిగా చేయాలని ఎంత అనుకున్నా కానీ కుదరదు. ఎందుకంటే కొంచెం అయినా, అంశమాత్రంగా సంకల్పంలో అయినా కానీ ఏ రకమైన అపవిత్రత ఉన్నా కానీ ఎక్కడ అపవిత్రత యొక్క అంశం ఉంటుందో అక్కడ పవిత్ర బాబా యొక్క స్మృతి ఎలా, ఏవిధంగా ఉండాలో అలా

Created by Universal Document Converter

ఉండదు. ఎలా అయితే రాత్రి, పగలు కలిసి ఉండవో అదేవిధంగా పవిత్రత, అపవిత్రత కలిసి ఉండవు. అందువలనే బాప్‌దాదా వర్తమాన సమయంలో పవిత్రతపై మాటిమాటికి ధ్యాస ఇప్పిస్తున్నారు. కొంచెం సమయం ముందు బాప్‌దాదా కేవలం కర్మలో పవిత్రత కోసమే సైగ చేసేవారు కానీ ఇప్పుడు సమయం సంపూర్ణతకి సమీపంగా వస్తుంది కనుక మనస్సులో కూడా అపవిత్రత యొక్క అంశం ఉంటే మోసం చేసేస్తుంది. అందువలన మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కం అన్నింటితో పవిత్రత అత్యంత అవసరం. మనస్సుని తేలికగా వదిలేయకండి ఎందుకంటే మనస్సు పైకి కనిపించదు కానీ లోపల చాలా మోసం చేస్తుంది. బ్రాహ్మణజీవితం యొక్క ఆంతరంగిక వారసత్వం అయిన సదా సుఖ స్వరూపం, శాంతి స్వరూపం, మనస్సు యొక్క సంతుష్టత వీటిని అనుభవం చేసుకోవడానికి మనసా పవిత్రత కావాలి. బాహ్య సాధనాల ద్వారా లేదా సేవ ద్వారా మిమ్మల్ని మీరు సంతోషం చేసుకోవడం - ఇది కూడా మిమ్మల్ని మీరు మోసం చేసుకోవడం.

బాప్‌దాదా చూస్తున్నారు - అప్పుడప్పుడు పిల్లలు వీటి ఆధారంగా తమని తాము మంచిగా, సంతోషంగా భావించి మోసపోతున్నారు మరియు మోసగిస్తున్నారు కూడా. మోసపోతున్నారు మరియు మోసగిస్తున్నారు ఇది కూడా ఒక గుహ్య రహస్యం. ఏమౌతుందంటే బాబా దాత, దాత యొక్క పిల్లలు మీరు. కనుక సేవ యుక్తీయుక్తంగా చేయకపోయినా, కల్తీ ఉన్నా, కొంచెం స్మృతి మరియు కొంచెం బాహ్యసాధనాలు లేదా సంతోషం ఆధారంగా చేస్తున్నారు, మనస్సుతో చేయడంలేదు, బుద్ధి ఆధారంగా చేస్తున్నారు అయినా కానీ సేవ యొక్క ప్రత్యక్షఫలం లభిస్తుంది, ఎందుకంటే బాబా దాత కనుక. వారు దానిలోనే సంతోషపడతారు - ఓహో! మాకు ఫలం లభించేసింది, మా సేవ మంచిది అని. కానీ అలాంటి వారికి సదాకాలికంగా మనస్సు యొక్క సంతుష్టత ఉండదు మరియు ఆత్మ యోగయుక్త శక్తిశాలి స్మృతి యొక్క అనుభవం చేసుకోలేదు. వీటి నుండి వంచితంగా ఉండిపోతారు. ఏమి లభించకుండా అయితే ఉండదు, ఏదోకటి అయితే లభిస్తుంది కానీ జమ అవ్వదు. సంపాదించుకున్నారు, తినేసారు మరియు సమాప్తి అయిపోయింది. అందువలన ఈ ధ్యాస కూడా ఉంచుకోవాలి. సేవ చాలా బాగా చేస్తున్నారు, ఫలం కూడా మంచిగా వచ్చింది అంటే తినేసారు, సమాప్తి అయిపోతుంది. జమ ఏమయ్యింది? మంచి సేవ చేసారు, మంచి ఫలితం వచ్చింది, ఆ సేవకి ఫలం లభించేసింది, జమ ఏమీ అవ్వలేదు. అందువలన జమ చేసుకునే విధి - మనసా, వాచా, కర్మణాలో పవిత్రత. పునాది - పవిత్రత. సేవలో కూడా పునాది - పవిత్రత. స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండాలి. ఏవిధమైన భావం యొక్క కల్తీ ఉండకూడదు. భావంలో కూడా పవిత్రత, భావనలో కూడా పవిత్రత ఉండాలి. హోలీ అంటేనే పవిత్రత అని అర్థం. అపవిత్రతను కాల్చేయాలి. అందువలనే మొదట కాలుస్తారు ఆ తర్వాత జరుపుకుంటారు ఆ తర్వాత పవిత్రంగా అయ్యి సంస్కారాల కలయిక జరుపుకుంటారు. హోలీ అంటే కాల్చటం మరియు జరుపుకోవటం. బయటవారు అయితే ఆలింగనం చేసుకుంటారు కానీ ఇక్కడ సంస్కారాలు కలవాలి, ఇదే మంగళ కలయిక. అయితే ఈవిధమైన హోలీ జరుపుకున్నారా లేక కేవలం నాట్యం చేసారు అంతేనా? పన్నీరు జల్లుకున్నారా? అది కూడా మంచిదే, బాగా జరుపుకోండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు - పన్నీరు జల్లుకోండి, నాట్యం చేయండి కానీ సదా నాట్యం చేయండి. కేవలం 5-10 నిమిషాల నాట్యం కాదు. ఒకరిపై ఒకరు గుణాల తరంగాలను జల్లుకోవటమే పన్నీరు

Created by Universal Document Converter

జల్లుకోవటం. కాల్చటం అంటే ఏమి కాల్చాలో మీకు తెలుసు. ఇప్పటివరకు కూడా కాలుస్తూనే ఉన్నారా! ప్రతి సంవత్సరం చేయి ఎత్తి వెళ్తారు, ధృడసంకల్పం చేసేశాం అనుకుంటారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు - ధైర్యం అయితే పెట్టుకుంటున్నారు. ధైర్యానికి బాప్‌దాదా శుభాకాంక్షలు కూడా చెప్తున్నారు. ధైర్యం పెట్టుకోవడం మొదటి అడుగు, కానీ బాప్‌దాదా యొక్క శుభ ఆశ ఏమిటి? సమయం యొక్క తారీఖు చూడకండి. 2000లో అవుతుందా లేక 2001లో అవుతుందా, 2005లో అవుతుందా... ఇలా ఆలోచించకండి. ఎవరెడీగా కాకపోయినా సరే, దీనిని కూడా బాప్‌దాదా వదిలేస్తున్నారు, కానీ ఆలోచించండి - చాలాకాలం యొక్క సంస్కారం కావాలి కదా! చాలాకాలం యొక్క పురుషార్థమే చాలా కాలం యొక్క రాజ్యాధికారిగా తయారుచేస్తుంది అని మీరు కూడా చెప్తారు కదా! మరయితే సమయం వచ్చినప్పుడు ధృఢసంకల్పం చేస్తే అది చాలాకాలం యొక్క అభ్యాసం అయ్యిందా లేక అల్పకాలిక అభ్యాసం అయ్యిందా? దేనిలో లెక్కించబడుతుంది? అల్పకాలికంలో లెక్కించబడుతుంది కదా! అంటే అవినాశి తండ్రి నుండి ఏమి వారసత్వం తీసుకున్నారు? అల్పకాలికమైనది తీసుకున్నారు. ఇది బావుంటుందా! బావుండదు కదా? కనుక చాలాకాలం యొక్క అభ్యాసం కావాలి. ఎంత సమయం ఉంది అని ఆలోచించకండి. ఎంత చాలాకాలం యొక్క అభ్యాసం ఉంటుందో అంతగా అంతిమంలో మోసపోరు. చాలాకాలం యొక్క అభ్యాసం లేకపోతే ఇప్పటి చాలాకాలం యొక్క సుఖం, చాలాకాలం యొక్క శ్రేష్టస్థితి యొక్క అనుభవం నుండి కూడా వంచితం అయిపోతారు. అందువలన ఏమి చేయాలి? చాలాకాలం చేయాలి కదా? ఒకవేళ ఎవరి బుద్ధిలో అయితే తారీఖు యొక్క నిరీక్షణ ఉంటే నిరీక్షించకండి, తయారీలు చేస్కోండి. చాలాకాలం యొక్క తయారీ చేసుకోండి. తారీఖుని తీసుకు రావలసింది కూడా మీరే. సమయం అయితే ఇప్పుడు కూడా ఎవరెడీ, రేపు అయినా కాగలదు కానీ సమయం మీ కోసమే ఆగి ఉంది. మీరు సంపన్నంగా అవ్వండి అప్పుడు సమయం యొక్క వరదా తొలగవలసిందే. మీరు ఆపటం వలనే ఆగి ఉంది. రాజ్యాధికారి తయారవ్వాలి కదా? సింహాసనం ఖాళీగా అయితే ఉండకూడదు కదా! విశ్వమహారాజు ఒక్కడే ఒంటరిగా సింహాసనంపై కూర్చుంటారా? ఇలా అయితే అందంగా ఉంటుందా? రాయల్ ఫ్యామిలీ కావాలి, ప్రజలు కావాలి, అందరూ కావాలి, కేవలం విశ్వమహారాజు ఒక్కరే సింహాసనంపై కూర్చుంటే నా కుటుంబం ఎక్కడికి వెళ్ళిపోయింది అని చూస్తుంటారు. అందువలన బాప్‌దాదాకి ఒకే శుభ ఆశ ఉంది - పిల్లలందరు క్రొత్తవారైనా, పాతవారైనా, ఎవరైతే బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులుగా పిలవబడుతున్నారో, మధువననివాసీలైనా, విదేశీయులైనా, భారతవాసీయులైనా - ప్రతి ఒక్క బిడ్డ చాలాకాలం యొక్క అభ్యాసం చేసి చాలాకాలం యొక్క అధికారిగా అవ్వాలి అని. అప్పుడప్పుడు వారిగా కాదు. ఇష్టమేనా? ఒక చేతితో చప్పట్లు కొట్టండి. వెనుక ఉన్నవారు తెలివైనవారు, ధ్యాసగా వింటున్నారు. బాప్‌దాదా వెనుక ఉన్నవారిని మీ కంటే ముందు చూస్తున్నారు. ముందు ఉన్నవారు ఎలాగూ ముందే. (మెడిటేషన్ హాల్‌లో కూర్చుని మురళి వింటున్నారు) క్రింద కూర్చున్నవారు బాబా యొక్క శిరోకిరీటాలై కూర్చున్నారు. వారు కూడా చప్పట్లు కొడుతున్నారు. క్రింద కూర్చున్నవారి త్యాగానికి భాగ్యం లభించాల్సిందే. మీకు అయితే ఎదురుగా కూర్చునే భాగ్యం మరియు వారికి త్యాగానికి భాగ్యం జమ అవుతుంది. మంచిది, బాప్‌దాదాకి ఉన్న ఒక ఆశ ఏమిటో విన్నారు. ఇష్టమే కదా? ఇక తర్వాత సంవత్సరం ఏమి చూస్తాము? అప్పుడు కూడా ఇలాగే మరలా చేతులు

Created by Universal Document Converter

ఎత్తుతారా? చేతులు ఎత్తండి, రెండు చేతులూ ఎత్తండి కానీ మనస్సు యొక్క చేతిని కూడా ఎత్తండి. దృఢసంకల్పం అనే చేతిని సదాకాలికంగా ఎత్తండి.

బాప్‌దాదా ఒక్కొక్క బిడ్డ యొక్క మస్తకంలో సంపూర్ణపవిత్రత యొక్క మెరిసేమణిని చూస్తున్నారు. నయనాలలో పవిత్రత యొక్క మెరుపు, రెండు నయనాలు పవిత్ర సితారల వలె ఆత్మీయతతో మెరుస్తూ చూడాలని అనుకుంటున్నారు. మాటలో మధురత, విశేషత, అమూల్యమాటలను వినాలనుకుంటున్నారు. కర్మలో సంతుష్టత, నిర్మాణత సదా చూడాలను కుంటున్నారు. భావనలో - సదా శుభ భావన మరియు భావంలో - సదా ఆత్మికభావం, సోదరత్వ భావం కనిపించాలి. సదా మీ మస్తకం ద్వారా ఫరిస్తాస్థితి యొక్క ప్రకాశకిరీటం కనిపించాలి. కనిపించాలి అంటే అనుభవం అవ్వాలి. ఇలా అలంకరించబడిన మూర్తిగా చూడాలనుకుంటున్నారు. మరియు ఇటువంటి మూర్తులే శ్రేష్ఠ పూజ్యులు అవుతారు. వారయితే మీ యొక్క జడచిత్రాలను తయారుచేస్తారు కానీ బాబా చైతన్యచిత్రాన్ని చూడాలను కుంటున్నారు.

**మంచిది - నలువైపుల సదా బాప్‌దాదా వెంట ఉండేవారికి, సమీపంగా ఉండే సదా సహచరులకు, సదా చాలాకాలం యొక్క పురుషార్థం ద్వారా చాలాకాలం యొక్క సంగమయుగి అధికారాన్ని మరియు భవిష్య రాజ్యాధికారాన్ని ప్రాప్తింప చేసుకునే అతి తెలివైన ఆత్మలకు, సదా స్వయాన్ని శక్తులతో, గుణాలతో అలంకరించుకుని ఉండేవారికి, బాబా యొక్క ఆశా దీపాలకు, సదా స్వయాన్ని హోలియస్ట్ మరియు హైయస్ట్ స్థితిలో స్థితులు చేసుకునే బాబా సమాన అతి స్నేహి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే. దేశ, విదేశాలలో దూరంగా కూర్చుని కూడా సన్ముఖంగా అనుభవం చేసుకునేవారికి బాప్‌దాదా యొక్క చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు.**

## కర్మాతీతస్థితి వరకు చేరుకునేటందుకు నియంత్రణాశక్తిని పెంచుకోండి, స్వరాజ్యాధికారి అవ్వండి ..... 15-3-99

ఈరోజు బాప్‌దాదా నలువైపుల తన యొక్క రాజకుమారులు, పరమాత్మకి ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. పరమాత్మని ఈ పాలన లేదా పరమాత్మని ప్రేమ కొద్దిమంది ఆత్మలకే లభిస్తుంది. చాలా కొద్దిమంది ఈ భాగ్యానికి అధికారిగా అవుతారు. ఈవిధమైన భాగ్యవంతులైన పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. రాజ్యపాలన పొందే పిల్లలు అంటే రాజకుమారులు. స్వయాన్ని రాజుగా భావిస్తున్నారా? పేరే రాజయోగి. రాజయోగి అంటే రాజా పిల్లలు. వర్తమాన సమయంలో కూడా రాజు మరియు భవిష్యత్తులో కూడా రాజులు. మీ యొక్క డబల్ రాజ్యపదవిని అనుభవం చేసుకుంటున్నారు కదా? మీకు మీరు చూసుకోండి - నేను రాజునేనా? స్వరాజ్యాధికారియేనా? అని. ప్రతి ఒక్క రాజ్య కార్యవ్యవహారం మీ ఆజ్ఞ ప్రకారం జరుగుతుందా? రాజు యొక్క విశేషత ఏమిటో మీకు తెలుసా? రాజ్యశక్తి మరియు నియంత్రణాశక్తి (రూలింగ్ పవర్ మరియు కంట్రోలింగ్ పవర్) ఈ రెండు శక్తులు మీ దగ్గర ఉన్నాయా? మిమ్మల్ని

Created by Universal Document Converter

ఎత్తుతారా? చేతులు ఎత్తండి, రెండు చేతులూ ఎత్తండి కానీ మనస్సు యొక్క చేతిని కూడా ఎత్తండి. దృఢసంకల్పం అనే చేతిని సదాకాలికంగా ఎత్తండి.

బాప్‌దాదా ఒక్కొక్క బిడ్డ యొక్క మస్తకంలో సంపూర్ణపవిత్రత యొక్క మెరిసేమణిని చూస్తున్నారు. నయనాలలో పవిత్రత యొక్క మెరుపు, రెండు నయనాలు పవిత్ర సితారల వలె ఆత్మీయతతో మెరుస్తూ చూడాలని అనుకుంటున్నారు. మాటలో మధురత, విశేషత, అమూల్యమాటలను వినాలనుకుంటున్నారు. కర్మలో సంతుష్టత, నిర్మాణత సదా చూడాలనుకుంటున్నారు. భావనలో - సదా శుభ భావన మరియు భావంలో - సదా ఆత్మికభావం, సోదరత్వ భావం కనిపించాలి. సదా మీ మస్తకం ద్వారా ఫరిస్తాస్థితి యొక్క ప్రకాశకిరీటం కనిపించాలి. కనిపించాలి అంటే అనుభవం అవ్వాలి. ఇలా అలంకరించబడిన మూర్తిగా చూడాలనుకుంటున్నారు. మరియు ఇటువంటి మూర్తులే శ్రేష్ఠ పూజ్యులు అవుతారు. వారయితే మీ యొక్క జడచిత్రాలను తయారుచేస్తారు కానీ బాబా చైతన్యచిత్రాన్ని చూడాలను కుంటున్నారు.

**మంచిది - నలువైపుల సదా బాప్‌దాదా వెంట ఉండేవారికి, సమీపంగా ఉండే సదా సహచరులకు, సదా చాలాకాలం యొక్క పురుషార్థం ద్వారా చాలాకాలం యొక్క సంగమయుగి అధికారాన్ని మరియు భవిష్య రాజ్యాధికారాన్ని ప్రాప్తింప చేసుకునే అతి తెలివైన ఆత్మలకు, సదా స్వయాన్ని శక్తులతో, గుణాలతో అలంకరించుకుని ఉండేవారికి, బాబా యొక్క ఆశా దీపాలకు, సదా స్వయాన్ని హోలియస్ట్ మరియు హైయస్ట్ స్థితిలో స్థితులు చేసుకునే బాబా సమాన అతి స్నేహి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే. దేశ, విదేశాలలో దూరంగా కూర్చుని కూడా సమ్ముఖంగా అనుభవం చేసుకునేవారికి బాప్‌దాదా యొక్క చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు.**

## కర్మాతీతస్థితి వరకు చేరుకునేటందుకు నియంత్రణాశక్తిని పెంచుకోండి, స్వరాజ్యాధికారి అవ్వండి ..... 15-3-99

ఈరోజు బాప్‌దాదా నలువైపుల తన యొక్క రాజకుమారులు, పరమాత్మకి ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. పరమాత్మని ఈ పాలన లేదా పరమాత్మని ప్రేమ కొద్దిమంది ఆత్మలకే లభిస్తుంది. చాలా కొద్దిమంది ఈ భాగ్యానికి అధికారిగా అవుతారు. ఈవిధమైన భాగ్యవంతులైన పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. రాజ్యపాలన పొందే పిల్లలు అంటే రాజకుమారులు. స్వయాన్ని రాజుగా భావిస్తున్నారా? పేరే రాజయోగి. రాజయోగి అంటే రాజా పిల్లలు. వర్తమాన సమయంలో కూడా రాజు మరియు భవిష్యత్తులో కూడా రాజులు. మీ యొక్క డబల్ రాజ్యపదవిని అనుభవం చేసుకుంటున్నారు కదా? మీకు మీరు చూసుకోండి - నేను రాజునేనా? స్వరాజ్యాధికారియేనా? అని. ప్రతి ఒక్క రాజ్య కార్యవ్యవహారం మీ ఆజ్ఞ ప్రకారం జరుగుతుందా? రాజు యొక్క విశేషత ఏమిటో మీకు తెలుసా? రాజ్యశక్తి మరియు నియంత్రణాశక్తి (రూలింగ్ పవర్ మరియు కంట్రోలింగ్ పవర్) ఈ రెండు శక్తులు మీ దగ్గర ఉన్నాయా? మిమ్మల్ని

Created by Universal Document Converter

మీరు అడగండి - రాజ్య కార్యవ్యవహారులందరూ నియంత్రణగా నడుస్తున్నారా? బాప్‌దాదా ఈరోజు పిల్లల యొక్క రాజ్యశక్తిని మరియు నియంత్రణా శక్తిని పరిశీలిస్తున్నారు. ఏమి చూసి ఉంటారో చెప్పండి? ప్రతి ఒక్కరికి తెలుసు కదా! బాప్‌దాదా చూసారు - ఇప్పుడు కూడా అందరికీ అఖండ రాజ్యాధికారం లేదు. అఖండం మధ్యమధ్యలో ఖండితం అవుతుంది. ఎందుకు? సదా స్వరాజ్యానికి బదులు పరరాజ్యం కూడా ఖండితం చేసేస్తుంది. పరరాజ్యానికి గుర్తు - ఈ కర్మేంద్రియాలు పరాధీనం అయిపోతాయి. మాయా రాజ్యం యొక్క ప్రభావం అంటే పరాధీనంగా చేయటం. వర్తమాన సమయంలో కొద్దిమంది మంచిగానే ఉన్నారు కానీ ఎక్కువమంది విశేషంగా మాయ యొక్క ప్రభావంలోకి వచ్చేస్తున్నారు. ఏవైతే ఆది, అనాది సంస్కారాలు ఉన్నాయో వాటి మధ్యలో అంటే మధ్య సంస్కారాలు అంటే ద్వాపరయుగం నుండి అంతిమం అయిన ఇప్పటి వరకు ఉన్న సంస్కారాల ప్రభావంలోకి వచ్చేస్తున్నారు. స్వయం యొక్క సంస్కారాలే స్వరాజ్యాన్ని ఖండితం చేసేస్తున్నాయి. వాటిలో కూడా విశేషమైనవి - వ్యర్ధం ఆలోచించడం, సమయాన్ని వ్యర్ధంగా పోగొట్టడం మరియు వ్యర్థ మాట, నడవడికలోకి రావటం, అది వినటం అయినా కావచ్చు, వినిపించడం అయినా కావచ్చు. ఒకవైపు వ్యర్థం యొక్క సంస్కారం, రెండవవైపు సోమరితనం యొక్క సంస్కారం రకరకాల సూక్ష్మరూపంలో స్వరాజ్యాన్ని ఖండితం చేస్తున్నాయి. కొంతమంది పిల్లలు అంటున్నారు - సమయం సమీపంగా వస్తుంది కానీ ఏవైతే సంస్కారాలు ఆదిలో లేవో ఆ సంస్కారాలు అక్కడక్కడ ప్రత్యక్షం అవుతున్నాయి అని. దీనికి కారణం ఏమిటి? మాయాయుద్ధానికి ఇది ఒక సాధనం. మాయ వీటి ద్వారా తనవారిగా చేసుకుని పరమాత్మ మార్గం నుండి బలహీనంగా చేసేస్తుంది. ఇప్పటి వరకు ఇలా ఉంటే సమానత యొక్క సఫలత లభిస్తుందో, లేదో తెలియదు అని అనుకుంటున్నారు. ఏదొక విషయంలో, ఎక్కడెక్కడ బలహీనత ఉంటుందో ఆ బలహీనత రూపంలోనే బలహీనం చేయడానికి మాయ ప్రయత్నిస్తుంది. చాలా మంచిగా నడుస్తూ, నడుస్తూ ఏదోక విషయంలో మాయా సంస్కారాలు ప్రవేశించి, పాత సంస్కారాలను ప్రత్యక్షం చేసే రూపాన్ని ధరించి బలహీనం చేయడానికి ప్రయత్నం చేస్తుంది. అంతిమంలో అన్ని సంస్కారాలు సమాప్తి అవ్వాలి కనుక అప్పుడప్పుడు ఉండిపోయిన సంస్కారాలు ప్రత్యక్షం అవుతున్నాయి. కానీ బాప్‌దాదా భాగ్యవాన్ పిల్లలైన మీ అందరికీ సైగ చేస్తున్నారు - భయపడకండి, మాయ యొక్క తీరుని అర్ధం చేసుకోండి. సోమరితనం మరియు వ్యర్థం, దీనిలో అశుభం అనేది కూడా వస్తుంది - ఈ రెండు విషయాలపై విశేష ధ్యాస పెట్టండి. వర్తమాన సమయంలో మాయ యుద్ధం చేయడానికి ఇది ఒక పద్ధతి అని అర్ధం చేసుకోండి.

బాబా తోడు యొక్క అనుభవం, కంబైండ్ స్థితి యొక్క అనుభవాన్ని ప్రత్యక్షం చేయండి. బాబాయే నా వారు, బాబా తోడుగానే ఉన్నారు ఇలా అనుకోవటం కాదు. తోడు యొక్క ప్రత్యక్ష అనుభవాన్ని చేస్కోండి. అప్పుడు ఈ మాయ యొక్క యుద్ధం జరగదు, ఓడిపోతుంది. ఇది మాయ యొక్క ఓటమి, యుద్ధం కాదు. ఏమైపోయిందో, ఎందుకు అయిపోయిందో అని భయపడకండి. ధైర్యం పెట్టుకోండి, బాబా తోడుని స్మృతిలో ఉంచుకోండి. బాబా తోడు ఉందా అని పరిశీలించుకోండి. తోడు యొక్క అనుభవం గుప్తరూపంలో లేదు కదా? బాబా తోడు ఉన్నారు అనే జ్ఞానం అయితే ఉంది, కానీ జ్ఞానంతో పాటు బాబా యొక్క శక్తి ఏమిటి? సర్వశక్తివంతుడు కనుక సర్వశక్తుల యొక్క శక్తిని ప్రత్యక్షరూపంలో అనుభవం చేసుకోండి. దీనిని బాబా తోడుని

Created by Universal Document Converter

అనుభవం చేసుకోవటం అంటారు. బాబా తప్ప నాకు ఇంకెవరు ఉన్నారు, బాబాయే కదా అన్నీ ఇలా సోమరిగా అవ్వకండి! అది సరే కానీ బాబాయే తోడు అయినప్పుడు ఆ శక్తి ఉందా? ప్రపంచం వారికి చెప్తారు కదా - పరమాత్మ సర్వవ్యాపి అయితే పరమాత్మ యొక్క గుణాలు అనుభవం అవ్వాలి లేదా కనిపించాలి కదా! అని. అదేవిధంగా బాప్‌దాదా కూడా మిమ్మల్ని అడుగుతున్నారు - బాబా తోడు ఉంటే, కంబైండ్‌గా ఉంటే ఆ శక్తి ప్రతి కర్మలో అనుభవం అవుతుందా? ఇతరులకు కూడా అనుభవం అవుతుందా? ఏమని భావిస్తున్నారు? డబల్ విదేశీయులు ఏమని భావిస్తున్నారు? శక్తి ఉందా? సదా ఉందా? మొదటి ప్రశ్నలో అందరు ఉంది అంటున్నారు. సదా ఉందా? అని అడిగితే ఆలోచనలో పడిపోతున్నారు. అంటే అఖండంగా అవ్వలేదు కదా! మీరు ఏమి శపథం చేస్తున్నారు? అఖండ రాజ్యాన్ని స్థాపన చేస్తున్నారా లేక ఖండిత రాజ్యాన్ని స్థాపన చేస్తున్నారా? ఏమి చేస్తున్నారు? అఖండితం కదా! టీచర్స్ చెప్పండి, రాజ్యం అఖండంగా ఉందా? ఇప్పుడు పరిశీలించుకోండి - అఖండ స్వరాజ్యం ఉందా? అని. రాజ్యం అంటే ప్రాలబ్ధం సదాకాలికంగా తీసుకోవాలా లేక మధ్యమధ్యలో ఖండితం అయినా ఫర్వాలేదా? ఇలా కావాలనుకుంటున్నారా? తీసుకోవడంలో అయితే సదా కావాలి కానీ పురుషార్థం అయితే అప్పుడప్పుడు అయినా పర్వాలేదా? విదేశీయులకు చెప్పాను కదా - మీ జీవితం యొక్క డిక్షనరీ నుండి అప్పుడప్పుడు మరియు కొంచెం కొంచెం ఈ మాటలను తొలగించండి అని. అప్పుడప్పుడు అనటం సమాప్తి చేసేసారా, జయంతి (అక్కయ్య) చెప్పండి? అప్పుడప్పుడు అని అనటం సమాప్తి అయ్యిందా? సదాకాలికంగా సమాప్తి అయిపోయింది అని భావిస్తున్న వారు చేతులు ఎత్తండి? సమాప్తి అయిపోయిందా లేక అవుతుందా? చేతులు పెద్దగా ఎత్తండి! వతనం యొక్క టి.విలో అయితే మీ అందరి చేతులు వచ్చేసాయి. ఇక్కడ టి.విలో అందరి చేతులు రావు. ఇది కలియుగి టి.వి కదా! అక్కడ గారడీ యొక్క టి.వి అందువలన వచ్చేస్తుంది. చాలా మంచిది, అయినప్పటికీ చాలామంది ఎత్తారు. వారికి సదాకాలిక శుభాకాంక్షలు, మంచిది, ఇప్పుడు భారతవాసీయులు సదాకాలిక స్వరాజ్యం ఉందా? సర్వకర్మేంద్రియాలు అదుపాజ్ఞల్లో ఉన్నవారు చేతులు ఎత్తండి! ఫక్కాగా చేతులు ఎత్తాలి, పచ్చిగా కాదు. సభలో చేతులు ఎత్తాం అని సదా గుర్తు ఉంచుకోవాలి. మరలా బాప్‌దాదాకి చాలా మధురాతి, మధురమైన విషయాలు చెప్తున్నారు. బాబా నీకయితే తెలుసు కదా, అప్పుడప్పుడు మాయ వస్తుంది కదా! మీరు చేయి ఎత్తారు గౌరవం కాపాడుకోండి. అయినప్పటికీ ధైర్యం పెట్టుకున్నారు, ధైర్యాన్ని మాత్రం వదలకండి. ధైర్యానికి బాబా యొక్క సహాయం తప్పక లభిస్తుంది.

ఈరోజు బాప్‌దాదా చూసారు - వర్తమాన సమయం అనుసరించి మీపై అంటే మీ యొక్క ప్రతి కర్మేంద్రియంపై అంటే మీ పట్ల మీకు ఏదైతే నియంత్రణాశక్తి ఉండాలో అది తక్కువగా ఉంది. బాప్‌దాదా పిల్లల ఆత్మిక సంభాషణ విని నవ్వుకుంటున్నారు - శక్తిశాలి స్మృతి 4 గంటలు కూడా ఉండటంలేదు అని పిల్లలు అంటున్నారు. బాప్‌దాదా 8 గంటల నుండి 4 గంటలు చేశారు కానీ 2 గంటలే స్థితి బావుంటుంది అని పిల్లలు అంటున్నారు. అంటే ఇది కంట్రోలింగ్ పవర్ అయ్యిందా చెప్పండి? ఇప్పటినుండి ఈ అభ్యాసం లేకపోతే సమయానికి పాస్ విత్‌ఆనర్‌గా, రాజ్యాధికారిగా ఎలా అవుతారు! అవ్వాల్సిందే కదా? పిల్లలు నవ్వుతున్నారు. ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క చాలా విషయాలు విన్నారు. బాప్‌దాదా నవ్వుతున్నారు కూడా - ట్రాఫిక్ కంట్రోల్

Created by Universal Document Converter

మూడు నిమిషాలు కూడా చేయటంలేదు అని చెప్తున్నారు, శరీరం కంట్రోల్ అయిపోతుంది, నిలబడిపోతున్నారు. కానీ దాని పేరు - మనస్సు యొక్క కంట్రోల్ కానీ మనస్సు అప్పుడప్పుడు కంట్రోల్ అవుతుంది, అప్పుడప్పుడు అవ్వటంలేదు అని. కారణం ఏమిటి? కంట్రోలింగ్ పవర్ యొక్క లోపం. దీనిని మరింత పెంచుకోవాలి. ఆజ్ఞాపించండి. చేయి పైకి ఎత్తాలను కుంటే ఎత్తుతున్నారు కదా, చేయి విరగకుండా ఉంటే ఎత్తగలరు కదా! అదేవిధంగా సూక్ష్మశక్తి అయిన మనస్సు అదుపులోకి రావాలి మరియు తీసుకురావలసిందే. స్టాప్ అని ఆజ్ఞాపించగానే స్టాప్ అయిపోవాలి. సేవ గురించి ఆలోచించగానే సేవలో నిమగ్నం అవ్వాలి. పరంధామం వెళ్ళాలనుకోగానే పరంధామం వెళ్ళిపోవాలి. సూక్ష్మవతనంలోకి వెళ్ళాలనుకోగానే ఒక సెకనులో వెళ్ళిపోవాలి. అప్పుడు ఆర్డర్‌లో ఉన్నట్లు. ఇప్పుడు ఈ శక్తిని పెంచుకోండి. చిన్న, చిన్న సంస్కారాలలో, యుద్ధంలో సమయం పోగొట్టుకోకండి. ఈరోజు ఈ సంస్కారాన్ని పోగొట్టుకున్నారు, రేపు ఇంకో సంస్కారాన్ని పోగొట్టుకున్నారు ఇలా కాదు. కంట్రోలింగ్ పవర్‌ను ధారణ చేస్తే వేర్వేరు సంస్కారాల గురించి సమయం ఉపయోగించనక్కర్లేదు. ఆలోచించకూడదు, చేయకూడదు, మాట్లాడకూడదు స్టాప్ అనగానే స్టాప్ అయిపోవాలి. కర్మాతీత స్థితికి చేరుకునే విధి ఇదే. కర్మాతీతంగా అవ్వాలి కదా? అవాల్సింది మీరే అని బాప్‌దాదా కూడా అంటున్నారు. మరెవ్వరూ అవ్వరు, మీరే తయారవ్వాలి. మిమ్మల్నే వెంట తీసుకువెళ్తాను కానీ కర్మాతీతంగా అయినవారినే తీసుకువెళ్తాను. వెంట వస్తారా లేక వెనుక వస్తారా? (వెంట వస్తాము) చాలా మంచిగా చెప్పారు. వెంట వస్తారు, ఖాతా పూర్తి చేసుకుంటారా? దీనిలో అలాగే అనలేదు. కర్మాతీతంగా అయితేనే వెంట వెళ్తారు కదా? వెంట వెళ్ళడం అంటే సాతీ అయ్యి వెళ్ళడం. జోడి మంచిగా ఉండాలి కదా లేక చిన్నగా, పెద్దగా ఉండాలా? సమానంగా ఉండాలి కదా! కర్మాతీతంగా అవ్వాల్సిందే. అయితే ఏమి చేస్తారు? ఇప్పుడు మీ రాజ్యాన్ని మంచిగా సంభాళించుకోండి. రోజూ మీ సభ పెట్టుకోండి. రాజ్యాధికారులు కదా కనుక సభ పెట్టుకోండి. కర్మచారులను పరిస్థితి అడగండి. అదుపులో ఉన్నాయా అని పరిశీలించుకోండి. బ్రహ్మాబాబా కూడా రోజు దర్బార్ పెట్టేవారు, క్యాసెట్ ఉంది కదా, వీరికి చెప్పండి, చూపించండి. బ్రహ్మాబాబా కూడా శ్రమ చేసారు, రోజు దర్బార్ పెట్టుకునేవారు అప్పుడే కర్మాతీతం అయ్యారు. కనుక ఇప్పుడు ఎంత సమయం కావాలి? లేక ఎవరెడీగా ఉన్నారా? ఈ స్థితి ద్వారా సేవ కూడా తీవ్రంగా జరుగుతుంది. ఎందుకు? ఒకే సమయంలో మనస్సు శక్తిశాలిగా, వాచా శక్తిశాలి, సంబంధ, సంపర్కాలలో నడవడిక మరియు ముఖం శక్తిశాలిగా ఉంటాయి. ఒకే సమయంలో మూడు సేవలు చేస్తే ఫలితం చాలా త్వరగా వస్తుంది. ఈ సాధనలో సేవ తక్కువ అవుతుంది అని అనుకోకండి. సఫలత సహజంగా అనుభవం అవుతుంది మరియు ఎవరు ఏ సేవకి నిమిత్తం అయినా కానీ సంఘటిత రూపంలో ఈ స్థితిని తయారు చేసుకుంటే శ్రమ తక్కువ, సఫలత ఎక్కువ ఉంటుంది. కనుక విశేష ధ్యాస పెట్టుకుని నియంత్రణా శక్తిని పెంచుకోండి. సంకల్పం, సమయం, సంస్కారం అన్నింటిపై కంట్రోల్ ఉండాలి. బాప్‌దాదా చాలాసార్లు చెప్పారు - మీరందరు రాజులు అని. ఎప్పుడు కావాలంటే, ఏవిధంగా కావాలంటే, ఎక్కడ కావాలంటే, ఎంత సమయం కావాలంటే అంత సమయం మనస్సు, బుద్ధి అదుపాజ్ఞలో ఉండాలి. చేయకూడదు అని మీరు చెప్పినా కానీ మరలా జరుగుతుంది లేదా చేస్తున్నాయి అంటే అదుపాజ్ఞల్లో లేనట్లే. కనుక స్వరాజ్యాధికారులైన మీరు మీ యొక్క రాజ్యాన్ని సదా ప్రత్యక్షరూపంలో తీసుకురండి.

Created by Universal Document Converter

తీసుకురావాలి కదా? తీసుకువస్తున్నారు కూడా! కానీ బాప్‌దాదా చెప్పారు కదా – సదా అనే మాటను కలపండి. బాప్‌దాదా ఇప్పుడు మరలా ఇంకోసారి వస్తారు, ఇప్పుడు ఇంకా ఒక మిలనం ఉంది. అప్పుడు ఫలితం అడుగుతారు, 15 రోజులు ఉంటుంది కదా! ఈ 15 రోజులలో ఏమైనా చూపిస్తారా, లేదా? టీచర్స్ చెప్పండి –15 రోజులలో ఫలితం చూపిస్తారా?మధువనం వారు 15 రోజులలో ఫలితం చూపిస్తారా! అవునా, కాదా చెప్పండి! ఇప్పుడు చేతులు ఎత్తండి! (అందరు చేతులు ఎత్తారు) మీ చేతుల గౌరవాన్ని కాపాడుకోండి. ప్రయత్నం చేస్తాము అనేవారు చేతులు ఎత్తండి! జ్ఞాన సరోవరం, శాంతి సరోవరం వారు నిల్చోండి. (బాప్‌దాదా మధువనం, జ్ఞాన సరోవరం, శాంతివనం యొక్క ముఖ్య నిమిత్త అక్కయ్యలు, అన్నయ్యలను ఎదురుగా పిలిచారు) మిమ్మల్ని అందరినీ సాక్షాత్కారం చేయించడానికి బాప్‌దాదా పిలిచారు. మిమ్మల్ని చూసి అందరూ సంతోషిస్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి కావాలనుకుంటున్నారో చెప్తున్నారు.

పాండవభవనం, శాంతివనం, జ్ఞాన సరోవరం, గ్లోబల్ హాస్పటల్ ఇలా నాలుగు ధామాలు ఉన్నాయి కదా! అయిదవది చిన్నది. ఈ నాలుగు ధామాల వారి పట్ల బాప్‌దాదాకి ఒక ఆశ ఉంది – బాప్‌దాదా మూడు నెలల్లో నాలుగు ధామాలలో ఉన్న అఖండ, నిర్విఘ్న, స్థిరమైన స్వరాజ్యాధికారి రాజుల యొక్క ఫలితాన్ని చూడాలనుకుంటున్నారు. ఈ మూడు నెలలు ఎక్కడి నుండి అయినా మరే విషయాలు వినిపించకూడదు. అందరూ మొదటి నెంబర్ స్వరాజ్యాధికారిగా అయిపోవాలి, ఇటువంటి ఫలితం మూడు నెలల్లో చూపించగలరా? (నిర్వైర్ అన్నయ్యతో) – పాండవుల వైపు నుండి మీరు చెప్పండి, కాగలరా? దాదీ అయితే ఉన్నారు కానీ ఎదురుగా కూర్చున్న మీరందరూ కూడా వెంట ఉన్నారు కదా! కాగలరా? ( కాగలము అని దాదీ చెప్తున్నారు) పాండవభవనం వారు ఎవరైతే కూర్చున్నారో వారు చేతులెత్తండి, కాగలరా! ఒకవేళ ఎవరైనా బలహీనంగా ఉంటే వారికి ఏమైనా అయితే మీరు ఏమి చేస్తారు? తోడుగా ఉన్నవారికి తోడు ఇస్తూ ఫలితం చూపెడతాం అని అంత ధైర్యం ఉందా? ఇది కూడా చేయగలరా లేక కేవలం మీ గురించే ధైర్యం ఉందా? ఇతరుల విషయాన్ని కూడా ఇముడ్చుకోగలరా? వారి పొరపాటుని ఇముడ్చుకోగలరా? వాయుమండలంలో వ్యాపింపచేయకండి, ఇముడ్చుకోండి, ఇలా చేయగలరా? చేయగలం అని గట్టిగా చెప్పండి. శుభాకాంక్షలు. మూడు నెలల తర్వాత ఫలితం చూస్తాను. ఏ స్థానం నుండి ఏ రిపోర్ట్ రాకూడదు. పరస్పరం తరంగాలను ఇచ్చుకుంటూ ఇముడ్చుకోవాలి మరియు ప్రేమతో తరంగాలను ఇవ్వాలి. పోట్లాడుకోకూడదు.

ఇదేవిధంగా డబల్ విదేశీయులు కూడా ఫలితం చూపిస్తారు కదా! అందరూ తయారవ్వాలి కదా! మా సేవాకేంద్రంలో అందరితో పాటు మూడు నెలల్లో ఫలితం చూపిస్తాం అనేవారు చేతులెత్తండి. ఏమో చెప్పలేం, ప్రయత్నిస్తాం అనేవారు ఎవరైనా ఉంటే చేతులు ఎత్తండి. సత్యమైన మనస్సు. సత్యమైన మనస్సు గల వారికి సహాయం లభిస్తుంది. మంచిది. (తర్వాత బాప్‌దాదా అన్ని జోన్‌ల అక్కయ్యలు, అన్నయ్యలచే కూడా చేతులు ఎత్తించారు మరియు తమ తమ స్థానాలలో నిలబెట్టారు, మొదట మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక అన్నయ్యలు, అక్కయ్యలను నిలబెట్టారు మరియు ప్రతిజ్ఞ చేయించారు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్ వారికి సేవకి ధన్యవాదాలు చెప్పారు)

ఎక్కువమంది ఉత్సాహ, ఉల్లాసాలతో ఉన్నారు మరియు ఎవరైతే ప్రయత్నం చేస్తాము అని చేతులు ఎత్తారో, అది కూడా నిజమే. కానీ బాప్‌దాదా చెప్తున్నారు – ధైర్యం పెట్టుకోవడం

Created by Universal Document Converter

ద్వారా, ధృఢసంకల్పం చేయటం ద్వారా అన్నీ మంచిగా అయిపోతాయి. మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యి సంకల్పం చేస్తే చేయలేనిది ఏమి ఉంది? విశ్వాన్ని పరివర్తన చేయగలుగుతున్నప్పుడు మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోలేరా! అందువలన ఎవరైతే అలాగే అన్నారో వారికి బాప్‌దాదా చెప్తున్నారు - అమృతవేళ సదా ఈ సంకల్పాన్ని ప్రత్యక్షం చేయండి - మేము నిర్విఘ్నంగా ఉండవలసిందే అని. మరియు ప్రయత్నం చేస్తాము అన్నవారు అయితే అమృతవేళ యోగం తర్వాత సదా ఇదే ధృడసంకల్పం రివైజ్ చేసుకోండి - ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు అని. దీని ద్వారా ప్రయత్నం చేయడానికి బదులు సఫలతను అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఫలితం చూసి సదా సంతోషిస్తూనే ఉంటారు, అయినప్పటికీ ధైర్యానికి విశేషంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మూడు నెలల యొక్క అభ్యాసం సదాకాలిక అనుభవీగా చేసేస్తుంది. మూడు నెలలు ఏదొక విధంగా గడపాలి అని కష్టంతో కాకుండా ఉత్సాహ, ఉల్లాసాలతో చేయాలి, ఒకవేళ కష్టంగా చేస్తే అది సదాకాలికంగా ఉండదు. ఉత్సాహ, ఉల్లాసాలతో చేస్తే సదాకాలిక అనాది, అవినాశి సంస్కారం ప్రత్యక్షం అయిపోతుంది. అర్ధమైందా!

**మంచిది! నలువైపుల ఉన్న స్వరాజ్యాధికారి ఆత్మలందరికీ, సదా అఖండ రాజ్యానికి పాత్రులు అయ్యే ఆత్మలకు, సదా బాబా సమానంగా కర్మాతీత స్థితికి చేరుకునేవారికి, బాబాని ఫాలో చేసే తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా ఒకరికొకరు శుభభావన, శుభకామన యొక్క సహయోగం ఇచ్చే శుభచింతకులైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తీవ్రపురుషార్ధం యొక్క సంలగ్నతను జ్వాలారూపంగా చేసుకుని బేహద్‌వైరాగ్యం యొక్క అలను వ్యాపింపచేయండి ...... 30-3-99

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క మస్తకంలో మూడు రేఖలను చూస్తున్నారు.

1. పరమాత్మ పాలన యొక్క భాగ్యరేఖ. ఈ పరమాత్మ పాలన కల్పమంతటిలో ఇప్పుడు ఒక్కసారే లభిస్తుంది, ఈ సంగమయుగంలో తప్ప ఇంకెప్పుడు ఈ పరమాత్మ పాలన లభించదు. పరమాత్మ పాలన కొద్దిమంది పిల్లలకు మాత్రమే ప్రాప్తిస్తుంది. 2. పరమాత్మ చదువు యొక్క భాగ్యరేఖ. పరమాత్మ చదువు ఎంత భాగ్యం అంటే స్వయం పరం ఆత్మ శిక్షకునిగా అయ్యి చదివిస్తున్నారు. 3. పరమాత్మ ప్రాప్తుల యొక్క రేఖ. ఆలోచించండి, ఎన్ని ప్రాప్తులు ఉన్నాయి! అందరికీ జ్ఞాపకం ఉంది కదా - ప్రాప్తుల యొక్క జాబితా ఎంత పెద్దది! ప్రతి ఒక్కరి మస్తకంలో ఈ మూడు రేఖలు మెరుస్తూ ఉన్నాయి. ఇటువంటి భాగ్యశాలి ఆత్మగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? పాలన, చదువు మరియు ప్రాప్తులు. వెనువెంట బాప్‌దాదా పిల్లల యొక్క నిశ్చయం ఆధారంగా ఆత్మిక నషాను కూడా చూస్తున్నారు. పరమాత్మ యొక్క ప్రతి ఒక బిడ్డ ఎంత ఆత్మికనషా కలిగిన ఆత్మలు! విశ్వమంతటిలో మరియు కల్పమంతటిలో అందరికంటే ఉన్నతమైనవారు, గొప్పవారు మరియు పవిత్రమైనవారు కూడా. తనువుతో మరియు మనస్సుతో కూడా పవిత్ర ఆత్మలు మరియు దేవతా రూపంలో సర్వగుణసంపన్నంగా, సంపూర్ణనిర్వికారులుగా మహాన్ అయ్యారు. అందువలన

Created by Universal Document Converter

ద్వారా, ధృఢసంకల్పం చేయటం ద్వారా అన్నీ మంచిగా అయిపోతాయి. మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యి సంకల్పం చేస్తే చేయలేనిది ఏమి ఉంది? విశ్వాన్ని పరివర్తన చేయగలుగుతున్నప్పుడు మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోలేరా! అందువలన ఎవరైతే అలాగే అన్నారో వారికి బాప్‌దాదా చెప్తున్నారు - అమృతవేళ సదా ఈ సంకల్పాన్ని ప్రత్యక్షం చేయండి - మేము నిర్విఘ్నంగా ఉండవలసిందే అని. మరియు ప్రయత్నం చేస్తాము అన్నవారు అయితే అమృతవేళ యోగం తర్వాత సదా ఇదే ధృడసంకల్పం రివైజ్ చేసుకోండి - ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు అని. దీని ద్వారా ప్రయత్నం చేయడానికి బదులు సఫలతను అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఫలితం చూసి సదా సంతోషిస్తూనే ఉంటారు, అయినప్పటికీ ధైర్యానికి విశేషంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మూడు నెలల యొక్క అభ్యాసం సదాకాలిక అనుభవీగా చేసేస్తుంది. మూడు నెలలు ఏదొక విధంగా గడపాలి అని కష్టంతో కాకుండా ఉత్సాహ, ఉల్లాసాలతో చేయాలి, ఒకవేళ కష్టంగా చేస్తే అది సదాకాలికంగా ఉండదు. ఉత్సాహ, ఉల్లాసాలతో చేస్తే సదాకాలిక అనాది, అవినాశి సంస్కారం ప్రత్యక్షం అయిపోతుంది. అర్ధమైందా!

**మంచిది! నలువైపుల ఉన్న స్వరాజ్యాధికారి ఆత్మలందరికీ, సదా అఖండ రాజ్యానికి పాత్రులు అయ్యే ఆత్మలకు, సదా బాబా సమానంగా కర్మాతీత స్థితికి చేరుకునేవారికి, బాబాని ఫాలో చేసే తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా ఒకరికొకరు శుభభావన, శుభకామన యొక్క సహయోగం ఇచ్చే శుభచింతకులైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తీవ్రపురుషార్ధం యొక్క సంలగ్నతను జ్వాలారూపంగా చేసుకుని బేహద్‌వైరాగ్యం యొక్క అలను వ్యాపింపచేయండి ...... 30-3-99

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క మస్తకంలో మూడు రేఖలను చూస్తున్నారు.

1. పరమాత్మ పాలన యొక్క భాగ్యరేఖ. ఈ పరమాత్మ పాలన కల్పమంతటిలో ఇప్పుడు ఒక్కసారే లభిస్తుంది, ఈ సంగమయుగంలో తప్ప ఇంకెప్పుడు ఈ పరమాత్మ పాలన లభించదు. పరమాత్మ పాలన కొద్దిమంది పిల్లలకు మాత్రమే ప్రాప్తిస్తుంది. 2. పరమాత్మ చదువు యొక్క భాగ్యరేఖ. పరమాత్మ చదువు ఎంత భాగ్యం అంటే స్వయం పరం ఆత్మ శిక్షకునిగా అయ్యి చదివిస్తున్నారు. 3. పరమాత్మ ప్రాప్తుల యొక్క రేఖ. ఆలోచించండి, ఎన్ని ప్రాప్తులు ఉన్నాయి! అందరికీ జ్ఞాపకం ఉంది కదా - ప్రాప్తుల యొక్క జాబితా ఎంత పెద్దది! ప్రతి ఒక్కరి మస్తకంలో ఈ మూడు రేఖలు మెరుస్తూ ఉన్నాయి. ఇటువంటి భాగ్యశాలి ఆత్మగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? పాలన, చదువు మరియు ప్రాప్తులు. వెనువెంట బాప్‌దాదా పిల్లల యొక్క నిశ్చయం ఆధారంగా ఆత్మిక నషాను కూడా చూస్తున్నారు. పరమాత్మ యొక్క ప్రతి ఒక బిడ్డ ఎంత ఆత్మికనషా కలిగిన ఆత్మలు! విశ్వమంతటిలో మరియు కల్పమంతటిలో అందరికంటే ఉన్నతమైనవారు, గొప్పవారు మరియు పవిత్రమైనవారు కూడా. తనువుతో మరియు మనస్సుతో కూడా పవిత్ర ఆత్మలు మరియు దేవతా రూపంలో సర్వగుణసంపన్నంగా, సంపూర్ణనిర్వికారులుగా మీరు అయ్యారు. అందువలన

Created by Universal Document Converter

మీరు ఉన్నతులు, పవిత్రులు మరియు సంపన్నులు కూడా.( హైయస్ట్, హోలియస్ట్ మరియు రిచెస్ట్) బాప్‌దాదా స్థాపనలో కూడా పిల్లలకి స్మృతి ఇప్పించేవారు మరియు గర్వంగా పత్రికలలో కూడా వేయించారు - " ఓం మండలి రిచెస్ట్ ఇన్ ది వరల్డ్" ( ప్రపంచంలోకెల్లా ధనవంతమైనది - ఓంమండలి) అని. స్థాపనా సమయంలో మీ అందరి మహిమ ఇది. ఎంత పెద్ద కోటానుకోటీశ్వరుడు అయినా కానీ మీ వంటి సంపన్నులుగా కాలేరు. ఇంత ధనవంతులుగా అవ్వడానికి సాధనం ఏమిటి? చాలా చిన్న సాధనం. ధనవంతంగా అవ్వడానికి ప్రజలు ఎంతగా శ్రమిస్తారు! కానీ మీరు ఎంత సహజంగా సంపన్నంగా అయిపోతున్నారు. సాధనం ఏమిటో తెలుసు కదా! కేవలం చిన్న బిందువు పెట్టాలి అంతే. బిందువు పెట్టగానే సంపాదన అయిపోతుంది. ఆత్మ కూడా బిందువు, బాబా కూడా బిందువు మరియు డ్రామా అని బిందువు పెట్టాలి, అది కూడా బిందువే. బిందువైన ఆత్మను జ్ఞాపకం చేశారు సంపాదన పెరిగిపోయింది. లౌకికంలో కూడా చూడండి - బిందువు ద్వారానే సంఖ్య పెరుగుతుంది! ఒకటి ముందు బిందువు (సున్న) పెడితే ఏమౌతుంది! 10 అవుతుంది. రెండు బిందువులు, మూడు బిందువులు, నాలుగు బిందువలు ఇలా పెట్టుకుంటూ వెళ్తే సంఖ్య పెరిగిపోతుంది. అంటే మీ సాదనం ఎంత సహజమైనది! "నేను ఆత్మను" - ఈ స్మృతి యొక్క బిందువు పెట్టడం అంటే ఖజానా జమ అవ్వడం. తర్వాత " బాబా " అనే బిందువు పెట్టగానే ఖజానా జమ అయ్యింది. కర్మలో, సంబంధసంపర్కంలో డ్రామా అని బిందువు పెట్టండి ఇలా జరిగిపోయినదానికి బిందువు పెడితే ఖజానా పెరిగిపోతుంది. అయితే చెప్పండి - రోజంతటిలో ఎన్నిసార్లు బిందువు పెడతారు? మరియు బిందువు పెట్టడం ఎంత సహజం! కష్టమా ఏమిటి? బిందువు తొలగిపోతుందా?

బాప్‌దాదా మీకు నేర్పిన సంపాదనకి సాధనం ఏమిటంటే బిందువు పెడుతూ వెళ్ళండి అని. మరయితే అందరికీ బిందువు పెట్టడం వస్తుందా? వస్తే ఒక చేతితో చప్పట్లు కొట్టండి! పక్కాయేనా! లేక అప్పుడప్పుడు తొలగిపోతూ, అప్పుడప్పుడు పెడుతూ ఉన్నారా? అన్నిటికంటే సహజమైనది - బిందువు పెట్టడం. అంధులు అయినా కానీ కాగితంపై పెన్సిల్ పెడితే బిందువు అయిపోతుంది కానీ మీరయితే త్రినేత్రులు. అందువలన ఈ మూడు బిందువులను సదా ఉపయోగించండి. ప్రశ్నార్ధకం ఎంత వంకరగా ఉంటుంది! వ్రాసి చూడండి-వంకరగా ఉంటుంది కదా? మరియు బిందువు ఎంత సహజం! అందువలన బాప్‌దాదా రకరకాల రూపాలతో పిల్లలకు సమానంగా అయ్యే విధిని చెప్తున్నారు. విధి ఏమిటంటే బిందువు, మరే విధి లేదు. విదేహిగా అవ్వాలన్నా కూడా విధి - బిందువుగా అవ్వాలి. అశరీరిగా అవ్వాలన్నా లేదా కర్మాతీతంగా అవ్వాలన్నా అన్నింటికీ విధి - బిందువు. కనుకనే బాప్‌దాదా ఇంత క్రితం కూడా చెప్పారు - అమృతవేళ బాబాని కలుసుకుంటూ, ఆత్మిక సంభాషణ చేస్తూ, కార్యంలోకి వచ్చే ముందు మొదట ఈ మూడు బిందువుల తిలకాన్ని మస్తకంలో పెట్టుకోండి. అలాగని ఎర్ర తిలకం పెట్టుకోవడం మొదలుపెట్టకండి, స్మృతి అనే తిలకాన్ని పెట్టుకోండి. ఏ కారణంగానైనా ఈ స్మృతి తిలకం చెరిగిపోలేదు కదా? అని పరిశీలించుకోండి. తిలకం అవినాశిగా, చెరిగిపోనిదిగా ఉందా?

బాప్‌దాదా పిల్లల యొక్క ప్రేమ కూడా చూస్తున్నారు. ఎంత ప్రేమతో పరుగుపరుగున బాబాని కలుసుకోవడానికి వస్తున్నారు మరియు మరలా ఈ హాల్‌లో కూడా కలుసుకోవడానికి ఎంత శ్రమతో, ఎంత ప్రేమతో, నిద్రాదప్పికలను కూడా మర్చిపోయి ముందటి నంబర్లో, సమీపంగా

Created by Universal Document Converter

కూర్చునేటందుకు పురుషార్థం చేస్తున్నారు. ఏమేమి చేస్తున్నారో అవన్నీ బాప్‌దాదా చూస్తున్నారు, ఆ డ్రామాఅంతా చూస్తున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క ప్రేమకి బలిహారం కూడా అవుతున్నారు మరియు పిల్లలకు చెప్తున్నారు - ఎలా అయితే సాకారంలో కలుసుకోవడానికి పరుగుపరుగున వస్తున్నారో అలాగే బాబా సమానంగా అయ్యేటందుకు కూడా తీవ్రపురుషార్థం చేయండి. దీనిలో అయితే అందరికంటే ముందు కూర్చోవాలి అనుకుంటున్నారు కదా! అందరికీ అయితే లభించదు, ఎందుకంటే ఇది సాకారి ప్రపంచం కదా! కనుక సాకారి ప్రపంచం యొక్క నియమాలను అనుసరించవలసిందే. ఆ సమయంలో బాప్‌దాదా అనుకుంటున్నారు అందరూ ముందే కూర్చోవాలి అని, కానీ అది జరుగుతుందా? జరుగుతూ ఉంది కూడా కానీ ఏవిధంగా? వెనుక ఉన్నవారిని బాప్‌దాదా సదా తన నయనాలలో ఇమిడి ఉన్నట్లు చూస్తారు. అన్నింటికంటే సమీపమైనవి - నయనాలు. కనుక వెనుక కూర్చోలేదు, బాప్‌దాదా యొక్క నయనాలలో కూర్చున్నారు. కంటిరత్నాలు. వెనుక ఉన్నవారు విన్నారా? దూరంగా లేరు, సమీపంగా ఉన్నారు. శరీరంతో వెనుక కూర్చున్నారు కానీ ఆత్మ అందరికంటే సమీపం. మరియు బాప్‌దాదా అందరికంటే ఎక్కువగా వెనుక ఉన్నవారినే చూస్తారు. సమీపంగా ఉన్న వారిని ఈ స్థూల నయనాలతో చూసే అవకాశం ఉంది కానీ వెనుక ఉన్నవారిని అయితే ఈ నయనాలతో చూసే అవకాశం లేదు కనుక బాప్‌దాదా తన నయనాలలో ఇముడ్చు కుంటున్నారు.

బాప్‌దాదా నవ్వుకుంటూ ఉన్నారు - రెండు గంటలు అవ్వగానే లైన్ ప్రారంభమవుతుంది.నిల్చుని, నిల్చుని పిల్లలు అలసిపోతున్నారు అని బాప్‌దాదా అనుకుంటున్నారు కానీ పిల్లలందరికీ ప్రేమతో మసాజ్ చేస్తున్నారు. కాళ్ళకి మసాజ్ అయిపోతుంది. బాప్‌దాదా యొక్క మసాజ్ చూసారు కదా - చాలా అతీతమైనది మరియు ప్రియమైనది! ఈరోజు అందరు ఈ సీజన్‌లో అంతిమ అవకాశం తీసుకునేటందుకు నలువైపుల నుండి పరుగుపరుగున వచ్చారు, మంచిది. బాబాని కలుసుకోవాలనే ఉత్సాహ, ఉల్లాసాలు సదా ముందుకు తీసుకువెళ్తాయి. కానీ బాప్‌దాదా అయితే పిల్లలను ఒక సెకను కూడా మర్చిపోరు. బాబా ఒక్కరే మరియు పిల్లలు అనేకమంది అయినా కానీ అనేకమంది పిల్లలను కూడా బాబా ఒక సెకను కూడా మర్చిపోరు. ఎందుకంటే గారాభమైనవారు! చూడండి - ఎక్కడెక్కడో దేశ, విదేశాలలో మూలమూలల నుండి బాబాయే మిమ్మల్ని వెతికారు. మీరు బాబాని వెతకగలిగారా? భ్రమిస్తూ ఉన్నారు కానీ దొరకలేదు కానీ బాబా అయితే అనేక దేశాలు, గ్రామాలు, పట్టణాలలో ఎక్కడెక్కడ బాబా పిల్లలు ఉన్నారో అన్నిచోట్ల వెతికారు, తనవారిగా చేసుకున్నారు. నేను బాబా వాడిని మరియు బాబా నా వాడు అని పాట పాడతారు కదా! జాతిని చూడలేదు, దేశాన్ని చూడలేదు, రంగుని చూడలేదు. అందరి మస్తకంలో జ్యోతిబిందువు అనే ఒకే ఆత్మికరంగుని చూసారు. డబల్ విదేశీయులు ఏమని భావిస్తున్నారు? బాబా జాతిని చూసారా? నల్లగా ఉన్నారు. తెల్లగా ఉన్నారు, శ్యామంగా ఉన్నారు, సుందరంగా ఉన్నారు ఇవేమీ చూడలేదు. నా వారు అనేదే చూసారు. అయితే చెప్పండి - బాబాకి ప్రేమ ఉందా లేక మీకు ప్రేమ ఉందా? ఎవరికి ఉంది? (ఇద్దరికి ఉంది) సమాధానం చెప్పడంలో పిల్లలు తెలివైనవారు. బాబా నువ్వే చెప్తావు కదా - ప్రేమతో ప్రేమ ఆకర్షించబడుతుంది. నీకు ప్రేమ ఉంటే మాకు కూడా ఉంది, అందువలనే అది ఆకర్షిస్తుంది. పిల్లలు కూడా తెలివైనవారు మరియు నా పిల్లలు ఇంత ధైర్యవంతులు మరియు ఉత్సాహ ఉల్లాసాలు కలిగినవారు అని

Created by Universal Document Converter

బాబాకి కూడా సంతోషంగా ఉంది. బాప్‌దాదా దగ్గరికి చాలామంది పిల్లల యొక్క 15 రోజుల చార్ట్ వచ్చింది. నలువైపుల పిల్లలందరి ఫలితంలో బాప్‌దాదా ఒక విషయాన్ని ఏమి చూసారంటే ఎక్కువమంది పిల్లలకు ధ్యాస బాగా ఉంది. కానీ శాతం అయితే మాత్రం స్వయం ఎంతగా కావాలనుకున్నారో అంతగా లేదు కానీ ధ్యాస అయితే ఉంది. మరియు తీవ్రపురుషార్థి పిల్లలు మనస్సులోనే తమ ప్రతిజ్ఞ పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్ళిపోతున్నారు కూడా మరియు ముందుకు వెళ్ళిపోతూ, వెళ్ళిపోతూ గమ్యానికి కూడా చేరిపోతారు. కొద్దిమంది మాత్రం ఇప్పుడు కూడా అప్పుడప్పుడు నిర్లక్ష్యానికి, సోమరితనానికి వశమై ధ్యాస కూడా తక్కువగా పెడుతున్నారు. వారి యొక్క విశేష స్లోగన్ - అయిపోతుందిలే, అయిపోతుందిలే.... అంటారు. అవ్వాలి అని అనరు, అయిపోతుంది అని అంటారు. ఇదే సోమరితనం, అవ్వవలసిందే అనేదే తీవ్రపురుషార్థం, బాప్‌దాదా ప్రతిజ్ఞలు చాలా వింటున్నారు, మాటిమాటికి ప్రతిజ్ఞలు చాలా మంచివి చేస్తున్నారు. పిల్లలు ఎంత మంచి ధైర్యంగా ప్రతిజ్ఞ చేస్తున్నారంటే ఆ సమయంలో బాప్‌దాదాకి కూడా పిల్లలు దిల్‌కుష్ మిఠాయి తినిపించేస్తున్నారు, బాబా కూడా తినేస్తున్నారు. కానీ ప్రతిజ్ఞ అంటే పురుషార్థంలో ఎక్కువలో ఎక్కువ లాభం పొందాలి. ఒకవేళ లాభం ఏమి లేకపోతే ఆ ప్రతిజ్ఞ సమర్థంగా లేనట్లే. కనుక ప్రతిజ్ఞ చేయండి, అయినప్పటికీ దిల్‌కుష్ మిఠాయి తినిపిస్తున్నారు కదా! వెనువెంట తీవ్రపురుషార్థం యొక్క సంలగ్నతను అగ్ని రూపంలోకి తీసుకురండి. జ్వాలాముఖీ అవ్వండి. సమయప్రమాణంగా మనస్సు యొక్క, సంబంధసంపర్కాల యొక్క మిగిలిపోయిన కర్మలఖాతాను జ్వాలా రూపంతో భస్మం చేసుకోండి. సంలగ్నత ఉంది, దీనిలో బాప్‌దాదా కూడా పాస్ చేస్తున్నారు కానీ ఇప్పుడు సంలగ్నతను అగ్ని రూపంలో తీసుకురండి.

విశ్వంలో ఒకవైపు భ్రష్టాచారం, అత్యాచారం యొక్క అగ్ని ఉంటుంది, రెండవవైపు పిల్లలైన మీ యొక్క శక్తిశాలి యోగం అంటే సంలగ్నత యొక్క అగ్ని జ్వాలారూపంలో ఉండ టం అవసరం. ఈ జ్వాలారూపం ఈ భ్రష్టాచారి, అత్యాచారం యొక్క అగ్నిని సమాప్తి చేస్తుంది మరియు సర్వ ఆత్మలకు సహయోగం ఇస్తుంది. మీ యొక్క సంలగ్నత జ్వాలా రూపంగా ఉండాలి అంటే యోగం శక్తిశాలిగా ఉండాలి అప్పుడు ఆ స్మృతి అగ్ని ఆ అగ్నిని సమాప్తి చేస్తుంది. మరియు రెండవవైపు ఆత్మలకు పరమాత్మ సందేశం యొక్క శీతల స్వరూపాన్ని అనుభవం చేయిస్తుంది. బేహద్‌వైరాగ్యవృత్తిని ప్రజ్వలితం చేస్తుంది. ఒకవైపు భస్మం చేస్తుంది, రెండవ వైపు శీతలం కూడా చేస్తుంది. బేహద్‌వైరాగ్యవృత్తి యొక్క అలను వ్యాపింపచేస్తుంది. నాకు యోగం అయితే ఉంది, బాబా తప్ప ఇంకెవ్వరు లేరు అని పిల్లలు అంటారు, చాలా మంచిది కానీ **సమయం అనుసారంగా ఇప్పుడు జ్వాలారూపంగా అవ్వండి.** స్మృతిచిహ్నంలో ఏదైతే శక్తుల యొక్క శక్తిరూపం, మహాశక్తిరూపం. సర్వశస్త్రధారి రూపాన్ని చూపించారో ఆ మహాశక్తి రూపాన్ని ఇప్పుడు ప్రత్యక్షం చేయండి. పాండవులైనా, శక్తులైనా అందరూ సాగరం నుండి వెలువడిన జ్ఞాన నదులు, సాగరులు కాదు, నదులు, జ్ఞాన గంగలు. కనుక జ్ఞాన గంగలూ! ఇప్పుడు ఆత్మలకు మీ జ్ఞానం యొక్క శీతలత ద్వారా పాపాల అగ్ని నుండి ముక్తుల్ని చేయండి. వర్తమాన సమయంలో బ్రాహ్మణుల యొక్క కార్యం ఇదే.

పిల్లలందరు అడుగుతున్నారు - ఈ సంవత్సరం ఏమి సేవ చేయాలి? అని. కనుక బాప్‌దాదా మొదటి సేవ ఇదే చెప్తున్నారు - ఇప్పుడు సమయం అనుసరించి పిల్లలందరు

Created by Universal Document Converter

వానప్రస్థస్థితిలో ఉన్నారు, వానప్రస్థీయులు తమ సమయాన్ని, సాధనాలను అన్నీ పిల్లలకు ఇచ్చేసి స్వయం వానప్రస్థీ అయిపోతారు. కనుక మీరందరు కూడా మీ సమయం యొక్క ఖజానాను, శ్రేష్ఠసంకల్పాల ఖజానాను ఇప్పుడు ఇతరుల కొరకు ఉపయోగించండి. మీ కొరకు సమయం, సంకల్పం తక్కువ ఉపయోగించండి. ఇతరుల పట్ల ఉపయోగించడం ద్వారా స్వయం కూడా ఆ సేవ యొక్క ప్రత్యక్షఫలాన్ని తినడానికి నిమిత్తం అవుతారు. మనసా సేవ, వాచా సేవ మరియు అన్నింటికంటే ఎక్కువగా బ్రాహ్మణ ఆత్మలైనా, ఇతరులు ఎవరైనా కానీ సంబంధ, సంపర్కంలోకి వస్తారో వారికి మాస్టర్ దాత అయ్యి ఏదోకటి ఇస్తూ వెళ్ళండి. నిస్వార్ధంగా అయ్యి సంతోషం ఇవ్వండి, శాంతి ఇవ్వండి, ఆనందం యొక్క అనుభూతి చేయించండి, ప్రేమ యొక్క అనుభూతి చేయించండి. ఇవ్వండి, ఇవ్వటం అంటే స్వతహాగానే తీసుకోవడం, ఎవరు, ఏ రూపంలో, ఏ సమయంలో సంబంధ, సంపర్కంలోకి వచ్చినా ఏదోకటి తీసుకుని వెళ్ళాలి. మాస్టర్ దాత అయిన మీ దగ్గరికి వచ్చినవారు ఖాళీగా వెళ్ళకూడదు. బ్రహ్మాబాబాని చూసారు కదా - నడుస్తూ, తిరుగుతూ కూడా ఏ బిడ్డ ఎదురుగా వచ్చినా ఏదోక అనుభూతి లేకుండా ఖాళీగా వెళ్ళలేదు. కనుక పరిశీలించుకోండి -ఎవరు వచ్చినా, కలిసినా వారికి ఏదైనా ఇచ్చానా లేక ఖాళీగా వెళ్ళిపోయారా? ఖజానాతో నిండుగా ఉన్నవారు ఇవ్వకుండా ఉండలేరు. తరగని, అఖండ దాత అవ్వండి. ఎవరూ అడగవలసిన అవసరం లేదు. మీరు అడిగితే ఇస్తాను అని దాత అనరు. తరగని మహాదాని, మహాదాతలు స్వయమే ఇస్తారు. కనుక ఈ సంవత్సరం మొదట మహాదాతగా అయ్యే ఈ సేవ చేయండి. దాత ద్వారా లభించినది మీరు ఇస్తున్నారు. బ్రాహ్మణులు ఎవరూ బికారి కాదు కానీ సహయోగి అవ్వాలి. బ్రాహ్మణాత్మలు పరస్పరం దానం ఇవ్వకూడదు, సహయోగం ఇవ్వాలి. ఇది మొదటి నెంబర్ సేవ మరియు వెనువెంట బాప్‌దాదా విదేశీ పిల్లల యొక్క శుభవార్త విన్నారు. బాప్‌దాదా ఏమి చూశారంటే ఈ సృష్టిలో ధ్వనిని వ్యాపింపచేయడానికి నిమిత్తులు వారికి బాప్‌దాదా మైక్ అనే పేరు పెట్టారో, విదేశీ పిల్లలు పరస్పరం కలిసి ఈ కార్యం చేసారు మరియు ప్లాన్ తయారుచేసారంటే ప్రత్యక్షంలోకి కూడా రావలసిందే. కానీ భారతదేశంలో 13 జోన్‌లు ఉన్నాయి. ప్రతి ఒక జోన్ నుండి తక్కువలో తక్కువ ఒక విశేష నిమిత్త సేవాధారి తయారవ్వాలి. వారిని మైక్ అనండి లేదా ఏమైనా అనండి కానీ ధ్వని వ్యాపింపచేయడానికి ఎవరొకరిని నిమిత్తం చేయండి. బాప్‌దాదా చెప్పింది తక్కువలో తక్కువ కానీ ఒకవేళ పెద్ద, పెద్ద దేశాలలో ఈవిధంగా నిమిత్తంగా అవ్వాలి, కేవలం జోన్‌వారు కాకుండా పెద్ద, పెద్ద దేశాలలో కూడా ఈవిధమైన వారిని తయారు చేసి ప్రోగ్రామ్ చేయండి. బాప్‌దాదా విదేశీ పిల్లలకు మనస్సులోనే శుభాకాంక్షలు ఇచ్చారు, ఇప్పుడు నోటితో కూడా చెప్తున్నారు - ప్లాన్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే ముందు బాప్‌దాదా ఎదురుగా తీసుకువచ్చారు. బాప్‌దాదాకి తెలుసు, భారతదేశంలో అయితే ఇంకా సహజం. కానీ ఇప్పుడు క్వాలిటీ సేవ చేసి సహయోగులను సమీపంగా తీసుకురండి. చాలామంది సహయోగులు ఉన్నారు కానీ వారిని సంఘటనలోకి మరింత సమీపంగా తీసుకురండి.

వెనువెంట బాప్‌దాదాకి ఒక సంకల్పం ఉంది - ప్రతి ఒక్క పెద్ద పట్టణాలలో స్థానాలు చాలా ఎక్కువ ఉంటాయి కనుక ప్రతి ఒక సెంటర్ వారు మీ స్థానం నుండి ఇలా విశేషమైనవారిని తయారుచేయడం అవసరం ఎందుకంటే సమయం సమీపంగా వస్తూ ఉంది మరియు అంతిమ సమయంలో మీరందరు మీకు మీరు మీ పరిచయం ఇవ్వక్కర్లేదు, మీ వైపు నుండి వారు పరిచయం

Created by Universal Document Converter

ఇవ్వాలి, వారు స్పీకర్ అవ్వాలి మరియు మీరు సర్చ్‌లైట్ అవ్వాలి. ప్రతి ఒక్కరు మీ ప్రాంతం నుండి ఇటువంటి మైక్‌ని తీసుకురావాలి. ప్రతి ఒక్క ప్రాంతంలో ఏదోక విశేష వ్యాపారదారి లేదా భిన్న, భిన్న వర్గాలలో ఎవరైతే ముఖ్యులు ఉంటారో వారిని మీ, మీ సెంటర్స్‌లో మీ ప్రాంతంలోని విశేష ఆత్మలను తయారుచేయండి. ఈ జ్ఞానం ఏమిటి అనేది వారు చెప్పాలి. మీరు ఇప్పుడు అంతిమసమయంలో సాక్షాత్కారమూర్తి, ఫరిస్తా అయ్యి దృష్టినివ్వండి మరియు వారు స్పీకర్ అవ్వాలి. స్పీకర్ అవ్వటం అందరూ నేర్చేసుకున్నారు. చిన్న, చిన్న టీచర్స్ కూడా చాలా మంచిగా స్పీచ్ ఇస్తున్నారు. ఇప్పుడు స్పీకర్‌గా ఇతరులను తయారుచేయండి. మీ యొక్క దృష్టి లేక రెండు మాటలు అందరికీ ఎలాంటి అనుభూతి చేయించాలంటే చాలా సమయం ఉపన్యాసం చెప్పినట్లుగా అనిపించాలి. ఇలాంటి సమయం రావలసిందే.

ఇప్పుడు సమయం కూడా తీవ్రవేగంతో వెళ్తుంది, కానీ సమయం ఇలా తీవ్రంగా వెళ్ళిపోతూ, వెళ్ళిపోతూ మాటిమాటికి వెనక్కి తిరిగి మిమ్మల్ని చూస్తుంది - నా యజమాని తీవ్ర వేగంతో వస్తున్నారా లేక నేను తీవ్రంగా వెళ్తున్నానా? అని. యజమానులు అయితే మీరు కదా! కనుక మిమ్మల్ని మాటిమాటికీ చూస్తుంది - తీవ్రంగా వస్తున్నారా అని. అందువలన ఈ సంవత్సరం క్వాలిటీ సేవపై విశేషధ్యాస పెట్టండి. మీ సెంటర్‌లో ఏయే వర్గం నుండి ఎంత విశేష సేవ జరిగింది అని ప్రతి ఒక్క సెంటర్ నుండి ఫలితం రావాలి. సంఖ్య అయితే స్వతహాగానే పెరుగుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా చూడండి - ఈ హాల్ కూడా చిన్నది అయిపోయింది కదా! సంఖ్య అయితే పెరగవలసిందే, ఇప్పుడు ఈవిధమైన ప్రత్యక్ష గ్రూప్‌ని తయారుచేయండి. వెనువెంట బ్రాహ్మణ ఆత్మలను మరింత సమీపంగా తీసుకురావడానికి ప్రతి చోట లేదా మధువనంలో నలువైపుల జ్వాలా స్వరూపం యొక్క వాయుమండలాన్ని తయారు చేసేటందుకు భట్టీ పెట్టండి. సంఘటనలో పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుని జ్వాలాస్వరూపాన్ని అనుభవం చేయించండి మరియు ముందుకి తీసుకువెళ్ళండి. ఎప్పుడైతే ఈ సేవలో నిమగ్నం అయిపోతారో అప్పుడు చిన్న, చిన్న విషయాలు ఏవైతే ఉన్నాయో, వాటిలో సమయం ఉపయోగించడం, శ్రమ చేయడం, బలహీనం అవ్వడం ఇవన్నీ జ్వాలాముఖీ ఉన్నతస్థితి ముందు ఒక బొమ్మలాట వలె అనుభవం అవుతుంది. స్వతహాగానే సహజంగానే రక్షించబడతారు. బాప్‌దాదా చెప్పారు కదా - మాస్టర్ సర్వశక్తివాన్ పిల్లలు కానీ చిన్న చిన్న విషయాలలో శ్రమ పడటం చూసి బాప్‌దాదాకి చాలా దయ అనిపిస్తుంది. జ్వాలారూపీ స్థితిపై ప్రేమ తక్కువగా ఉన్నప్పుడు శ్రమ అనిపిస్తుంది. కనుక ఇప్పుడు శ్రమ నుండి ముక్తులవ్వండి. సోమరిగా కాకూడదు కానీ శ్రమ నుండి ముక్తులవ్వాలి. శ్రమ చేయవద్దు అన్నారు కదా అని విశ్రాంతిగా నిద్రపోవచ్చు అని అనుకోకండి. ప్రేమతో శ్రమని తొలగించుకోండి కానీ సోమరితనంతో కాదు. ఏమి చేయాలో అర్థమైందా!

ఇప్పుడు బాప్‌దాదా అయితే రావలసిందే. ఇక ముందు ఏమి అవుతుంది? అని అడుగుతున్నారు. బాప్‌దాదా వస్తారా లేక రారా? అని. కాదు అని బాప్‌దాదా అయితే అనరు, అలాగే, అలాగే అంటారు. పిల్లలు బాబా అనగానే బాబా హాజరు అయిపోతారు. కనుక ఏమి చేయాలో, ఏమి చేయకూడదో అర్థమైందా! ప్రేమతో శ్రమని తొలగించుకోండి. ఇప్పుడు శ్రమ నుండి ముక్తి అయ్యే సంవత్సరం జరుపుకోండి, ప్రేమతో కానీ సోమరితనంతో కాదు. సోమరితనంతో కాదు అనేది పక్కాగా గుర్తు పెట్టుకోండి.

Created by Universal Document Converter

మంచిది, అందరి సంకల్పం పూర్తి అయ్యిందా! ఏమైనా మిగిలి పోయాయా? జానకీ దాదీతో - ఏదైనా మిగిలిందా అని అడుగుతున్నారు, దాదీ నవ్వుకుంటున్నారు. ఆట పూర్తి అయిపోయిందా? ఆపరేషన్ కూడా ఏమిటి? ఆటలో ఆట. ఆట బావుంది కదా! విశేష టీచర్స్ అందరూ కూడా కూర్చున్నారు. ఒకేసారి రెండు పనులు చేశారు, టీచర్స్ చాలా తెలివైనవారు (మీటింగ్ మరియు బాబా కలయిక రెండూ అయ్యాయి) మంచిది. అనేక కల్పాలు అయితే వచ్చారు కానీ ఈ కల్పంలో మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి. ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా వారందరికీ బాప్‌దాదా విశేషంగా స్నేహదృష్టి నిస్తున్నారు మరియు కోటానుకోట్ల శుభాకాంక్షలు కూడా చెప్తున్నారు. చాలా మంచి సమయానికి వచ్చారు. ఇప్పుడు ఇంతమంది వచ్చారు, ఇక ముందు అయితే ఇంత కూడా లభించదు. కూర్చోవడానికి స్థలం దొరకటం కూడా కష్టమైపోతుంది. అందువలన ఇప్పుడు వచ్చి చాలా మంచి పని చేశారు. శుభాకాంక్షలు. మంచిది, అందరికీ వేడిగా అనిపిస్తుంది. (అందరి దగ్గర రంగురంగుల విసనక్రలు చేతిలో ఉన్నాయి) భక్తిలోని యాత్రల కంటే చాలా సుఖంగా కూర్చున్నారు కదా, మట్టిలో అయితే కూర్చోలేదు కదా, జంపఖానా లేదా దుప్పటిపైనే కూర్చుంటున్నారు.

(వ్యాయామం) సెకనులో బిందుస్వరూపం అయ్యి మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేసే అభ్యాసం మాటిమాటికి చేయండి. స్టాప్ అనగానే సెకనులో వ్యర్ధ దేహాభిమానం నుండి మనస్సు, బుద్ధి అతీతమైపోయి ఏకాగ్రం అవ్వాలి. ఈవిధమైన కంట్రోలింగ్ పవర్ రోజంతటిలో ఉపయో గించి చూడండి. కంట్రోల్ అవ్వమని ఆర్డర్ ఇచ్చిన తర్వాత 2 నిమిషాల తర్వాత, 5 నిమిషాల తర్వాత కంట్రోల్ అవ్వకూడదు. అందువలన మధ్యమధ్యలో కంట్రోలింగ్ పవర్‌ను ఉపయోగించి చూడండి. సెకనులో వస్తుందా, నిమిషంలో వస్తుందా, నిమిషం కంటే ఎక్కువ పడుతుందా... ఇవన్నీ పరిశీలించుకుంటూ వెళ్ళండి.

ఇప్పుడు అందరు మూడునెలల చార్ట్‌ని మరింత పక్కా చేసుకోండి. సర్టిఫికెట్ తీసుకోవాలి. మొదట స్వయానికి స్వయం సర్టిఫికెట్ ఇచ్చుకోవాలి ఆ తర్వాత బాప్‌దాదా ఇస్తారు. మంచిది.

**నలువైపుల ఉన్న పరమాత్మ పాలనకు అధికారి ఆత్మలకు, పరమాత్మ చదువు యొక్క అధికారి శ్రేష్ఠ ఆత్మలకు, పరమాత్మ ప్రాప్తులతో సంపన్నమైన ఆత్మలకు, సదా బిందువు యొక్క విధి ద్వారా తీవ్రపురుషార్థం చేసే ఆత్మలకు, సదా శ్రమ నుండి ముక్తి అయ్యి ప్రేమలో ఇమిడి ఉండే పిల్లలకు, జ్వాలారూప విశేష ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సమయం యొక్క పిలుపు – దాతగా అవ్వండి ..... 23–10–99

ఈరోజు సర్వ శ్రేష్ఠ భాగ్యవిధాత, సర్వశక్తుల దాత బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరినీ చూసి హర్షిస్తున్నారు. మధువనంలో సన్ముఖంగా ఉన్నా, దేశ, విదేశాలలో స్మృతిలో వింటున్నా, చూస్తున్నా, ఎక్కడ కూర్చున్నా కానీ మనస్సుతో సన్ముఖంగా ఉన్నారు. ఆ పిల్లలందరినీ చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీరందరు కూడా సంతోషిస్తున్నారు కదా! పిల్లలు కూడా సంతోషం, బాప్‌దాదా కూడా సంతోషం. మనస్సు యొక్క సదా సత్యమైన ఈ సంతోషమే ప్రపంచం యొక్క దు:ఖాలన్నింటినీ  దూరం చేస్తుంది. మనస్సు యొక్క ఈ సంతోషం ఆత్మలకు బాబా యొక్క అనుభూతిని చేయిస్తుంది; ఎందుకంటే బాబా కూడా సర్వ ఆత్మలకు సదా సేవాధారి మరియు పిల్లలైన మీరందరు కూడా బాబాతో పాటు సేవలో సహయోగులు. సహయోగులు కదా! బాబా యొక్క సహయోగులు మరియు విశ్వంలోని దు:ఖాలను పరివర్తన చేసి సదా సంతోషంగా ఉండే సాధనం చెప్పే సేవలో సదా ఉపస్థితులై ఉంటున్నారు! సదా సేవాధారులు. కేవలం 4 గంటలు లేదా 6 గంటలు సేవ చేసేవారు కాదు. ప్రతి సెకను సేవా వేదికపై పాత్ర అభినయించే పరమాత్మ సహయోగులు, స్మృతి ఎలా అయితే నిరంతరం ఉంటు ందో అదేవిధంగా సేవ కూడా నిరంతరం ఉండాలి. మిమ్మల్ని మీరు నిరంతర సేవాధారిగా అనుభవం చేసుకుంటున్నారా? లేక 8 గంటలు, 10 గంటల సేవాధారులా? ఈ బ్రాహ్మణ జన్మయే స్మృతి మరియు సేవ కోసం. ఇంకేమైనా చేయాలా ఏమిటి? ఇదే కదా! ప్రతి శ్వాస, ప్రతి సెకను స్మృతి మరియు సేవ వెనువెంట ఉండాలా లేక స్మృతి యొక్క గంటలు వేరుగా, సేవ యొక్క గంటలు వేరుగా ఉంటాయా? కాదు కదా! మంచిది, సమానత ఉందా? ఒకవేళ 100% సేవ ఉంటే 100% స్మృతి ఉందా? రెండింటి సమానత ఉందా? తేడా ఉంటుంది కదా? కర్మయోగి అంటే కర్మ మరియు యోగం, సేవ మరియు స్మృతి యొక్క సమానత ఉండాలి అని అర్థం. ఒక సమయంలో స్మృతి ఎక్కువగా, సేవ తక్కువగా ఇలా ఉండకూడదు. లేక సేవ ఎక్కువగా, స్మృతి తక్కువగా ఉండకూడదు. వేదికపై ఉన్నంతసేపు ఆత్మ మరియు శరీరం వెనువెంటే ఉంటాయి కదా, వేరవ్వగలవా? అలాగే స్మృతి మరియు సేవ వెనువెంట ఉండాలి. స్మృతి అంటే బాబా సమానంగా, స్వయం యొక్క స్వమానం కూడా స్మృతి ఉండాలి. బాబా స్మృతి ఉన్నప్పుడు స్వమానం యొక్క స్మృతి కూడా స్వతహాగానే ంటుంది. ఒకవేళ స్వమానంలో ఉండకపోతే స్మృతి కూడా శక్తిశాలిగా ఉండదు.

స్వమానం అంటే బాబా సమానం. సంపూర్ణ స్వమానం – బాబా సమానంగా అవ్వడం. ఇలా స్మృతిలో ఉండే పిల్లలు సదా దాతగానే ఉంటారు కానీ తీసుకునేవారిగా ఉండరు. దేవత అనగా ఇచ్చేవారు. కనుక ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క దాత స్థితిని పరిశీలిస్తున్నారు – దాత యొక్క పిల్లలు ఎంత వరకు దాతగా అయ్యారు? అని. బాబా ఎప్పుడూ కూడా తీసుకోవాలనే సంకల్పం చేయరు, ఇచ్చేటటువంటి సంకల్పమే చేస్తారు. పాతవి అన్నీ ఇచ్చేయండి అని అడిగినా కానీ వాటికి బదులు కొత్తవి ఇస్తారు. బాబా తీసుకోవడం అంటే ఇవ్వడం. కనుక వర్తమాన సమయంలో బాప్‌దాదాకి పిల్లల యొక్క ఒక టాఫిక్ (విషయం) చాలా మంచిగా అనిపించింది. అది ఏ టాఫిక్? విదేశీయుల టాఫిక్ అది, ఏమిటి? (సమయం యొక్క పిలుపు) బాప్‌దాదా చూస్తున్నారు – పిల్లల కోసం సమయం యొక్క పిలుపు ఏమిటి? అని. మీరయితే విశ్వం కోసం,

Created by Universal Document Converter

సేవ కోసం సమయం యొక్క పిలుపు ఏమిటి అని చూస్తున్నారు. బాప్‌దాదా సేవలో సహయోగియే కానీ పిల్లల కోసం సమయం యొక్క పిలుపు ఏమిటి? అని చూస్తున్నారు. సమయం యొక్క పిలుపు ఏమిటి? అని మీరు కూడా ఆలోచిస్తున్నారు కదా! మీ కోసం ఆలోచించుకోండి. సేవ కోసం అయితే ఉపన్యాసం చెప్తున్నారు, చెప్తున్నారు కదా! కానీ మా కోసం సమయం యొక్క పిలుపు ఏమిటి? అని మిమ్మల్ని మీరు అడగండి. వర్తమాన సమయం యొక్క పిలుపు ఏమిటి? బాప్‌దాదా చూస్తున్నారు - ఇప్పుడు సమయం అనుసరించి, ప్రతి సమయం, ప్రతి బిడ్డకి దాత స్థితి యొక్క స్మృతి ఇంకా పెరగాలి. స్వ ఉన్నతి పట్ల దాత స్థితి, సర్వుల పట్ల స్నేహం ప్రత్యక్ష రూపంలో కనిపించాలి. ఎవరు ఎలా ఉన్నా కానీ, ఏమైనా కానీ నేను ఇవ్వాలి అని అనుకోవాలి. దాతలు సదా బేహద్ వైరాగ్యవృత్తి కలిగి ఉంటారు, హద్దు ఉండదు మరియు సంపన్నంగా, నిండుగా ఉంటారు. దాతలు సదా మాస్టర్ క్షమాసాగరులుగా ఉంటారు. దీని కారణంగా హద్దులోని తమ సంస్కారాలు లేదా ఇతరుల సంస్కారాలు ప్రత్యక్షం అవ్వవు, గుప్తమైపోతాయి. ఎవరు ఇచ్చినా, ఇవ్వకపోయినా నేను ఇవ్వాలి, నేను దాతగా అవ్వాలి అని స్మృతి ఉంచుకోవాలి. ఏ సంస్కారానికి పరవశం అయిన ఆత్మకి అయినా నేను సహయోగం ఇవ్వాలి. ఎవరి యొక్క హద్దుసంస్కారం మిమ్మల్ని ప్రభావితం చేయకూడదు. ఎవరు గౌరవం ఇచ్చినా, ఇవ్వకపోయినా నేను ఇవ్వాలి. ఈవిధమైన దాత స్థితి ఇప్పుడు ప్రత్యక్షమవ్వాలి. మనస్సులో భావన అయితే ఉంది కానీ, కానీ.... అనే మాట రాకూడదు. నేను చేయవలసిందే. ఎవరైనా ఆవిధమైన నడవడిక నడుస్తున్నా, మాటలు మాట్లాడుతున్నా, ఒకవేళ అవి మీకు పనికిరాకపోతే, మంచిగా అనిపించకపోతే వాటిని తీసుకోకండి. చెడు వస్తువు తీసుకుంటారా? మనస్సులో ధారణ చేయడం అంటే తీసుకోవడం, బుద్ధి వరకు కూడా తీసుకోకూడదు. బుద్ధి వరకు కూడా రాకూడదు. అది చెడు విషయం, మంచి విషయం కానప్పుడు దానిని మనస్సు, బుద్ధి వరకు తీసుకురాకండి లేదా ధారణ చేయకండి. తీసుకోవడానికి బదులు దాత అయ్యి శుభ భావన, శుభ కామన ఇవ్వండి. తీసుకోకండి, ఎందుకంటే ఇప్పుడు సమయం అనుసరించి మనస్సు, బుద్ధి ఖాళీగా లేకపోతే నిరంతర సేవాధారిగా కాలేరు. మనస్సు, బుద్ధి ఇతర విషయాలలో బిజీ అయిపోతే ఇక సేవ ఏమి చేస్తారు? మరలా లౌకికంలో కొందరు 8 గంటలు, 10 గంటలు పని చేస్తారు ఇక్కడ కూడా ఈవిధంగా అయిపోతుంది. 8 గంటలు లేదా 6 గంటల సేవాధారి అవుతారు కానీ నిరంతర సేవాధారిగా కాలేరు. మనసాసేవ చేయండి, వాచా సేవ చేయండి, కర్మ అనగా సంబంధ, సంపర్కాల ద్వారా చేయండి కానీ ప్రతి సెకను దాత అంటే సేవాధారి అవ్వండి. బుద్ధిని ఖాళీగా ఉంచుకోవడం ద్వారా బాబా యొక్క సేవలో సహయోగిగా కాగలరు. మనస్సుని సదా స్వచ్ఛంగా ఉంచుకోవడం ద్వారా నిరంతరం బాబా సేవకి సహయోగిగా కాగలరు. మీ అందరి ప్రతిజ్ఞ ఏమిటి? వెంట ఉంటాము, వెంటే వెళ్తాము అని. ప్రతిజ్ఞ చేసారు కదా? లేక నీవు ముందు వెళ్ళు, మేము వెనుక వస్తాము అని అన్నారా? లేదు కదా! వెంట ఉండే ప్రతిజ్ఞ చేసారు కదా? బాబా సేవ లేకుండా ఉంటారా? స్మృతి లేకుండా కూడా ఉండరు. బాబా స్మృతిలో ఎంత ఉంటారో అంత మీరు శ్రమతో చేస్తున్నారు. చేస్తున్నారు కానీ శ్రమతో, ధ్యాసతో చేస్తున్నారు. బాబాకి ఉన్నది ఇంకేమిటి? పరమాత్మకి ఉన్నవారు ఆత్మలే. ఆత్మలు నెంబరువారీ అయినా కానీ బాబా, పిల్లల స్మృతి లేకుండా ఉండ లేరు. బాబా తన పిల్లల స్మృతి లేకుండా ఉండగలరా? మీరు ఉండగలరా? అప్పుడప్పుడు ఉంటున్నారా

Created by Universal Document Converter

అయిపోతున్నారు. ఏమి విన్నారు? సమయం యొక్క పిలుపు - దాత అవ్వండి. ఇది చాలా అవసరం. విశ్వంలోని ఆత్మలందరి పిలుపు ఏమిటంటే - ఓ మా ఇష్ట దేవతలూ! ఇష్టమైనవారు కదా! ఏదోక రూపంలో సర్వాత్మలకి ఇష్టమైనవారు. ఇప్పుడు సర్వాత్మల పిలుపు - ఓ ఇష్టదేవీ, దేవతలూ! పరివర్తన చేయండి అని. ఈ పిలుపు వినిపిస్తుందా? పాండవులకు ఈ పిలుపు వినిపిస్తుందా? విని ఏమి చేస్తున్నారు? వినబడుతున్నప్పుడు ముక్తినిస్తున్నారా లేక చేద్దామని ఆలోచిస్తున్నారా? పిలుపు వినిపిస్తుందా? సమయం యొక్క పిలుపు వినిపిస్తున్నారు మరియు ఆత్మల పిలుపు కేవలం విని ఊరుకుంటున్నారా? కనుక ఇష్టదేవీ దేవతలూ! ఇప్పుడు మీ దాతస్థితి యొక్క రూపాన్ని ప్రత్యక్షం చేయండి. అందరికీ ఇవ్వాలి, ఏ ఆత్మ వంచితం కాకూడదు. లేకపోతే నిందలమాలలు పడతాయి. నిందిస్తారు కదా! కనుక నిందల మాలను ధరించే ఇష్టదేవతాలా లేక పూలమాల ధరించే ఇష్టదేవతలా? ఎవరు? పూజ్యులు కదా? మేము వెనుక వచ్చినవాళ్ళం అని అనుకోకండి. పెద్ద, పెద్ద వారు దాతగా అవుతారు కానీ మేము ఎక్కడ అవుతాము అనుకోకండి. అందరూ దాతగా అవ్వాలి.

ఎవరైతే మొదటిసారిగా మధువనం వచ్చారో వారు చేతులు ఎత్తండి! మంచిది - ఎవరైతే మొదటిసారి వచ్చారో వారు దాతగా కాగలరా లేక రెండు, మూడు సంవత్సరాలలో అవుతారా? ఒక సంవత్సరం వారు దాత కాగలరా? (కాగలం) చాలా మంచి తెలివైనవారు. బాప్‌దాదా ధైర్యానికి చాలా సంతోషిస్తున్నారు. ఒక నెల వారైనా, ఒక సంవత్సరం లేదా ఆరు నెలల వారు అయినా కానీ బాప్‌దాదాకి తెలుసు, ఒక నెల అయినా కానీ స్వయాన్ని బ్రహ్మాకుమారి లేదా బ్రహ్మాకుమారుడు అని పిలిపించుకుంటారు కదా! కనుక బ్రహ్మాకుమారి, బ్రహ్మాకుమారులు అంటే బ్రహ్మాబాబా యొక్క వారసత్వానికి అధికారిగా అయిపోయారు. బ్రహ్మని తండ్రిగా అంగీకరించిన తర్వాతే కుమారి, కుమారులుగా అయ్యారు కదా? కనుక బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీలు, బ్రహ్మాబాబా మరియు శివబాబా యొక్క వారసత్వానికి అధికారిగా అయ్యారు కదా! లేక ఒక నెల వారికి వారసత్వం లభించదా? వచ్చి ఒక నెల అయిన వారికి వారసత్వం లభిస్తుందా? వారసత్వం లభించినప్పుడు ఇవ్వడానికి దాత అవుతారు కదా! ఏదయితే లభించిందో దానిని ఇవ్వడం ప్రారంభించాలి కదా! తండ్రిగా భావించి సంబంధం జోడిస్తే ఒకరోజులో కూడా వారసత్వం తీసుకోవచ్చు. బావుంది, ఏదో శక్తి ఉంది, అర్ధమవుతుంది.... కేవలం ఇలా అనటం కాదు. వారసత్వానికి అధికారి అయిన పిల్లలు అర్ధంచేసుకునేవారిగా మరియు చూసేవారిగా ఉండరు. ఒక్క రోజులో కూడా మనస్సుతో తండ్రి అని అంగీకరిస్తే వారసత్వానికి అధికారిగా కాగలరు. మీరందరు అధికారులే కదా! మీరందరు బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులే కదా లేక అవుతున్నారా? అయిపోయారా లేక అవ్వడానికి వచ్చారా? ఎవరూ మిమ్మల్ని మార్చలేరు కదా? బ్రహ్మాకుమారీ, కుమారులకు బదులు కేవలం కుమారీ, కుమారులుగా అవ్వండి అంటే కాలేరా? బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులుగా అవ్వడంలో ఎంత లాభం ఉంది? ఒక జన్మకి కాదు, అనేక జన్మలకి లాభం ఉంది.సగం జన్మ లేదా పావు జన్మ పురుషార్ధం చేస్తున్నారు, ప్రాప్తి అనేక జన్మలకు పొందుతున్నారు. లాభమే లాభం కదా!

బాప్‌దాదా సమయం అనుసరించి వర్తమాన సమయంలో విశేషంగా ఒక విషయంపై ధ్యాస ఇప్పిస్తున్నారు; ఎందుకంటే బాప్‌దాదా పిల్లల యొక్క ఫలితం చూస్తూ ఉంటారు కదా!

Created by Universal Document Converter

కనుక ఫలితంలో ఏమి చూసారంటే ధైర్యం చాలా బావుంది, లక్ష్యం కూడా చాలా మంచిగా ఉంది కానీ లక్ష్యం అనుసరించి లక్ష్యం మరియు లక్షణాలలో ఇప్పటివరకు తేడా ఉంది. లక్ష్యం అందరికీ నెంబర్‌వన్ అవ్వాలి అని ఉంది. బాప్‌దాదా ఎవరినైనా కానీ మీ లక్ష్యం 21 జన్మల భాగ్యం పొందాలనా, సూర్యవంశీగా అవ్వాలనా లేక చంద్రవంశీ అవ్వాలనా? అని అడిగితే అందరు దేనిలో చేతులు ఎత్తుతారు? సూర్యవంశంలోనే ఎత్తుతారు కదా! చంద్రవంశీ అవ్వాలనుకున్నవారు ఎవరైనా ఉన్నారా? ఎవరైనా ఇలా అనుకునేవారు ఉన్నారా? వెనుక కూర్చున్నవారు ఎవరైనా ఉన్నారా? రాముడుగా అయ్యేవారు ఎవరైనా ఉన్నారా? ఎవరూ లేరా! ఒకరైనా అవ్వండి. ఎవరొకరు రామునిగా అవ్వాలి కదా! (ఒకరు చేయి ఎత్తారు) మంచిది, లేకపోతే రాముడి సీట్ ఖాళీగా ఉండి పోతుంది. కనుక లక్ష్యం అందరికీ మంచిగా ఉంది. లక్ష్యం మరియు లక్షణాలలో సమానతపై ధ్యాస పెట్టడం చాలా అవసరం. దీనికి కారణం ఏమిటి? ఈరోజు చెప్పాను కదా - అప్పుడప్పుడు తీసుకునేవారిగా అయిపోతున్నారు. ఇది అవ్వాలి, వీరు చేయాలి, వీరు సహాయం చేయాలి, వీరు మారితే నేను మారతాను, ఈ విషయం సరయితే నేను సరిగా అవుతాను... ఇలా అనటం అంటే తీసుకునేవారిగా అవ్వడం; దాత స్థితి కాదు. ఎవరు ఇచ్చినా, ఇవ్వకపోయినా బాబా అయితే అన్నీ ఇచ్చేశారు. బాబా కొందరికి తక్కువ, కొందరికి ఎక్కువ ఇచ్చారా? కోర్స్ అందరికీ ఒకటే కదా! 60 సంవత్సరాలవారైనా, ఒక నెల వారైనా అందరికీ కోర్స్ ఒకటే కదా! లేక 60 సంవత్సరాల వారికి వేరే కోర్స్, ఒక నెల వారికి వేరే కోర్స్ ఉందా? వారు కూడా అదే కోర్స్ తీసుకున్నారు, ఇప్పుడు కూడా అదే కోర్స్, అదే జ్ఞానం, అదే ప్రేమ, అవే సర్వశక్తులు, అన్నీ ఒకేవిధమైనవి. వారికి 16 శక్తులు, వీరికి 8 శక్తులు కాదు. అందరికీ ఒకేవిధమైన వారసత్వం లభిస్తుంది. బాబా అందరినీ నిండుగా చేసినప్పుడు నిండుగా ఉన్న ఆత్మ దాతగా అవుతుంది కానీ తీసుకునేవారిగా కాదు. నేను ఇవ్వాలి అనే భావన ఉంటుంది. ఎవరు ఇచ్చినా, ఇవ్వకపోయినా తీసుకునే కోరిక ఉండదు, ఇవ్వాలనే కోరికతో ఉంటారు మరియు ఎంత ఇస్తూ ఉంటారో, దాతగా అవుతారో ఖజానా అంతగా పెరుగుతూ ఉంటుంది. ఎవరికైనా మీరు స్వమానం ఇచ్చారు, ఇతరులకు ఇవ్వడం అంటే మీ స్వమానాన్ని పెంచుకోవడం. అది ఇచ్చినట్లు కాదు; ఇవ్వడం అంటే తీసుకోవడం. తీసుకోకండి, ఇస్తూ ఉండండి అదే తీసుకోవడం అయిపోతుంది. సమయం యొక్క పిలుపు ఏమిటో అర్థమైందా? దాత అవ్వండి. ఒక పదం స్మృతి ఉంచుకోవాలి. ఏ విషయం జరిగినా కానీ "దాత" అనే పదాన్ని సదా స్మృతిలో ఉంచుకోవాలి. ఇచ్ఛామాత్రం అవిద్యా అవ్వాలి. స్థూలంగా మరియు సూక్ష్మంగా కూడా తీసుకోవాలనే కోరిక ఉండకూడదు. దాత అంటే ఇచ్ఛామాత్రం అవిద్యా అని అర్థం. సంపన్నంగా ఉంటారు, తీసుకోవాలనే కోరిక కలగడానికి వారికి ఏ లోటు అనుభవం అవ్వదు. సర్వప్రాప్తి సంపన్నంగా ఉంటారు. అయితే లక్ష్యం ఏమిటి? సంపన్నంగా అవ్వాలని కదా? లేక ఎంత లభిస్తే అంత చాలా? సంపన్నంగా అవ్వడమే సంపూర్ణంగా అవ్వడం. ఈరోజు విశేషంగా డబల్ విదేశీయులకు అవకాశం లభించింది. మంచిది, మొదటి అవకాశం విదేశీయులే తీసుకున్నారు, గారాభమైన పిల్లలు కదా! అందరినీ వద్దన్నారు, విదేశీయులకు ఆహ్వానం ఇచ్చారు. బాప్‌దాదాకి కూడా పిల్లలందరు స్మృతి ఉంటారు అయినా కానీ డబల్ విదేశీ పిల్లలను చూసి, వారి ధైర్యాన్ని చూసి చాలా సంతోషిస్తున్నారు. ఇప్పుడు వర్తమాన సమయంలో ఎక్కువ అలజడిలోకి రావటంలేదు. ఇప్పుడు తేడా వచ్చింది. ఆదిలో ప్రశ్నలు ఉండేవి - ఇది భారతీయ సంస్కృతి, ఇది

Created by Universal Document Converter

విదేశీ సంస్కృతి అని ..... కానీ ఇప్పుడు అర్థం అయిపోయింది. ఇప్పుడు బ్రాహ్మణ సంస్కృతిలోకి వచ్చేశారు. భారతీయ సంస్కృతి లేదు, విదేశీ సంస్కృతి లేదు. బ్రాహ్మణ సంస్కృతిలోకి వచ్చేసారు. భారతీయ సంస్కృతి కొద్దిగా గొడవ తెస్తుంది కానీ బ్రాహ్మణ సంస్కృతి సహజం కదా! బ్రాహ్మణ సంస్కృతి ఏమిటంటే స్వమానంలో ఉండండి మరియు స్వరాజ్యాధికారి అవ్వండి. ఇదే బ్రాహ్మణుల సంస్కృతి! ఇది ఇష్టమే కదా? భారతీయ సంస్కృతి ఎలా వస్తుంది, కష్టం ఇలా ప్రశ్నలు ఏమీ లేవు కదా? సహజం అయిపోయింది కదా? మరలా అక్కడికి వెళ్ళిన తర్వాత కొద్దిగా కష్టం అని వ్రాయకూడదు. సహజం అని అయితే అనేసారు కానీ కొద్దిగా కష్టం అనిపిస్తుందా? సహజమేనా? కొద్దికొద్దిగా కష్టమా? కొంచెం కూడా కష్టం లేదా? చాలా సహజమా? ఆట అంతా పూర్తి అయిపోయింది కనుక నవ్వు వస్తుంది. ఇప్పుడు పక్కా అయిపోయారు. చిన్నతనం యొక్క ఆటలు సమాప్తి అయిపోయాయి; ఇప్పుడు అనుభవీగా అయిపోయారు. బాప్‌దాదా చూస్తున్నారు - పాతవారు ఎంతెంతగా పక్కా అవుతూ ఉంటారో అంతంతగా కొత్తగా వచ్చేవారు కూడా పక్కా అయిపోతారు. మంచిది, ఒకరినొకరు మంచిగా ముందుకి తీసుకువెళ్తున్నారు. మంచిగా శ్రమిస్తున్నారు. దాదీల దగ్గరకి పోట్లాటలు అయితే తీసుకువెళ్ళడం లేదు కదా! పోట్లాటలు, కథలు దాదీల దగ్గరకి తీసుకువెళ్తున్నారా? తగ్గిపోయాయా! తేడా వచ్చింది కదా! (జానకీదాదీతో) ఇప్పుడు మీరు అనారోగ్యంగా లేరు కదా? పోట్లాటలు, కథల ద్వారా అనారోగ్యం వస్తుంది, అవి ఇప్పుడు సమాప్తి అయిపోయినవి. మంచిది. అందరిలో అన్నింటికంటే మంచి విశేష గుణం - మనస్సు యొక్క స్వచ్ఛత, లోపల ఉంచుకోరు బయట పెట్టేస్తారు. ఏ విషయం అయినా సత్యమైన మనస్సుతో చెప్పేస్తారు. ఇలా కాదు అలా.... ఇలా తారుమారు చేయరు, ఉన్న విషయాన్ని చెప్పేస్తారు. ఈ విశేషత చాలా మంచిది. అందువలనే బాబా అంటారు - సత్యమైన మరియు స్వచ్ఛమైన హృదయానికి బాబా రాజీ అవుతారు. చేస్తాం అంటే చేస్తాం అంటారు, లేకపోతే లేదు అంటారు. చూస్తాం అని అనరు. కష్టంతో నడవరు, నడిస్తే పూర్తిగా నడుస్తారు, లేకపోతే లేదు.

బాప్‌దాదా దేశవిదేశాల యొక్క మీటింగ్ చూసారు. చాలా మీటింగ్‌లు చేసారు కదా! సమయం తీసి అందరూ ప్లాన్ తయారుచేసారు, మంచిగా శ్రమించారు మరియు మంచిగా సంఘటితం చేసారు దీనికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సంఘటన ద్వారా ఏ కార్యం అయినా సహజంగా సఫలం అవుతుంది. డబల్ విదేశీయులు మీటింగ్‌లో సంఘటనాశక్తి యొక్క ప్రత్యక్ష స్వరూపాన్ని చూపించారు. ధైర్యంతో మరియు శ్రమించి పిల్లలు తయారుచేసిన ప్లాన్స్ చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఆర్.సి.ఓ గ్రూపు వారు విశేషసేవ కోసం వచ్చారు, అలా వచ్చిన ఆర్.సి.ఓ గ్రూపు ( అయిదు ఖండాల యొక్క సేవకి నిమిత్తమైన ముఖ్య సోదరీసోదరులు) వారందరికీ బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచి, మంచి ప్లాన్స్ తయారుచేసారు. ఎక్కడ ఏవిధంగా నడవగలరో, ఎంతగా నడవగలరో అంతగా నడిపించండి. పెద్ద పట్టణాలు మరియు చిన్న పట్టణాలకు తేడా అయితే ఉంటుంది కదా! కనుక ఎంతగా ధైర్యం పెట్టుకుని, సమయం ఉపయోగించి, శ్రమించారో అంతగా వాటిని (ప్లాన్) ప్రత్యక్షంలోకి తీసుకురండి. కేవలం ఒక విషయం స్మృతి ఉంచుకోవాలి - సేవ మరియు స్వ ఉన్నతి యొక్క సమానతలో తేడా రాకూడదు. ప్లాన్ ప్రత్యక్షంలోకి వచ్చిన తర్వాత సేవలో బిజీ అయిపోయిన కారణంగా స్వ ఉన్నతిలో తేడా వచ్చింది అని అనకూడదు. రెండింటి సమానత సదా ఉంచు కోవాలి; ఎందుకు? ఇతరుల సేవ చేసి స్వయం యొక్క సేవ

Created by Universal Document Converter

లేకపోతే అది బావుండదు. రెండింటి సమానత ఉంచుకోవడమే సఫలత. అర్థమైందా! మంచిది.

ఎవరైతే ఆర్.సి.ఓ లో వచ్చారో వారు చేతులు ఎత్తండి! ఇంటర్‌నేషనల్ సర్వీస్ గ్రూప్ (అంతర్జాతీయ సేవా గ్రూప్) వారు కూడా చేతులు ఎత్తండి! మంచిది, శుభాకాంక్షలు. సమయం తీసి భట్టీలో కూడా కూర్చున్నారు, మంచిది. మధువనంలో అవకాశం కూడా మంచిది! అందరు ఒకరికొకరు కూడా కలుసుకుంటారు. అన్నివైపుల సమాచారం కూడా అందరికీ లభిస్తుంది. కనుక బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. చాలా మంచిగా చేసారు. అందరు ఎవరు ఎక్కడినుండి వచ్చారో అందరికీ బాప్‌దాదా స్నేహపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. అందరు ప్రియస్మృతుల ఉత్తరాలు చాలా పంపించారని సమాచారం అందింది. కనుక బాప్‌దాదా అయితే ఉత్తరం చేరకముందే ప్రియస్మృతులు ఇస్తున్నారు. మీరు ఉత్తరం వ్రాయాలని సంకల్పం చేస్తారు, ఆ సంకల్పం విజ్ఞాన సాధనాల ద్వారా ఉత్తరం చేరే దానికంటే వేగంగా చేరుతుంది. అన్నింటికంటే వేగంగా ఇ - మెయిల్ చేరుకుంటుంది. కనుక ఇ-మెయిల్ ఇవ్వడం ప్రారంభిస్తారు కానీ దానికంటే ముందుగానే మీ సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది. ఈ సాధనాలన్నీ సేవకు సహయోగం ఇవ్వడానికి లభించాయి. ఇది ఇ- మెయిల్, ఇది ఫలానా... అని వీటి యొక్క సమాచారం బ్రహ్మాబాబా విన్నప్పుడు ఓహో పిల్లలూ! ఓహో!! అని సంతోషిస్తున్నారు. ఇన్ని సహజ సాదనాలు సాకారంలో బ్రహ్మాబాబాకి కూడా లభించలేదు కానీ పిల్లలైన మీ దగ్గర ఉన్నాయి, అందువలన బాబా సంతోషిస్తున్నారు. వీటిని కేవలం సేవాసాధనాలుగా భావించి ఉపయోగించండి. ఈ సాధనాలన్నీ సేవ కొరకు; ఎందుకంటే విశ్వకళ్యాణం చేయాలంటే ఈ సాధనాలు కూడా సహయోగం ఇస్తాయి. సాధనాలకు వశం అవ్వకూడదు కానీ సాధనాలను సేవలో ఉపయో గించాలి. ఇది మధ్య సమయం కనుక ఈ సమయంలో సాధనాలు లభిస్తాయి. ఇన్ని సాధనాలు ఆదిలో కూడా లేవు మరియు అంతిమంలో కూడా ఉండవు. ఇవి ఇప్పటి కొరకే, సేవ పెంచడానికే. కానీ ఇవి సాధనాలు, మీరు సాధన చేసేవారు. సాధనాల వెనుక పడి సాధన తక్కువ అవ్వకూడదు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు - పిల్లల దృశ్యం కూడా చూస్తున్నారు. పని ఫటాఫట్ చేసేస్తున్నారు. బాప్‌దాదా మీ ఆఫీస్‌కి కూడా వస్తారు, ఎలా పని చేస్తున్నారో అని చూస్తారు. చాలా బిజీగా ఉంటున్నారు కదా! ఆఫీస్ మంచిగా నడుస్తుంది కదా! ఎలా అయితే ఒక సెకనులో సాధనాలను ఉపయోగిస్తున్నారో అలాగే మధ్యమధ్యలో కొంచెం సమయం సాధన కోసం కూడా తీయండి. ఒక సెకను అయినా తీయండి. ఇప్పుడు సాధనాలపై చేయి ఉంది మరలా ఇప్పుడిప్పుడే మధ్యమధ్యలో ఒక సెకను అయినా తీసి సాధనను అభ్యసించండి. సాధనాల విషయంలో ఎంత అభ్యాసం చేస్తారో అంత సహజంగా నడిపించగలరు కదా! అలాగే ఒక సెకనులో సాధన యొక్క అభ్యాసం కూడా చేయండి. రోజంతా చాలా బిజీగా ఉన్నాము, సమయం లేదు అని చెప్పకండి. బాప్‌దాదా ఈ విషయాన్ని అంగీకరించరు. ఒక గంట సాధనాలను ఉపయోగించినప్పుడు దాని మధ్యలో 5-6 సెకనులు తీయలేరా? 5 నిమిషాలు లేదా 5 సెకనులు కూడా తీయలేనంత బిజీగా ఎవరైనా ఉన్నారా? తీయగలిగితే తీయండి.

ఈరోజు చాలా బిజీగా ఉన్నాము, చాలా బిజీగా ఉన్నాము అని ముఖాన్ని కూడా చాలా బిజీగా చేసేసుకుంటున్నారు. దీనిని బాప్‌దాదా అంగీకరించరు. ఏది కావాలంటే అది చేయగలరు కానీ ధ్యాస తక్కువగా ఉంది. 10 నిమిషాలలో ఈ ఉత్తరం పూర్తి చేయాలి అని లక్ష్యం పెట్టుకుంటారు, అందువలన ఆ సమయంలో పూర్తి చేసేయాలని బిజీగా ఉంటారు కదా అలాగే 10 నిమిషాలలో

Created by Universal Document Converter

ఈ పని కూడా చేయాలని దినచర్య తయారు చేసుకుంటారు కదా! దీనిలో ఒకటి, రెండు నిమిషాలు ఈ అభ్యాసానికి  కలుపుకోండి. 6 నిమిషాలలో ఒక పని అయిపోతుంది అనుకుంటే దానికి 6 నిమిషాలు సమయం పెట్టుకోకూడదు, ఆ 6 నిమిషాలతో పాటు 2 నిమిషాలు సాధన కోసం కలిపి 8 నిమిషాలు పెట్టుకోవాలి, ఇలా చేయగలరా?

(అమెరికా యొక్క గాయత్రి అక్కయ్యని అడుగుతున్నారు) చాలా బిజీ, చాలా బిజీ అని ఇప్పుడిక చెప్పకూడదు. బాప్‌దాదా ఆ సమయంలో ముఖాన్ని కూడా చూస్తున్నారు, ఫోటో తీసేవిధంగా ఉంటుంది. ఎంత బిజీగా ఉన్నా కానీ మొదట సాధనాలతో పాటు సాధనకు సమయాన్ని కలపండి. కానీ ఏం జరుగుతుందంటే; సేవ అయితే చాలా మంచిగా చేస్తున్నారు, సమయం కూడా ఉపయోగిస్తున్నారు దీనికి శుభాకాంక్షలు. కానీ స్వ ఉన్నతి లేదా సాధన మధ్యమధ్యలో చేయని కారణంగా అలసట యొక్క ప్రభావం పడుతుంది. బుద్ధి కూడా అలసిపోతుం, కాళ్ళు చేతులు కూడా అలసిపోతాయి కానీ మధ్యమధ్యలో సాధనకి సమయం  తీస్తే  అలసట  ఏదైతే ఉందో అది తొలగిపోతుంది. సంతోషంగా ఉంటుంది! సంతోషంలో అలసట ఉండదు. పనిలో నిమగ్నం అయిపోతున్నారు, అంటే ఎక్కువ సమయం కర్మాభిమానంలో ఉంటున్నారు. ఇలా అవుతుంది కదా? కర్మ యొక్క అభిమానానికి మార్కులు అయితే లభిస్తాయి, వ్యర్ధంగా పోదు కానీ ఆత్మాభిమాని స్థితికి వచ్చే మార్కులు మరియు కర్మ యొక్క అభిమానానికి వచ్చే మార్కులకు తేడా ఉంటుంది కదా! కనుక ఇప్పుడు సమానత ఉంచుకోండి. లింక్‌ని తెంచుకోకండి, జోడించి ఉంచండి ఎందుకంటే ఎక్కువగా డబల్ విదేశీయులు పనిలో డబల్ బిజీగా ఉంటున్నారు. బాప్‌దాదాకి తెలుసు - శ్రమ బాగా చేస్తున్నారు కానీ సమానత  ఉంచు కోండి. ఎంత సమయం తీయగలిగితే అంత సమయం తీయండి, సెకను తీయండి లేక నిమిషం తీయండి ఎంతైనా కానీ తప్పక తీయండి. తీయగలరా? పాండవులు తీయగలరా? టీచర్స్ చేయగలరా? ఆఫీస్‌లో పని చేసేవారు చేయగలరా? అలాగే అని చాలా బాగా అంటారు. మంచిది!

భారతవాసీయులు ఏవైతే ప్లాన్స్ తయారు చేశారో వాటిని కూడా మంచిగా తయారు చేసారు. ఇద్దరు తమ,తమ వాయుమండలం అనుసరించి ప్లాన్స్ బావున్నాయి.

ఏ పిల్లలైతే ప్రియస్మృతులు పంపారో, బాప్‌దాదా ఆ పిల్లలందరికీ, ఉత్తరాల ద్వారా లేదా ఏదోక విధానం ద్వారా ప్రియస్మృతులు పంపారో అవన్నీ బాప్‌దాదా స్వీకరించారు. వాటి బదులుగా బాప్‌దాదా పిల్లలందరికీ “ దాత స్థితి ” యొక్క వరదానం ఇస్తున్నారు. మంచిది - ఒక సెకనులో ఎగరగలుగుతున్నారా? రెక్కలు శక్తిశాలిగా ఉన్నాయి కదా? బాబా అనగానే ఎగిరిపోవాలి. (వ్యాయామం  చేయించారు)

**నలువైపుల సర్వ శ్రేష్ట బాబా సమానంగా దాత స్థితి యొక్క భావన ఉంచుకునే శ్రేష్టాత్మలకు, నిరంతరం స్మృతి మరియు సేవలో తత్పరులై ఉండే, పరమాత్మ సేవాసహయోగి అయ్యే పిల్లలకు, సదా లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకునే పిల్లలకు, సదా బాబా యొక్క స్నేహి, సమానమైన పిల్లలకు, సమీపంగా ఉండే  బాప్‌దాదా యొక్క నయన సితారలకు, సదా విశ్వ కళ్యాణం యొక్క భావనలో ఉండే దయాసాగరులు, మాస్టర్ క్షమాసాగరులైన పిల్లలకు, దూరంగా కూర్చున్నవారికి, మధువనంలో కింద కూర్చున్నవారికి మరియు బాప్‌దాదా ఎదురుగా కూర్చున్న పిల్లలందరికీ ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# బాబా సమానంగా అయ్యేటందుకు సహజ పురుషార్థం – ఆజ్ఞాకారి అవ్వండి ..... 15–11–99

ఈరోజు బాప్‌దాదా తన యొక్క హోలీహంసల మండలిని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ హోలీహంస. మనస్సులో సదా జ్ఞాన రత్నాలను మననం చేసుకుంటూ ఉంటారు. హోలీహంస పని – వ్యర్థం యొక్క రాళ్ళను వదటడం మరియు జ్ఞాన రత్నాలను మననం చేయడం. ఒక్కొక్క రత్నం ఎంత విలువైనది! ప్రతి ఒక్క బిడ్డ జ్ఞానరత్నాల ఖజానా అయిపోయారు. జ్ఞానరత్నాల ఖజానాతో సదా నిండుగా ఉంటున్నారు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలలో ఒక విశేష విషయాన్ని పరిశీలిస్తున్నారు. అది ఏమిటి? జ్ఞానం లేదా యోగం యొక్క సహజ ధారణకి సహజమైన సాధనం – బాబా మరియు దాదా యొక్క ఆజ్ఞాకారి అయ్యి నడవటం. తండ్రి రూపంలో కూడా ఆజ్ఞాకారి, శిక్షకుని రూపంలో కూడా మరియు సద్గురువు రూపంలో కూడా అంటే మూడు రూపాలలో ఆజ్ఞాకారి అవ్వటం అంటే సహజపురుషార్థిగా అవ్వటం. ఎందుకంటే మూడు రూపాల ద్వారా పిల్లలకు ఆజ్ఞ లభించింది. అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి సమయానికి, ప్రతి కర్తవ్యానికి ఆజ్ఞ లభించింది. ఆజ్ఞానుసారంగా నడుస్తూ ఉంటే ఏవిధమైన శ్రమ లేదా కష్టం అనుభవం అవ్వదు. ప్రతి సమయంలో మనసా సంకల్పానికి, వాణీ మరియు కర్మ ఈ మూడు రకాల ఆజ్ఞ స్పష్టంగా లభించింది. ఇది చేద్దామా, వద్దా? ఇది తప్పా లేక ఒప్పా అని ఆలోచించవలసిన అవసరం కూడా లేదు. పరమాత్మ యొక్క ఆజ్ఞ సదా శ్రేష్టమైనది. కుమారులు ఎవరైతే వచ్చారో అందరి సంఘటన మంచిగా ఉంది. ప్రతి ఒక్కరు బాబా వారిగా అవుతూనే బాబాతో ప్రతిజ్ఞ చేసారు కదా? బాబా వారిగా అయిన వెంటనే మొట్టమొదట ఏమి ప్రతిజ్ఞ చేసారు? బాబా తనువు, మనస్సు, ధనం అన్నీ ఏవైతే ఉన్నాయో అవన్నీ నీవి అని. కుమారుల దగ్గర ధనం ఎక్కువ ఉండదు అయినా కానీ ఉన్నదంతా నీదే అన్నారు. ఈ ప్రతిజ్ఞ చేసారా? తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం అన్నీ నీతోనే...అనే ప్రతిజ్ఞ పక్కాగా చేసారు కదా? తనువు, మనస్సు, ధనం అన్నీ నీవే అన్నప్పుడు ఇక నాది అనేది ఏమి ఉంటుంది? మరలా నాది అనేది ఏమైనా ఉందా? తనువు, మనస్సు, ధనం, జనం అన్నీ బాబాకి అర్పణ చేసేసారు. కుటుంబంలో ఉండేవారు చేసేసారా? మధువనంవారు చేసారా? పక్కాయే కదా? మనస్సు కూడా బాబాది అయినప్పుడు ఇక నా మనస్సు అనేది లేదు కదా! లేక మీ మనస్సు అనేది ఉందా? మనస్సుని నాదిగా భావించి ఉపయోగించవచ్చా?మనస్సుని బాబాకి ఇచ్చేసినప్పుడు మీ దగ్గర ఉన్నది తాకట్టు వస్తువు. మరలా యుద్ధం దేనిలో చేస్తున్నారు? నా మనస్సు అలజడిగా ఉంది, నా మనస్సులో వ్యర్థసంకల్పాలు వస్తున్నాయి, నా మనస్సు విచలితం అవుతుంది... అని అంటున్నారు. నాది అనేది లేదు, తాకట్టు వస్తువు; ఆ తాకట్టు వస్తువుని నాదిగా భావించి ఉపయో గించటం అంటే అది కల్తీ అవ్వలేదా? మాయకి ద్వారాలు – నేను మరియు నాది. తనువు కూడా మీది కానప్పుడు దేహాభిమానంతో కూడిన నాది అనేది ఎక్కడినుండి వచ్చింది? మనస్సు కూడా మీది కానప్పుడు నాది, నాది అనేది ఎక్కడ నుండి వచ్చింది? నీదా లేక నాదా? బాబాదేనా? లేక చెప్పటం వరకేనా, చేయటం వరకు కాదా? అనటం బాబాది అని కానీ అంగీకరించటం నాది అని అంటారా! మొదటి ప్రతిజ్ఞను గుర్తు చేసుకోండి – దేహాభిమానం

Created by Universal Document Converter

యొక్క నేను మరియు నాది అనేది ఉండకూడదు. బాబా యొక్క ఆజ్ఞ ఏమిటంటే తనువుని మరియు మనస్సుని కూడా తాకట్టు వస్తువుగా భావించండి. ఇక శ్రమ చేయవలసిన అవసరం ఏముంది? ఈ నేను మరియు నాది అనే రెండు మాటల ద్వారానే ఏ బలహీనత అయినా వస్తుంది. ఇది మీ శరీరం కాదు, దేహాభిమానం యొక్క నేను అనేది లేదు. మీరు ఆజ్ఞాకారి అయితే మనస్సులో నడిచే సంకల్పాల విషయంలో బాబా ఆజ్ఞ ఏమిటి? శుభం ఆలోచించండి మరియు శుభ భావనతో కూడిన సంకల్పాలు చేయండి. వ్యర్థసంకల్పాలు చేయండి అనేది బాబా ఆజ్ఞయా? కాదు, మనస్సు మీది కాదు అయినా కానీ వ్యర్థ సంకల్పాలు చేస్తుంటే బాబా ఆజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకురాలేనట్లే కదా! కేవలం ఒక మాట స్మృతి ఉంచుకోండి - నేను పరమాత్మ ఆజ్ఞాకారి బిడ్డను. ఇది బాబా ఆజ్ఞయా, కాదా అని అనుకోండి. ఆజ్ఞాకారి పిల్లలకు బాబా యొక్క స్మృతి సదా, స్వతహాగానే ఉంటుంది. స్వతహాగానే బాబాకి ప్రియంగా, సమీపంగా ఉంటారు. కనుక పరిశీలించుకోండి - నేను బాబాకి సమీపమేనా, బాబా యొక్క ఆజ్ఞాకారినేనా? అమృతవేళ నేనెవరు? అనే ఒక మాటను జ్ఞాపకం చేసుకోగలరు కదా! ఆజ్ఞాకారినేనా లేక అప్పుడప్పుడు ఆజ్ఞాకారి, అప్పుడప్పుడు ఆజ్ఞ అతిక్రమించేవాడినా అని చూసుకోండి.

బాప్‌దాదా సదా చెప్తారు - ఏ రూపంలోనైనా ఒకే బాబా యొక్క సంబంధం గుర్తు ఉంటే, నా బాబా అని మనస్సుతో అంటే సమీపత యొక్క అనుభవం చేసుకోగలరు. బాబా, బాబా అని ఒక మంత్రం వలె అనకండి. ప్రజలు రామా, రామా అని అంటారు అలాగే మీరు బాబా, బాబా అని అనటం కాదు, బాబా అనే మాట మనస్సు నుండి రావాలి. ప్రతి కర్మ చేసే ముందు తనువు కోసం, మనస్సు కోసం మరియు ధనం కోసం బాబా యొక్క ఆజ్ఞ ఏమిటి అని పరిశీలించుకోండి. కుమారుల దగ్గర ఎంత తక్కువ ధనం ఉన్నా కానీ ధనం యొక్క లెక్కలఖాతా బాబా ఎలా ఉంచుకోమని చెప్పారో అలా ఉంటుందా? లేక ఎలా పడితే అలా ఉపయోగిస్తున్నారా? ప్రతి కుమారుడు ధనం యొక్క లెక్కలఖాతా పెట్టుకోవాలి, ధనాన్ని ఎక్కడ మరియు ఏవిధంగా ఉపయోగించాలి, తనువును ఎక్కడ మరియు ఏవిధంగా ఉపయోగించాలి, మనస్సుని కూడా ఎక్కడ మరియు ఏవిధంగా ఉపయోగించాలి! వీటన్నింటి లెక్కలఖాతా ఉండాలి. మీకు దాదీలు ధారణా క్లాస్ చేస్తున్నప్పుడు ధనాన్ని ఏవిధంగా ఉపయోగించాలి, ఏవిధంగా ఖాతా ఉంచుకోవాలి అని చెప్తారు కదా! లెక్కలఖాతా ఏవిధంగా పెట్టుకోవాలో కుమారులకు తెలుసా? ఎక్కడ ఏవిధంగా ఉపయోగించాలో తెలుసా? కొద్దిమందే చేతులు ఎత్తుతున్నారు. క్రొత్త క్రొత్త వారు కూడా ఉన్నారు, వీరికి తెలియదు. కనుక ఏమేమి చేయాలి అనేది వీరికి తప్పకుండా చెప్పాలి. దీని ద్వారా మీరు నిశ్చింత అయిపోతారు, ఏ భారం ఉండదు. ఎందుకంటే కుమారులు అంటే డబల్ లైట్, మీ అందరి లక్ష్యం ఇదే కదా! మేము మొదటి నెంబరులోకి రావాలి అని కుమారులకు లక్ష్యం ఉంది కదా! అయితే లక్ష్యంతో పాటు లక్షణాలు కూడా కావాలి. లక్ష్యం చాలా ఉన్నతంగా ఉండి లక్షణాలు లేకపోతే లక్ష్యానికి చేరటం కష్టం. అందువలన బాబా యొక్క ఆజ్ఞను సదా బుద్ధిలో ఉంచుకుని ఆ తర్వాత కార్యం చేయండి.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా వివరించారు - బ్రాహ్మణజీవితం యొక్క ముఖ్య ఖజానాలు - సంకల్పం, సమయం మరియు శ్వాస. మీ శ్వాస కూడా చాలా విలువైనది. ఒక శ్వాస కూడా సాధారణంగా, వ్యర్థంగా ఉండ కూడదు. భక్తిలో అంటారు - శ్వాసశ్వాసలో మీ

Created by Universal Document Converter

ఇష్టదేవతను స్మృతి చేయండి అని. అంటే శ్వాస కూడా వ్యర్ధంగా వెళ్ళకూడదు. జ్ఞానఖజానా, శక్తుల ఖజానా ఇవి సరే కానీ ముఖ్యంగా ఉన్నవి ఈ మూడు ఖజానాలు - సమయం, సంకల్పం, శ్వాస ఇవి ఆజ్ఞ ప్రకారం సఫలం అవుతున్నాయా? వ్యర్ధంగా వెళ్ళటం లేదు కదా? ఎందుకంటే వ్యర్ధంగా వెళ్ళటం ద్వారా జమ అవ్వదు. జమాఖాతాను సంగమయుగంలోనే జమ చేసుకోవాలి. సత్య, త్రేతాయుగాలలో శ్రేష్టపదవి పొందాలి, ద్వాపర, కలియుగాలలో పూజ్యపదవి పొందాలంటే రెండింటినీ ఈ సంగమయుగంలోనే జమ చేసుకోవాలి. ఈ లెక్కతో ఆలోచించండి - సంగమయుగీ సమయం యొక్క, జీవితం యొక్క, ఈ చిన్న జన్మ యొక్క సంకల్పం, సమయం, శ్వాస ఎంత అమూల్యమైనవి! దీనిలో సోమరిగా కాకూడదు. ఎలా పడితే అలా రోజు గడిపేయడం కాదు. ఒకరోజుని గడపలేదు కానీ ఒక రోజులో చాలా, చాలా పోగొట్టుకున్నారు. ఎప్పుడైనా వ్యర్ధసంకల్పాలు వస్తే, సమయం వ్యర్ధంగా పోతే 5 నిమిషాలే వ్యర్ధంగా పోయింది అని అనుకోకండి, దానిని కూడా రక్షించండి. సమయానుసారంగా ప్రకృతి తన కార్యంలో ఎంత తీవ్రంగా ఉందో చూడండి! ఏదో ఒక ఆట చూపిస్తూనే ఉంటుంది. ఎక్కడో అక్కడ ఆటను చూపిస్తుంది. కానీ ప్రకృతి పతి అయిన బ్రాహ్మణాత్మల ఆట ఒకటే - ఎగిరేకళ యొక్క ఆట. ప్రకృతి అయితే తన ఆటను చూపిస్తుంది కానీ బ్రాహ్మణులు తమ ఎగిరేకళ యొక్క ఆటను చూపిస్తున్నారా?

కొంతమంది పిల్లలు బాప్‌దాదాకి ఇలా జరిగింది, అలా జరిగింది... అని ఒరిస్సా యొక్క సమాచారాన్ని వ్రాసి ఇచ్చారు. ప్రకృతి యొక్క ఆటను చూశారు కదా! కానీ బాప్‌దాదా అడుగుతున్నారు - మీరే కేవలం ప్రకృతి యొక్క ఆటను చూశారా లేక మీ ఎగిరే కళ యొక్క ఆటలో నిమగ్నమై ఉన్నారా? లేక కేవలం వార్తలు వింటూ ఉన్నారా? వార్తలు అందరూ వినవలసి ఉంటుంది కానీ వార్తలు వినడానికి ఎంత ఆసక్తి ఉంటుందో అంతగా మీ ఎగిరేకళ యొక్క ఆటలో ఉండే ఆసక్తి ఉందా? కొంతమంది గుప్త యోగి పిల్లలు కూడా ఉన్నారు. అటువంటి గుప్త యోగి పిల్లలకు బాప్‌దాదా నుండి కూడా చాలా సహాయం లభించింది మరియు అటువంటి పిల్లలు స్వయం కూడా అచంచలంగా, సాక్షిగా ఉన్నారు మరియు వాయుమండలంలో కూడా సమయానికి సహయోగమిచ్చారు. ప్రభుత్వం వారు లేదా చుట్టుప్రక్కల ప్రజలు స్థూల సహయోగం ఇవ్వడానికి ఎలా అయితే తయారైపోతారో అదేవిధంగా బ్రాహ్మణాత్మలు కూడా తమ వంతు సహాయంగా శక్తిని, శాంతిని, సుఖాన్ని ఇచ్చే ఈశ్వరీయ శ్రేష్ట కార్యం చేశారా? వీరు ఇది చేశారు, ఫలానా దేశం వారు ఇది చేశారు... అని ప్రభుత్వం వారు ప్రకటించటంలో నిమగ్నం అయిపోతారు. అయితే బాప్‌దాదా కూడా అడుగుతున్నారు - బ్రాహ్మణులు అయిన మీరు కూడా మీ కార్యాన్ని మీరు చేశారా? మీరు కూడా సంసిద్దమవ్వాలి కదా! స్థూల సహయోగం ఇవ్వటం కూడా అవసరమౌతుంది, అది వద్దు అని బాప్‌దాదా అనటం లేదు కానీ బ్రాహ్మణాత్మల విశేష కార్యం, ఇతరులు ఎవరూ ఇవ్వలేని సహయోగాన్ని మీరు సంసిద్దంగా ఇచ్చారా? ఇవ్వాలి కదా! లేక వారికి కేవలం వస్త్రములు, బియ్యమే కావాలా? మొదట మనస్సుకి శాంతి కావాలి, ఎదుర్కొనేశక్తి కావాలి కనుక మొదట ఎదుర్కోవడానికి మనస్సులో శాంతి, శక్తి కావాలి; కనుక స్థూలంతో పాటు సూక్ష్మ సహయోగాన్ని బ్రాహ్మణులే ఇవ్వగలరు, మరెవ్వరు ఇవ్వలేరు. ఇప్పుడు జరిగిన ఇవి గొప్పవేమీ కాదు; ఇవన్నీ రిహార్సల్ (ఆట ముందు చేసే అభ్యాసం); అసలైనవి రానున్నాయి. వాటికి అభ్యాసంగా వీటిని బాబా మరియు డ్రామా చేయిస్తున్నాయి. అయితే మీ దగ్గర ఏవైతే శక్తులు, ఖజానాలు ఉన్నాయో

Created by Universal Document Converter

వాటిని సమయానికి ఉపయోగించడం వస్తుందా? కుమారులు ఏమి చేస్తారు? శక్తులు జమ అయ్యి ఉన్నాయా? శాంతి జమ అయ్యిందా? ఉపయోగించడం వస్తుందా? చేతులు అయితే చాలా మంచిగా ఎత్తుతారు. ఇప్పుడు ప్రత్యక్షంగా చూపించాలి. సాక్షి అయ్యి చూడాలి, వినాలి మరియు సహయోగం కూడా ఇవ్వాలి. చివర్లో అసలైనవి వచ్చినప్పుడు వాటిని సాక్షిగా మరియు నిర్భయంగా చూడాలి మరియు పాత్రను అభినయించాలి. ఏ పాత్ర అభినయించాలి? దాత యొక్క పిల్లలు; దాతగా అయ్యి ఏ ఆత్మలకు ఏది కావాలంటే అది ఇస్తూ ఉండాలి. మాస్టర్ దాతలు కదా? స్టాక్‌ని జమ చేసుకోండి. ఎంత స్టాక్ మీ దగ్గర ఉంటే అంతగా దాత కాగలరు. అంతిమం వరకు మీ కోసమే జమ చేసుకుంటూ ఉంటే దాతగా కాలేరు. అనేక జన్మలు శ్రేష్ఠపదవిని పొందలేరు. అందువలన 1. మీ దగ్గర స్టాక్ జమ చేసుకోండి. శుభభావన, శ్రేష్ఠకామన యొక్క భండారా సదా నిండుగా ఉండాలి. 2. విశేషశక్తులు ఏవైతే ఉన్నాయో ఆ శక్తులు ఏ సమయంలో, ఎవరికి, ఏ శక్తి కావాలంటే ఆ శక్తి ఇవ్వగలగాలి. ఇప్పుడు సమయం అనుసరించి కేవలం మీ పురుషార్ధంలోనే సంకల్పం మరియు సమయం ఉపయోగించడం కాకుండా వెనువెంట దాత అయ్యి విశ్వానికి కూడా సహయోగం ఇవ్వండి. మీ పురుషార్ధం కోసం అయితే చెప్పాను - అమృతవేళ " నేను ఆజ్ఞాకారి బిడ్డను" అని అనుకోండి. ప్రతి కర్మకి ఆజ్ఞ లభించింది. మేల్కోవడానికి, నిద్రపోవడానికి, తినడానికి, ప్రతి కర్మలో కర్మయోగి అవ్వడానికి ఆజ్ఞ లభించింది. ప్రతి కర్మకి ఆజ్ఞ లభించింది.ఆజ్ఞాకారిగా అవ్వటమే బాబా సమానంగా అవ్వటం. శ్రీమతంపై నడవాలి కానీ మన్మతంపై, పరమతంపై కాదు. జోడింపులు ఏమీ ఉండకూడదు. అప్పుడప్పుడు మన్మతంపై, అప్పుడప్పుడు పరమతంపై నడిస్తే శ్రమ చేయవలసి వస్తుంది. సహజం అనిపించదు. ఎందుకంటే మన్మతం, పరమతం పైకి ఎగరనివ్వవు. మన్మతం, పరమతం అంటే బరువైనవి. ఈ బరువు ఎగరనివ్వదు. శ్రీమతం డబల్‌లైట్‌గా చేస్తుంది. శ్రీమతంపై నడవటం అంటే సహజంగా బాబా సమానంగా అవ్వటం. శ్రీమతంపై నడిచేవారిని ఏ పరిస్థితి కిందకి తీసుకురాలేదు. కనుక శ్రీమతంపై నడవటం వస్తుందా?

మంచిది, అయితే ఇప్పుడు కుమారులు ఏమి చేస్తారు? ఆహ్వానం లభించింది, విశేష మర్యాద లభించింది. అంటే ఎంత గారాభమైనవారు! ఇప్పుడు ఇక ముందు ఏమి చేస్తారు? జవాబు ఇస్తారా లేక అక్కడికి వెళ్ళిన తర్వాత అక్కడిలా; ఇక్కడికి వస్తే ఇక్కడిలా అయిపోతారా? ఇలా అవ్వరు కదా? ఇక్కడైతే చాలా ఆనందంలో ఉంటారు, మాయ యొక్క యుద్ధం నుండి రక్షణగా ఉంటారు. మధువనంలో కూడా మాయ వచ్చింది, శ్రమ చేయవలసి వచ్చింది అని అనేవారు ఎవరైనా ఉన్నారా? రక్షణగా ఉన్నారు కదా! మంచిది! బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. యువకుల గ్రూప్ వైపు ప్రభుత్వం వారి యొక్క ధ్యాస వెళ్ళే సమయం వస్తుంది. కానీ మీరు విఘ్నవినాశకులుగా అయితేనే ధ్యాస వెళ్తుంది. విఘ్నవినాశకులు అనే పేరు ఎవరిది? మీదే కదా! ఏ కుమారుడిని అయినా ఎదుర్కొనే ధైర్యం విఘ్నాలకు ఉండకూడదు. అప్పుడే విఘ్నవినాశకులు అని అంటారు.విఘ్నం ఓడిపోవాలే కానీ యుద్ధం చేయకూడదు. విఘ్న వినాశకులుగా అయ్యే ధైర్యం ఉందా? లేక మరలా అక్కడికి వెళ్ళిన తర్వాత - దాదీ! చాలా మంచిగా ఉండేవాళ్ళం కానీ ఏమైపోయిందో తెలియదు అని లెటర్ వ్రాస్తారా! ఇలా వ్రాయరు కదా. ఓ.కె., చాలా మంచిగా ఉన్నాము, విఘ్నవినాశకులుగా ఉన్నాము అనే శుభవార్త వ్రాయండి. కేవలం ఒక పదం వ్రాయండి.

Created by Universal Document Converter

పెద్ద ఉత్తరం వ్రాయకండి. ఓ.కె. అని వ్రాయండి. పెద్ద ఉత్తరం వ్రాయడానికి ఎలా వ్రాయము, ఏమి వ్రాయము అని మీకు కూడా సిగ్గు అనిపిస్తుంది కదా! కొంతమంది పిల్లలు చెప్తున్నారు – ఖాతా అంతా వ్రాయాలనుకుంటున్నాము కానీ ఆరోజు ఏదోక విషయం జరుగుతుంది, అది వ్రాయడానికి ధైర్యం చాలటం లేదు. అసలు ఆ విషయం ఎందుకు జరిగింది? విఘ్నవినాశకులు అనే టైటిల్ లేదా? కానీ వ్రాయటం ద్వారా, చెప్పటం ద్వారా సగం కట్ అయిపోతుంది అని బాబా అంటారు. దీనిలో లాభం ఉంది కానీ పెద్ద లెటర్ వ్రాయకండి. ఓ.కే అని వ్రాయండి. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగితే రెండవరోజు విశేషమైన ధ్యాస పెట్టుకుని విఘ్నవినాశకులు అయ్యి అప్పుడు ఓ.కె. అని వ్రాయండి. పెద్ద కథలు వ్రాయకండి. ఇది జరిగింది, అది జరిగింది.... వారు ఇలా అన్నారు, వీరు అలా అన్నారు.... ఇదంతా రామాయణం మరియు వారి యొక్క కథలు. జ్ఞాన మార్గంలో ఒకే పదం ఉంటుంది; అది ఏమిటి? ఓ.కె. **(O.K)** , శివబాబా ఎలా అయితే వృత్తాకారంగా ఉంటారో ' ఓ ' అనే అక్షరాన్ని కూడా అలాగే వ్రాస్తారు కదా! మరియు కె అంటే మీ రాజ్యం **(K - KINGDOM)**. కనుక ఓ.కె. అంటే బాబా కూడా స్మృతి ఉన్నారు మరియు రాజ్యం కూడా స్మృతి ఉంది. ఇలా ఓ.కె. అంటూ రోజూ ఉత్తరం వ్రాయకండి. అలా అయితే పోస్ట్ ఖర్చు పెరిగిపోతుంది. ఓ.కె. అని వ్రాసి మీ టీచర్‌కి ఇవ్వండి అప్పుడు 15 రోజులకి ఒకసారి, లేదా నెలకి ఒకసారి అందరి సమాచారం ఒకేసారి వ్రాస్తారు. పోస్ట్ కోసం కూడా అంత ఖర్చు చేయకూడదు, పొదుపు చేయాలి కదా! అంతేకాకుండా అన్ని ఉత్తరాలు అయితే చదవడానికి ఇక్కడ కూడా సమయం ఉండదు. మీరు రోజూ వ్రాయండి, టీచర్‌కి ఇవ్వండి, అప్పుడు టీచర్ ఒకే కాగితంపై ఓ. కె. అని వ్రాస్తారు లేదా లేదు అని వ్రాస్తారు. ఇంగ్లీషు రాకపోయినా కానీ ఓ.కె. మరియు నో అని వ్రాయటం వస్తుంది కదా! ఒకవేళ అది కూడా రాకపోతే సరిగ్గానే ఉన్నాము లేదా సరిగా లేము అని వ్రాయండి.

యువకుల నుండి ఏమి ఫలితం వస్తుంది? ఓ.కె. అనే వస్తుందా! లేక అక్కడికి వెళ్ళాం కనుక అలా అయ్యింది, ఇలా అయ్యింది అని చెప్తారా? ఇలా, అలా అని చెప్పకండి. యువకులు అద్భుతాన్ని చూపించండి. అందరూ నెంబర్‌వన్ గ్రూప్ అని అనాలి. స్పెషల్‌గా కలుసుకున్నారు కదా? పార్టీలో వస్తే ఎదురుగా కూర్చోడానికి కొద్దిమందికే అవకాశం లభిస్తుంది. కొంతమంది అక్కడ, కొంతమంది ఇక్కడ అలా కూర్చుంటారు కానీ ఇప్పుడైతే అందరూ ఎదురుగా కూర్చున్నారు. మధువనం యొక్క ఈ స్నేహాన్ని మరియు శక్తిని మర్చిపోకూడదు. ఏమైనా కానీ సదా మధువనం యొక్క తాజాదనాన్ని గుర్తు చేసుకోవాలి. యువకులు అలా ఉంటారా? చూస్తాను. బ్రాహ్మణపరివారం అందరి దృష్టి ఈ సమయంలో యువకులపై ఉంది. యువకులు ఏమి చేస్తున్నారు, ఇక ముందు ఏమి చేస్తారు అని అందరు ఇదే ఆలోచిస్తున్నారు.

బాప్‌దాదాకి కూడా ఈ ప్రోగ్రామ్ మంచిగా అనిపిస్తుంది. అందరు సంతోషమేనా? అయితే సదా సంతోషంగా ఉండాలి. కేవలం మధువనంలోనే సంతోషంగా ఉండటం కాదు. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – నడుస్తూ, నడుస్తూ ఎవరైనా కానీ కోపంలోకి ఎందుకు వస్తారు? ఏదో ఒక జ్ఞానరహస్యాన్ని మర్చిపోతున్నారు అందువలనే కోపంలోకి వస్తున్నారు. మీరయితే రహస్యాలన్నింటినీ అర్ధం చేసుకుని, ఆలోచించి పక్కా అయ్యి వెళ్తున్నారు కదా! ఎప్పుడూ కోపంలోకి రాకూడదు. మీపై మీరు కూడా కోపగించుకోకూడదు, ఇతరులపై కూడా కోపగించుకోకూడదు.

Created by Universal Document Converter

సంతోషంగా ఉండాలి. మరలా సెంటర్‌కి వెళ్ళిన తర్వాత ఒక నెల సంతోషఖజానా జమ అయి ఉంటుంది ఆ తర్వాత నెమ్మదినెమ్మదిగా సమాప్తి అయిపోవటం ఇలా ఉండరు కదా? సమాప్తి అవ్వదు కదా? సదా వెంట ఉంచుకోవాలి. మంచిది, తనువు, మనస్సు, ధనం అన్నీ బాబాకి ఇచ్చేసారు కదా? మనస్సుని కూడా ఇచ్చేసారా? ఒకవేళ మనస్సుని బాబాకి ఇచ్చేసినట్లయితే బాబా ఏ ఆజ్ఞ ఇస్తారో దాని అనుసారంగా నడవండి, మీ దగ్గర ఉన్న మనస్సు మీ కోసం కాదు. అయితే చెప్పండి - ఎవరైతే మనస్సుని మనోభిరాముడికి ఇచ్చేశారో అటువంటి వారు ఎప్పుడైనా, ఏ ఆత్మలతో అయినా మనస్సుని జోడిస్తారా? జోడించరు కదా! అయితే ఎవరితోనైనా మనస్సు తగుల్కుంది అనే విషయం, నడవడిక, దృష్టి మరియు వృత్తి ద్వారా కూడా చేయరు కదా! లేక మనస్సు కొద్దిగానే ఇచ్చి ఇతరులకు ఇవ్వడానికి కొంచెం ఉంచుకున్నారా? మనస్సుని ఇచ్చేశారా? అయితే మనస్సు తగుల్కోకూడదు. మనస్సు అనేది బాబా యొక్క తాకట్టు వస్తువు. మనోభిరామునికి మనస్సు ఇచ్చేసారు. మనస్సు తగుల్కున్న కథలు చాలా వస్తున్నాయి. కనుక కుమారులు గుర్తు ఉంచుకోవాలి, మామూలుగా అయితే కుటుంబంలో ఉండేవారు కూడా గుర్తు ఉంచుకోవాలి కానీ ఈరోజు కుమారుల రోజు కదా! కనుక బాప్‌దాదా ఈ ధ్యాస ఇప్పిస్తున్నారు - ఎప్పుడూ ఈవిధమైన రిపోర్ట్ రాకూడదు. మీ మనస్సు అనేదే లేదు, బాబాకి ఇచ్చేసారు, మరయితే మనస్సు మరలా ఎలా తగులుకుంటుంది? ఒకవేళ ఎవరి దృష్టి, వృత్తి అయినా కొంచెం బలహీనంగా ఉంటే బలహీన మనస్సుని ఇక్కడి నుండే గట్టిగా చేసుకుని వెళ్ళాలి. దీనిలో అలాగే అని అంటారా! లేక అక్కడికి వెళ్ళిన తర్వాత పరిస్థితులు అలా ఉన్నాయి అని అంటారా? ఏది ఏమైనా కానీ, ఎన్ని కష్టాలు వచ్చినా కానీ బాప్‌దాదాకి ఇచ్చిన మాటను మాత్రం వదలకూడదు. పరమాత్మకు ఇచ్చిన మాటను మరియు మాట ఇవ్వడాన్ని గుర్తు ఉంచుకోవాలి. ఏ ఆత్మకీ మాట ఇవ్వలేదు, పరమాత్మకి మాట ఇచ్చారు అందువలన ఎప్పుడూ మాట తప్పకూడదు. జన్మ యొక్క ప్రతిజ్ఞను ఎప్పుడూ మర్చిపోకూడదు.

కనుక ఇప్పుడు అందరూ ఒక నిమిషం మీ మనస్సుతో అసలైతే మనస్సు మీది కాదు, బాబాకి ఇచ్చేశారు కానీ మనస్సుతో ఒక నిమిషం మాట ఇవ్వండి - సదా విఘ్నవినాశకులుగా, ఆజ్ఞాకారిగా ఉంటాము. (వ్యాయామం) అందరూ ప్రతిజ్ఞ చేశారా? డబల్ విదేశీయులు చేతులెత్తండి. డబల్ విదేశీయులను చూసి మీరందరు కూడా సంతోషిస్తున్నారు కదా! మిమ్మల్నందరినీ చూసి అందరూ ఎంత సంతోషిస్తున్నారో చూడండి! ఎందుకంటే డబల్‌విదేశీయులకు సంగమయుగంలో డ్రామాలో బాబాని ప్రత్యక్షం చేసే మంచి పాత్ర ఉంది. బాప్‌దాదా చెప్తారు - డబల్‌విదేశీయులు బాబా యొక్క ఒక టైటిల్‌ను ప్రత్యక్షం చేసారు. మొదట భారతదేశం యొక్క కళ్యాణకారిగా ఉన్నారు ఇప్పుడు ప్రత్యక్షంలో విశ్వకళ్యాణిగా అయ్యారు. దీనికి వీరు నిమిత్తమయ్యారు కదా? విదేశాల నుండి కల్పపూర్వపు క్రొత్త, క్రొత్త ఆత్మలు వచ్చినప్పుడు బాప్‌దాదా కూడా వారి యొక్క విశేషత లేదా అద్భుతం చూస్తారు. బాప్‌దాదా అయితే భారతదేశ చరిత్ర యొక్క విషయాలు కూడా చాలా చెప్తారు, కానీ అవి విదేశీయులకు అస్సలు తెలియవు - గణేశుడు ఎవరు, హనుమంతుడు ఎవరు, రామాయణం ఏమిటి, భాగవతం ఏమిటి, భక్తి ఏమిటి? ఇవేమి తెలియదు. కానీ కల్పపూర్వపు పరిచయం కారణంగా అన్ని విషయాలను సహజంగా గ్రహించేస్తున్నారు. గ్రహణ శక్తి బాగా ఉంది. అర్థం చేసేసుకుంటారు. ఎందుకంటే ఏదైతే వింటారో దానిని అనుభవము చేసుకునే విశేషత ఒకటి

Created by Universal Document Converter

వీరిలో ఉంది. కేవలం విని నడవరు. శాంతి యొక్క అనుభవం అయినా, సంతోషం యొక్క అనుభవం అయినా, నిస్వార్థప్రేమ యొక్క అనుభవం అయినా కానీ ఇలా ఏదో ఒక అనుభవం పరివర్తన చేస్తుంది. బాప్‌దాదా డబల్‌విదేశీయుల అద్భుతం చూస్తూ ఉంటారు మరియు ఓహో పిల్లలూ! ఓహో!! అని అంటూఉంటారు. ఈరోజులలో నలువైపుల విదేశాల సమాచారాలలో సేవ యొక్క ఉల్లాసం బావుంది. కానీ స్మృతి మరియు సేవ యొక్క సమానత మరింత కావాలి. అయినా కానీ సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు బావున్నాయి మరియు ముందుకు వెళ్తున్నారు. మరొక విశేషత కూడా ఉంది - ఎప్పుడూ కూడా ఏ బలహీనతను దాచరు. స్వచ్ఛమైన హృదయం. డబల్‌విదేశీయులు విన్నారా? బాప్‌దాదా ఓహో పిల్లలూ! ఓహో!! అనే పాట పాడుతూ ఉంటారు. జనరల్ గ్రూప్‌లో కూడా విదేశీయులకు వ్యక్తిగత కలయిక జరిగింది కదా? పరిస్థితులు అన్నీ దాటుకుని ఎలా వచ్చేస్తారో చూడండి! బాప్‌దాదా చూస్తున్నారు - విదేశీయులలో ఎక్కువమంది ప్రతి సంవత్సరం వస్తూనే ఉంటారు. భారతవాసీయులు అప్పుడప్పుడు మిస్ అవ్వచ్చు కానీ వీరు మిస్ చేయరు. ఏమి చేయవలసి వచ్చినా కానీ రావలసిందే అని అనుకుంటారు. రష్యా వారికి ధనం తక్కువగా ఉన్నా కానీ పెద్ద గ్రూప్ వస్తారు. విదేశీయులకు ధైర్యం చాలా మంచిగా ఉంది. అందువలన ప్రతి ఒక విదేశీకి బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలు ఇస్తున్నారు.

**నలువైపుల ఉన్నటువంటి బాప్‌దాదా యొక్క ఆజ్ఞాకారి పిల్లలకు, సదా విఘ్నవినాశక పిల్లలకు, సదా శ్రీమతంపై సహజంగా నడిచేవారికి, శ్రమ నుండి ముక్తిగా సదా ఆనందంలో ఎగురుతూ, ఎగిరింపచేసేవారికి, సర్వఖజానాల భండారాతో నిండుగా ఉండేవారికి, ఈవిధంగా బాబాకి సమీపంగా మరియు సమానంగా ఉండే పిల్లలకు, చాలా - చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే. కుమారులకు, విశేషంగా అలసిపోనివారిగా, ఎవరెడీ, సదా ఎగిరేకళలో ఎగిరేవారికి బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు.**

## పాస్‌విత్‌ఆనర్ అయ్యేటందుకు సర్వ ఖజానాలఖాతాను జమ చేసుకుని సంపన్నంగా అవ్వండి ... 30-11-99

ఈరోజు బాప్‌దాదా ఏ సభను చూస్తున్నారు? ఈనాటి సభలో ఉన్న ప్రతి ఒక్క బిడ్డ ఉన్నతమైనవారు మరియు అవినాశి ఖజానాలతో ధనవంతమైనవారు. ప్రపంచంవారు ఎంత ధనవంతులైనా కానీ ఒక జన్మకే ధనవంతులు. ఒక జన్మ అంతా కూడా ధనవంతంగా ఉంటారో, ఉండరో నిశ్చితం లేదు. ఈ ప్రపంచంలో ఎంత ధనవంతులైనా కానీ ఒక జన్మకే. కానీ మీరయితే నిశ్చయం మరియు నషాతో చెప్తారు - మేము అనేక జన్మలకు ధనవంతులం అని ఎందుకంటే మీరందరు అవినాశి ఖజానాలతో సంపన్నులు. మేము ఈ సమయంలోని పురుషార్థం ద్వారా ఒక రోజులో కూడా చాలా సంపాదన చేసుకోనేవాళ్ళం అని మీ అందరికీ తెలుసు. ఒక రోజులో ఎంత

Created by Universal Document Converter

వీరిలో ఉంది. కేవలం విని నడవరు. శాంతి యొక్క అనుభవం అయినా, సంతోషం యొక్క అనుభవం అయినా, నిస్వార్థప్రేమ యొక్క అనుభవం అయినా కానీ ఇలా ఏదో ఒక అనుభవం పరివర్తన చేస్తుంది. బాప్‌దాదా డబల్‌విదేశీయుల అద్భుతం చూస్తూ ఉంటారు మరియు ఓహో పిల్లలూ! ఓహో!! అని అంటూంటారు. ఈరోజులలో నలువైపుల విదేశాల సమాచారాలలో సేవ యొక్క ఉల్లాసం బావుంది. కానీ స్మృతి మరియు సేవ యొక్క సమానత మరింత కావాలి. అయినా కానీ సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు బావున్నాయి మరియు ముందుకు వెళ్తున్నారు. మరొక విశేషత కూడా ఉంది - ఎప్పుడూ కూడా ఏ బలహీనతను దాచరు. స్వచ్ఛమైన హృదయం. డబల్‌విదేశీయులు విన్నారా? బాప్‌దాదా ఓహో పిల్లలూ! ఓహో!! అనే పాట పాడుతూ ఉంటారు. జనరల్ గ్రూప్‌లో కూడా విదేశీయులకు వ్యక్తిగత కలయిక జరిగింది కదా? పరిస్థితులు అన్నీ దాటుకుని ఎలా వచ్చేస్తారో చూడండి! బాప్‌దాదా చూస్తున్నారు - విదేశీయులలో ఎక్కువమంది ప్రతి సంవత్సరం వస్తూనే ఉంటారు. భారతవాసీయులు అప్పుడప్పుడు మిస్ అవ్వచ్చు కానీ వీరు మిస్ చేయరు. ఏమి చేయవలసి వచ్చినా కానీ రావలసిందే అని అనుకుంటారు. రష్యా వారికి ధనం తక్కువగా ఉన్నా కానీ పెద్ద గ్రూప్ వస్తారు. విదేశీయులకు ధైర్యం చాలా మంచిగా ఉంది. అందువలన ప్రతి ఒక విదేశీకి బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలు ఇస్తున్నారు.

**నలువైపుల ఉన్నటువంటి బాప్‌దాదా యొక్క ఆజ్ఞాకారి పిల్లలకు, సదా విఘ్నవినాశక పిల్లలకు, సదా శ్రీమతంపై సహజంగా నడిచేవారికి, శ్రమ నుండి ముక్తిగా సదా ఆనందంలో ఎగురుతూ, ఎగిరింపచేసేవారికి, సర్వఖజానాల భండారాతో నిండుగా ఉండేవారికి, ఈవిధంగా బాబాకి సమీపంగా మరియు సమానంగా ఉండే పిల్లలకు, చాలా - చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే. కుమారులకు, విశేషంగా అలసిపోనివారిగా, ఎవరెడీ, సదా ఎగిరేకళలో ఎగిరేవారికి బాప్‌దాదా యొక్క విశేష ప్రియస్మృతులు.**

## పాస్‌విత్‌ఆనర్ అయ్యేటందుకు సర్వ ఖజానాలఖాతాను జమ చేసుకుని సంపన్నంగా అవ్వండి ... 30-11-99

ఈరోజు బాప్‌దాదా ఏ సభను చూస్తున్నారు? ఈనాటి సభలో ఉన్న ప్రతి ఒక్క బిడ్డ ఉన్నతమైనవారు మరియు అవినాశి ఖజానాలతో ధనవంతమైనవారు. ప్రపంచంవారు ఎంత ధనవంతులైనా కానీ ఒక జన్మకే ధనవంతులు. ఒక జన్మ అంతా కూడా ధనవంతంగా ఉంటారో, ఉండరో నిశ్చితం లేదు. ఈ ప్రపంచంలో ఎంత ధనవంతులైనా కానీ ఒక జన్మకే. కానీ మీరయితే నిశ్చయం మరియు నషాతో చెప్తారు - మేము అనేక జన్మలకు ధనవంతులం అని ఎందుకంటే మీరందరు అవినాశి ఖజానాలతో సంపన్నులు. మేము ఈ సమయంలోని పురుషార్థం ద్వారా ఒక రోజులో కూడా చాలా సంపాదన చేసుకోనేవాళ్ళం అని మీ అందరికీ తెలుసు. ఒకరోజులో ఎంత

Created by Universal Document Converter

సంపాదన చేసుకుంటున్నారో తెలుసా? లెక్క తెలుసు కదా! ఒక అడుగులో కోటానుకోట్ల సంపాదన అనే మహిమ ఉంది మరియు అనుభవం ఉంది. కనుక ఒక రోజులో బాబా ద్వారా, బాబా యొక్క జ్ఞానం ద్వారా, స్మృతి ద్వారా ప్రతి అడుగులో కోటానుకోట్లు జమ అవుతున్నాయి. అయితే రోజంతటిలో ఎన్ని అడుగులు స్మృతిలో వేస్తారో అన్ని కోటానుకోట్లు జమ చేసుకుంటున్నారు. ఇలా సంపాదన చేసుకునేవారు, ఖజానాలను జమ చేసుకునేవారు విశ్వంలో ఎవరైనా ఉంటారా లేదా ఉన్నారా? విశ్వం అంతా చుట్టు తిరిగి రండి! మీరు తప్ప మరెవ్వరు ఇంతగా జమ చేసుకోలేరు. అందువలన బాబా చెప్తున్నారు - ఆత్మలైన మా యొక్క భాగ్యం పరమాత్మ బాబా ద్వారా ఇంత శ్రేష్టంగా తయారయ్యింది అనే శ్రేష్టస్మృతిలో ఉండండి.

మీ ఖజానాలు ఏమిటో అయితే తెలుసు కదా! సమయం యొక్క ఖజానా గురించి కూడా తెలుసు, సంగమయుగం యొక్క సమయం ఎంత శ్రేష్టమైనదో! అధికారిగా అయ్యి ఏ ప్రాప్తి కావాలంటే ఆ ప్రాప్తిని బాబా నుండి తీసుకుంటున్నారు. సర్వ అధికారాలు పొందేశారు కదా! ఒక్కొక్క శ్రేష్టసంకల్పం ఎంత ఉన్నత ఖజనా, సమయం కూడా పెద్ద ఖజానా, సంకల్పం కూడా పెద్ద ఖజానా, సర్వశక్తులు ఉన్నతోన్నతమైన ఖజానా, ఒక్కొక్క జ్ఞానరత్నం ఎంత ఉన్నతమైన ఖజానా, ప్రతి ఒక గుణం ఎంత ఉన్నతమైన ఖజానా! శ్వాసశ్వాసలో భగవంతుని స్మృతి ద్వారా శ్వాస సఫలం అవుతుంది ప్రపంచంలోని వారు కూడా అనుకుంటారు. మీ అందరి శ్వాస సఫలతా స్వరూపంగా ఉంటుంది, వ్యర్థంగా ఉండదు. ప్రతి శ్వాసలో సఫలత యొక్క అధికారం నిండి ఉంది. బాప్‌దాదా పిల్లలందరికీ సర్వఖజానాలు ఒకే విధంగా ఇచ్చారు. అన్నీ ఇచ్చారు మరియు సమానంగా ఇచ్చారు. కొంతమందికి ఒక గుణం, కొంతమందికి 10 గుణాలు, కొంతమందికి 100 గుణాలు... ఇలా ఇవ్వలేదు. ఇచ్చేటువంటి దాత ఒక్కొక్క బిడ్డకి సర్వఖజానాలు బ్రాహ్మణులుగా అవుతూనే సమానరూపంలో ఇచ్చారు. కానీ ఖజానాలను ఎంత జమ చేసుకుంటున్నారు మరియు ఎంత పోగొట్టుకుంటున్నారు అనేది ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంది.

ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలి - మేము రోజంతటిలో ఎంత జమ చేసుకుంటున్నాము మరియు ఎంత పోగొట్టుకుంటున్నాము? అని. పరిశీలించుకుంటున్నారా? తప్పక పరిశీలించుకోవాలి ఎందుకంటే ఒక జన్మ కోసం కాదు, ప్రతి జన్మకి జమ అవ్వాలి, అనేక జన్మలకు జమ అవ్వాలి. జమ చేసుకునే విధి తెలుసా? చాలా సహజం. కేవలం బిందువు పెడుతూ వెళ్ళండి. బిందువు స్మృతి ఉంటే జమ అవుతుంది. ఎలా అయితే స్థూల ఖజానాలో కూడా ఒకటి ప్రక్కన బిందువు (సున్న) పెడుతూ ఉంటే సంఖ్య పెరుగుతూ ఉంటుంది కదా! అలాగే ఆత్మ కూడా బిందువు, బాబా కూడా బిందువు మరియు డ్రామాలో జరిగిపోయిన దానికి బిందువు! ఒకవేళ ప్రతి ఖజానాను బిందువు రూపంలో స్మృతి చేస్తే జమ అవుతూ ఉంటుంది. అనుభవం ఉంది కదా! బిందువు పెట్టగానే వ్యర్థానికి బదులు జమ అవుతూ ఉంటుంది. బిందువు పెట్టడం వస్తుందా? బిందువు పెట్టడానికి ప్రయత్నం చేస్తారు కానీ బిందువుకి బదులు పెద్ద లైన్ అయిపోతుంది, బిందువుకి బదులు ప్రశ్నార్థకం అయిపోతుంది లేదా ఆశ్చర్యార్థకం వచ్చేస్తుంది. కొన్నిసార్లు ఇలా జరుగుతుంది. కనుక జమాఖాతాను పెంచుకునే విధి - బిందువు. మరియు పోగొట్టుకునే మార్గం - పెద్ద లైన్ గీయటం, ప్రశ్నార్థకం పెట్టడం, ఆశ్చర్యార్థకం పెట్టడం. ఏది సహజమైనది? బిందువే కనుక విధి చాలా సహజమైనది - స్వమానం మరియు బాబా స్మృతి మరియు వ్యర్థవిషయాలకు బిందువు

Created by Universal Document Converter

పెట్టండి. బాబా ఇంతకు ముందు కూడా చెప్పారు - రోజూ అమృతవేళ మీకు మీరు మూడు బిందువుల యొక్క స్మృతి తిలకాన్ని పెట్టుకోండి అప్పుడు ఒక ఖజానా కూడా వ్యర్ధమవ్వదు. ప్రతి సమయం, ప్రతి ఖజానా జమ అవుతూ ఉంటుంది. బాప్‌దాదా పిల్లలందరి యొక్క ప్రతి ఖజానా జమ యొక్క చార్ట్ చూశారు, దానిలో ఏమి చూశారు? జమఖాతా ఎంత ఉండాలో అంత ఇప్పటి వరకూ కూడా లేదు. సమయం, సంకల్పం, మాట కూడా వ్యర్ధమవుతున్నాయి. నడుస్తూ, నడుస్తూ అప్పుడప్పుడు సమయం యొక్క గొప్పతనం ప్రత్యక్షరూపంలో తక్కువ ఉంటుంది. సమయం యొక్క గొప్పతనం సదా గుర్తు ఉంటే, ప్రత్యక్షంగా ఉంటే సమయాన్ని మరింత సఫలం చేసుకోగలరు. మొత్తం రోజంతటిలో సాధారణరూపంగా సమయం గడిచిపోతుంది. పొరపాటుగా కాదు కానీ సాధారణంగా గడిచిపోతుంది. అలాగే సంకల్పాలు కూడా చెడుగా రావటం లేదు కానీ వ్యర్ధంగా పోతున్నాయి. ఒక గంట యొక్క పరిశీలన చేసుకోండి, ప్రతి గంటలో సమయం మరియు సంకల్పం ఎంత సాధారణంగా వెళ్తున్నాయి? జమ అవ్వటంలేదు. మరలా బాప్‌దాదా సైగ కూడా చేస్తారు, కానీ బాప్‌దాదాకి కూడా చాలా నమ్మకం కలిగిస్తారు. బాబా! ఇటువంటి సంకల్పాలు కొంచెమే వస్తున్నాయి అంతే, ఇంకేమి లేవు, సంకల్పంలో కొద్దిగా వస్తుంది, సంపూర్ణం అయిపోతాము, సరి అయిపోతాము, ఇప్పుడింకా అంతిమ సమయం రాలేదు కదా, కొంచెం సమయం ఉంది కదా సమయానికి సంపన్నంగా అయిపోతాము అంటున్నారు. కానీ చాలా సమయం యొక్క జమ ఖాతా కావాలి అని బాప్‌దాదా చాలాసార్లు చెప్పారు. జమఖాతాను అంతిమంలో పూర్తి చేసుకుంటాము, సమయం వస్తే తయారైపోతాము అని అనకూడదు. చాలా సమయం యొక్క జమ ఖాతా చాలా సమయం నడుస్తుంది. వారసత్వం తీసుకోవటంలో అయితే అందరూ మేము లక్ష్మీనారాయణులుగా అవుతాం అని అంటున్నారు. త్రేతాయుగి అవుతారా అని చేతులు ఎత్తమని చెప్తే ఎవరూ ఎత్తరు, లక్ష్మీ నారాయణులుగా అవుతారా, అని అంటే అందరూ చేతులెత్తుతారు. ఒకవేళ చాలా సమయం యొక్క జమఖాతా ఉంటే పూర్తి వారసత్వం లభిస్తుంది. ఒకవేళ కొద్దిగా జమ అయితే పూర్తి వారసత్వం ఎలా లభిస్తుంది? అందువలన సర్వ ఖజానాలను ఎంత జమ చేసుకోగలరో అంత ఇప్పటి నుండి జమ చేసుకోండి. అయిపోతుంది, వచ్చేస్తాము ..... అని అనటం కాదు. చేయాల్సిందే - ఇదే ధృడత. అమృతవేళ స్మృతిలో కూర్చున్నప్పుడు, మంచి స్థితి కూర్చున్నప్పుడు లోలోపల మనస్సులో చాలా ప్రతిజ్ఞలు చేస్తున్నారు - ఇది చేస్తాము. అది చేస్తాము, అద్భుతం చేసి చూపిస్తాము .... ఇది మంచి విషయమే, శ్రేష్ట సంకల్పాలే చేస్తున్నారు కానీ ఈ ప్రతిజ్ఞలన్నింటినీ కర్మలోకి తీసుకురండి. కేవలం ప్రతిజ్ఞలు చేయకండి కానీ ప్రతిజ్ఞ ఏవైతే చేస్తున్నారో అవి మనసా, వాచా మరియు కర్మలోకి తీసుకురండి. పిల్లలు చాలా మంచి, మంచి సంకల్పాలు చేస్తున్నారు. ఆ సమయంలో బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఎందుకంటే ధైర్యం అయితే పెట్టుకుంటున్నారు కదా. ఇలా తయారవుతాము, ఇది చేస్తాము... ఇలా ధైర్యం చాలా మంచిగా పెట్టుకుంటున్నారు. కనుక ధైర్యానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కానీ కర్మలోకి వచ్చేసరికి అప్పుడప్పుడులోకి వచ్చేస్తున్నారు. ప్రతిజ్ఞ చేయటం చాలా సహజం కానీ కర్మలోకి తీసుకురావటం అంటే ప్రతిజ్ఞను నిలుపుకోవటం. ప్రతిజ్ఞలు చేసేవారు అయితే చాలామంది ఉన్నారు కానీ నిలుపుకోవటంలో నెంబర్‌వారీ అయిపోతున్నారు. కనుక సంకల్పం మరియు కర్మని, ప్లాన్ మరియు ప్రాక్టికల్ రెండింటినీ సమానంగా చేస్కోండి. చేసుకోగలరు కదా?

Created by Universal Document Converter

వ్యాపారదారులు వచ్చారు, వ్యాపారదారులకు వ్యాపారం చేయటం తెలుసు కదా! జమ చేసుకోవటం తెలుసు కదా! మరియు ఇంజనీర్స్ మరియు వైజ్ఞానికులు వచ్చారు, వైజ్ఞానికులు కూడా ప్రత్యక్షంలో పని చేస్తారు. మరియు ఎవరైతే గ్రామీణ విభాగం (రూరల్) వారు వచ్చారో బాప్‌దాదా వారిని పరిపాలకులు (రూలర్) అని అంటున్నారు ఎందుకంటే ఒకవేళ ఈ సేవ లేకపోతే ఎవరూ నడవలేరు. కనుక వచ్చినటువంటి మూడు విభాగాల వారు కర్మ చేసి చూపించేవారు, కేవలం చెప్పేవారు కాదు, చేసి చూపించేవారు. కనుక అందరూ ప్రతిజ్ఞను కర్మలో నిలుపుకునే ఆత్మలే కదా? లేక కేవలం ప్రతిజ్ఞ చేసేవారేనా? ప్రతిజ్ఞ సమయంలో అయితే బాప్‌దాదాకి ధైర్యాన్ని చూపించి సంతోషం చేసేస్తున్నారు. బాప్‌దాదా దగ్గర ప్రతి ఒక్క బిడ్డ యొక్క ప్రతిజ్ఞల ఫైల్ ఉంది. (వతనంలో) అక్కడ ప్రతిజ్ఞల ఫైల్ పెట్టుకోవడానికి స్థలం లేదా అలమారా కావలసిన పనే లేదు.అప్పుడప్పుడు బాప్‌దాదా తన యొక్క అలౌకిక టి.వి అకస్మాత్తుగా పెడ్తారు. ఎప్పుడూ పెట్టరు కానీ అప్పుడప్పుడు పెడ్తారు అప్పుడు అన్నీ వినిపిస్తాయి. పరస్పరం మాట్లాడుకునే విషయాలు కూడా వింటారు. అందువలనే బాప్‌దాదా చెప్తున్నారు - వ్యర్థాన్ని జమ ఖాతాలోకి మార్చుకోండి.

బ్రాహ్మణులు అంటే అలౌకికమైనవారు. బ్రాహ్మణజీవితం యొక్క గొప్పతనం చాలా ఉన్నతం! ప్రాప్తులు చాలా ఉన్నతం! స్వమానం చాలా ఉన్నతం! మరియు సంగమయుగి సమయంలో బాబా వారిగా అవ్వటం ఎంతో ఉన్నతోన్నతమైన కోటానుకోట్ల భాగ్యం! అందువలన ప్రతి ఖజానాకి గొప్పతనం ఇవ్వండి అని బాప్‌దాదా చెప్తున్నారు. ఉపన్యాసంలో ఇతరులకు సంగమయుగం గురించి ఎంత మహిమ చెప్తారు! ఒకవేళ మీకు ఎవరైనా సంగమయుగం యొక్క మహిమ గురించి చెప్పమని టాఫిక్ ఇస్తే ఎంత సమయం చెప్పగలరు? ఒక గంట చెప్పగలరా? టీచర్స్ చెప్పండి? చెప్పగలవారు చేతులు ఎత్తండి? ఇతరులకు గొప్పతనాన్ని చెపున్నారు మరియు మీకు కూడా బాగా తెలుసు. మీకు తెలియదు అని అయితే బాప్‌దాదా చెప్పటం లేదు. ఇతరులకు చెప్పగలుగుతున్నారంటే మీకు తెలుసు కాబట్టే చెప్తున్నారు. కానీ ఏమవుతుందంటే అది గుప్తం అయిపోతుంది. స్మృతి ప్రత్యక్ష రూపంలో ఉండాలి. ఇది అప్పుడప్పుడు తక్కువ అయిపోతుంది, అప్పుడప్పుడు ఎక్కువ అవుతుంది. మీ ఈశ్వరీయ నషాను ప్రత్యక్షం చేయండి. నేను ఆవిధంగా అయిపోయాను .... అనుకోకండి. ప్రత్యక్షంలో కనిపించాలి. నిశ్చయం ఉంది కానీ నిశ్చయానికి గుర్తు - ఆత్మికనషా! సమయం అంతా నషా ఉండాలి. నేను ఎవరు? అనే ఆత్మికనషా ఉండాలి. ఈ నషా ప్రత్యక్షరూపంలో ఉంటే ప్రతి సెకను జమ అవుతూ ఉంటుంది.

ఈరోజు బాప్‌దాదా జమాఖాతాను చూస్తున్నారు అందువలన ఈరోజు విశేషంగా ధ్యాసను ఇప్పిస్తున్నారు - సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. తెలిసిపోతుంది కదా, సమయానికి తయారయిపోతాము అని అనుకోకండి. సమయం సరి చేసేస్తుంది, సమయానికి అయిపోతుంది.... ఇలా సమయాన్ని ఎవరైతే ఆధారంగా తీసుకుంటారో వారికి టీచర్ ఎవరు అయ్యారు? సమయమా లేక స్వయం పరమాత్మ అయ్యారా? పరమాత్మ ద్వారా సంపన్నంగా తయారు కాలేకపోయారు, సమయం సంపన్నం చేసింది అంటే ఏమంటారు? మీ శిక్షకులు సమయమా లేక పరమాత్మయా? కనుక డ్రామానుసారం ఒకవేళ సమయం మీకు నేర్పిస్తుంది లేక సమయం ఆధారంగా పరివర్తన అయితే ప్రాలబ్దం కూడా సమయం ఆధారంగానే లభిస్తుంది అనేది బాప్‌దాదాకి తెలుసు ఎందుకంటే సమయం టీచర్ అయ్యింది. సమయం మీ కోసం ఎదురుచూస్తుంది. మీరు సమయం కోసం

Created by Universal Document Converter

ఎదురుచూడకండి. అది రచన, మీరు మాస్టర్ రచయిత. కనుక రచయిత గురించి రచన ఎదురుచూడాలి కానీ మాస్టర్ రచయితలైన మీరు సమయం కోసం ఎదురుచూడకండి. మీకు కష్టం ఏమి ఉంది? సహజాన్ని స్వయమే కష్టంగా చేసుకుంటున్నారు. నిజానికి కష్టం కాదు కానీ కష్టంగా చేసుకుంటున్నారు. బాబా చెప్తున్నారు - బరువు ఏదైనా ఉంటే నాకు ఇచ్చేయండి అని కానీ ఇవ్వటం రావటంలేదు. బరువు ఎత్తుకుంటున్నారు, అలసిపోతున్నారు కూడా! ఏమి చేయము, ఎలా చేయము అని మరలా బాబాని నిందిస్తున్నారు. మీపై బరువు ఎందుకు పెట్టుకుంటున్నారు? మీ భారాలన్నీ బాబాకి అర్పించండి అని బాబా అవకాశం ఇస్తున్నారు కానీ 63 జన్మల నుండి బరువు ఎత్తే అలవాటు అయిపోయింది కదా! కనుక అలవాటు కారణంగా బలహీనం అయిపోతున్నారు. అందువలన శ్రమ చేయవలసి వస్తుంది. అప్పుడప్పుడు సహజం, అప్పుడప్పుడు కష్టం అవుతుంది. ఏ కార్యం అయినా అయితే కష్టం అవుతుంది లేదా సహజం అవుతుంది కానీ అప్పుడప్పుడు కష్టం, అప్పుడప్పుడు సహజం ఎందుకు అవుతుంది? ఏదో కారణం ఉంటుంది కదా? కారణం ఏమిటంటే అలవాటుతో బలహీనం అయిపోతున్నారు. మరియు బాప్‌దాదాకి పిల్లలు శ్రమ చేయటం చాలా పెద్ద విషయంగా అనిపిస్తుంది. మంచిగా అనిపించటంలేదు. మాస్టర్ సర్వశక్తివంతులు కానీ శ్రమ చేస్తున్నారు! మీకు ఇచ్చిన టైటిల్ ఏమిటి? కష్టయోగులా లేక సహజయోగులా? లేకపోతే మేము సహజ యోగులం కాదు అని మీ టైటిల్ మార్చేసుకోండి. అప్పుడప్పుడు సహజ యోగి, అప్పుడప్పుడు కష్టయోగులా? యోగం అంటే ఏమిటి? కేవలం స్మృతి చేయటమే కదా! శక్తిశాలి యోగం ముందు కష్టం ఏమి ఉండదు. యోగం అంటే సంలగ్నతా అగ్ని, అగ్ని ఎంత కఠిన వస్తువునైనా పరివర్తన చేసేస్తుంది. లోహం కూడా మలవబడుతుంది. మరయితే ఈ సంలగ్నతా అగ్ని కష్టాన్ని సహజం చేయలేదా? కొంతమంది పిల్లలు చాలా మంచి, మంచి విషయాలు చెప్తున్నారు, బాబా! ఏమి చేయము వాయుమండలం అలా ఉంది, సహయోగులు అలా ఉన్నారు, హంసలు, కొంగలు ఉన్నారు, ఏమి చేయము పాత కర్మలఖాతా! ఇలా చాలా మంచి, మంచి విషయాలు చెప్తారు. బ్రాహ్మణాత్మలైన మీరు ఏమి కాంట్రాక్ట్ తీసుకున్నారు? అని బాబా అడుగుతున్నారు విశ్వపరివర్తన యొక్క కాంట్రాక్ట్ తీసుకున్నారు కదా? విశ్వపరివర్తన చేసేవారు తమ కష్టాన్ని తొలగించుకోలేరా?

కనుక ఈరోజు ఏమి చేస్తారు? జమాఖాతాను పెంచుకోండి అప్పుడు సహజయోగి అని ఏదైతే చెప్తున్నారో దానిని జీవితం. సంగమయుగం మజాల యుగం, బరువు ఎత్తుకునే యుగం కాదు. బరువు దిగిపోయే యుగం. కనుక పరిశీలించుకోండి - జ్ఞానమనే దర్పణంలో మీ అదృష్టరేఖను బాగా చూసుకోండి. దర్పణం ఉంది కదా? లేదా? పగిలిపోలేదు కదా? అందరికీ దర్పణం లభించిందా? మాతలకు దర్పణం లభించిందా లేక ఎవరైనా దొంగలించేసారా? పాండవులు అయితే సంభాళించుకోవడంలో తెలివైనవారు కదా? దర్పణం ఉందా? చేతులు అయితే మంచిగా ఎత్తారు. మంచిది! అదృష్ట రేఖను చూసుకోండి మరియు సదా మీ అదృష్ట చిత్రాన్ని చూసుకుంటూ ఓహో నా అదృష్టం! ఓహో నా బాబా! ఓహో నా పరివారం! పరివారం కూడా ఓహో! ఓహో!! వీరు చాలా ఓహో, ఓహో, వీరు కొద్దిగా ఇలాంటి వారు అనకూడదు. ఓహో నా పరివారం, ఓహో నా భాగ్యం, ఓహో నా బాబా! బ్రాహ్మణజీవితం అంటే ఓహో, ఓహో అనాలి. అయ్యో, అయ్యో కాదు. శారీరక వ్యాధిలో కూడా అయ్యో, అయ్యో అనడం తాము ఓహో, ఓహో

Created by Universal Document Converter

అనాలి. ఇది కూడా బరువును దించుతుంది. మీ బరువు 10 శాతం నుండి 3,4 శాతం దిగిపోయినా కానీ మంచిదేనా లేక అయ్యో, అయ్యయ్యో్నా? అయ్యో నా పాత్ర ఇంతే, నన్ను వ్యాధి వదలటం లేదు ఇలా అయ్యో అయ్యయ్యో అంటున్నారు. వ్యాధి మిమ్మల్ని వదులుతుందా లేక మీరు వ్యాధిని వదలాలా? ఓహో, ఓహో అంటూ ఉంటే వ్యాధి కూడా సంతోషం అయిపోతుంది. ఎవరినైనా మహిమ చేసేటప్పుడు ఓహో ఓహో అని అంటారు కదా అలాగే వ్యాదికి కూడా ఓహో ఓహో అనండి. అయ్యో! ఇది నా దగ్గరికే ఎందుకు వచ్చింది, నాకే ఖాతా ఉంది! అనుకోకండి. ప్రాప్తి ముందు ఖాతా ఏమి కాదు. ప్రాప్తులను ఎదురుగా ఉంచుకోండి మరియు కర్మలఖాతాను ఎదురుగా ఉంచుకోండి అప్పుడు ఏమనిపిస్తుంది? చాలా చిన్న విషయంగా అనిపిస్తుంది. బ్రాహ్మణ జీవితంలో ఏది జరిగినా కానీ శుభం రూపంలో చూడండి. అశుభాన్ని శుభంలోకి మార్చుకోవటం వస్తుంది కదా? అశుభం మరియు శుభం యొక్క కోర్స్ కూడా బాగా చేస్తారు కదా! కనుక ఆ సమయంలో మీకు మీరు కోర్స్ చేసుకోండి అప్పుడు కష్టం సహజం అయిపోతుంది. ‘ కష్టం ’ అనే మాట బ్రాహ్మణుల నిఘంటువులో ఉండకూడదు. మంచిది – ఏ ఖాతా ఉన్నా, ఆత్మతో, శరీరంతో లేదా ప్రకృతితో ఉన్నా కానీ ఎందుకంటే ప్రకృతి యొక్క ఈ పంచతత్వాలు కూడా ఒకొక్కసారి కష్టాన్ని అనుభవం చేయిస్తాయి. కనుక ఏ కర్మలఖాతా అయినా కానీ యోగాగ్నిలో భస్మం చేసుకోండి. ఏమి చేయాలో అర్ధమైందా? జమాఖాతాను పెంచుకోండి. మాటలు కూడా సాధారణ మాటలు కాదు, మాటలలో కూడా రకరకాల భావనలు, రకరకాల భావాలు ఉంటాయి. మరియు మాట ద్వారా భావం మరియు భావన తెలుస్తుంది. కనుక సదా ఏ మాట మాట్లాడినా దానిలో ఆత్మికభావం మరియు శుభ భావన లేదా శ్రేష్టభావన ఉండాలి. మాట కూడా మరియు భావన కూడా ఉండాలి. ఈర్ష్య, అసహ్యం, ద్వేషం .... ఇవన్నీ మాయా భావనలు. సదా శుభభావం మరియు భావన ఉండాలి. ఇలా ఉన్నారా? పరిశీలించుకోవాలి. సమయం యొక్క ఖజానా, మాట యొక్క ఖజానా, సంకల్పాల ఖజానా, శక్తుల ఖజానా, జ్ఞాన ఖజానా, గుణాల ఖజానా... ఇలా ఒకొక్క ఖజానాను పరిశీలించుకోండి. ఎందుకంటే ప్రతి ఖజానా యొక్క ఖాతా జమ చేసుకోవాలి. సర్వఖజానాల ఖాతా నిండుగా ఉంటేనే పూర్తి మార్కులు పొందినట్లు అంటే పాస్‌విత్‌ఆనర్ అని అంటారు. ఒక ఖజానా తక్కువ జమ అయితే ఏంటి అని అనుకోకండి. పాస్‌విత్‌ఆనర్ అవ్వాలంటే సర్వఖజానాల ఖాతా నిండుగా ఉండాలి.

బాప్‌దాదా ఎదురుగా కూర్చున్న మిమ్మల్నే చూడటం లేదు, దేశ, విదేశాలలో ఉన్న పిల్లలందరినీ చూస్తున్నారు. అందరూ సన్ముఖంగా లేరు కానీ మనస్సులో ఉన్నారు. ఈరోజు మీరు సన్ముఖంగా ఉన్నారు, రేపు ఇంకొకరు ఉంటారు. అలాగని బాప్‌దాదా మిమ్మల్ని చూడటంలేదు అనుకోకండి. వారు మనస్సులో ఉన్నారు మరియు మీరు ఎదురుగా ఉన్నారు. అలాగని మీరు మనస్సులో లేరు అని కాదు, ఎదురుగా ఉన్నందుకు గొప్పతనం ఉంటుంది కదా! అర్ధమైందా! మంచిది!

వ్యాపారదారులు చేతులెత్తండి! వ్యాపారదారులు ఏమి ఆలోచిస్తున్నారు? విశేషంగా మీకు అవకాశం లభించింది. వ్యాపారదారులను బాబాతో కూడా వ్యాపారం చేయించండి. మీరు వ్యాపారం చేశారు మంచిదే కానీ ఇతరులచే కూడా బాబాతో వ్యాపారం చేయించండి. ఎందుకంటే ఈరోజుల్లో వ్యాపారదారు లందరు చాలా ఆందోళనతో ఉన్నారు. ఎందుకంటే సమయానుసారంగా వ్యాపారం

Created by Universal Document Converter

దిగజారిపోతుంది. అందువలన ఎంత ధనం ఉన్నా కానీ ఆ ధనంతో పాటు ఏమవుతుందో? అనే చింత ఉంది. కనుక వారిని చింత నుండి తొలగించి అవినాశి ఖజానా యొక్క గొప్పతనాన్ని చెప్పండి. కనుక చిన్న వ్యాపారదారులు అయినా, పెద్ద వ్యాపారదారులు అయినా వచ్చిన వ్యాపారదారులందరూ మీ తోటివారికి సంతోషానికి మార్గం చెప్పండి. ఇక్కడికి వచ్చిన వ్యాపారదారులకు చింత ఉందా? ఏమవుతుందో, ఎలా అవుతుందో ఈ చింత ఉందా! చింత లేకపోతే చేతులెత్తండి. రేపు ఏమైనా జరిగితే నిశ్చింతా చక్రవర్తిగా ఉంటారా? వ్యాపారదారులు నిశ్చింతా చక్రవర్తులేనా? కొద్దిమందే చేతులెత్తారు. కొద్దికొద్దిగా చింత ఉన్నవారు చేయి ఎత్తగలరా? లేక సిగ్గుపడతారా? బాప్‌దాదా అయితే నిశ్చింతా చక్రవర్తులు అని బిరుదునిచ్చారు. విషయాలు రావటం అయితే తప్పదు వస్తాయి కానీ ఎప్పుడైనా ఇటువంటి విషయం వస్తే మీరు నిశ్చింతా పురానికి వెళ్ళిపోవాలి. నిశ్చింతాపురంలో కూర్చుంటే చక్రవర్తిగా కూడా అయిపోతారు మరియు నిశ్చింతాపురంలో కూడా ఉంటారు. పాత ప్రపంచం వెళ్ళిపోవాలి, క్రొత్త ప్రపంచం రావాలని మీరే ఆహ్వానించారు కదా! మరయితే ఎలా వస్తుంది? అలజడి అయితేనే పాత ప్రపంచం వెళ్ళిపోతుంది కదా! కనుక ఏమై పోయినా కానీ మీరు నిశ్చింతగా ఉండాలి. పాత ప్రపంచం వెళ్ళిపోవాలని మీరే ఆహ్వానించారు కదా, మరయితే పాత ప్రపంచంలో మరియు పాత ఇంట్లో ఏం జరుగుతుంది? ఒకొక్కసారి ఒకటి ఊడిపోతుంది, ఒక్కొక్కసారి ఒకటి పడిపోతుంది కనుక ఇది జరిగేదే కొత్తదేమీ కాదు. ప్రతి విషయంలో బ్రహ్మాబాబా కొత్తదేమీ కాదు అని అనేవారు. జరగవలసిందేదో జరుగుతుంది కానీ మనం నిశ్చింతాచక్రవర్తులం. ఇటువంటి నిశ్చింతా చక్రవర్తులేనా? నిశ్చింతా చక్రవర్తులు అయితే దివాళా తీసేవారు కూడా రక్షించబడతారు. చింతలో ఉండి సరైన నిర్ణయం తీసుకోలేకపోతే ఒక్కరోజులోనే ఎలా ఉండేవారు ఎలా అయిపోతారో తెలుసు కదా! అందువలన నిశ్చింతగా ఉంటే మంచిగా నిర్ణయం తీసుకోగలరు అప్పుడు రక్షించబడతారు. ఇప్పటి ఈ సమయాన్ని అనుసరించి ఇది చేయాలా, వద్దా అనే ప్రేరణ కూడా అందుతుంది. అందువలన చింత ఉంటే వ్యాపారం కూడా పడిపోతుంది మరియు మీ స్థితి కూడా పోతుంది. అందువలన సదా నిశ్చింతా చక్రవర్తులం అని గుర్తు పెట్టుకోండి. అప్పుడు చింత విషయం కూడా మారిపోతుంది. ధైర్యాన్ని వదలకండి, మానసికంగా బలహీనం అవ్వకండి. ధైర్యం ద్వారా బాబా సహాయం లభిస్తూ ఉంటుంది. మీకు సహాయం చేయడానికి బంధించబడి ఉన్నారు. కానీ ధైర్యహీనులకు సహాయకారి కాదు. బాబా సహాయం మాకు లభించలేదు అని మీరు అనుకుంటారు కానీ అసలు నాకు ధైర్యం ఉందా అని ముందు మీరు ఆలోచించండి. ధైర్యం పిల్లలది, సహాయం బాబాది. సగం మాటను పట్టుకోకండి. బాబా సహాయం కావాలి కదా అని. కానీ ధైర్యం పెట్టుకున్నారా? మానసికంగా బలహీనం అవ్వకుండా ధైర్యం పెట్టుకుని నడిస్తే గుప్తంగా సహాయం అందుతూనే ఉంటుంది. అయితే చెప్పండి - ఎవరు మీరు? వ్యాపారదారులు అందరూ చెప్పండి ఎవరు మీరు? నిశ్చింతా చక్రవర్తులేనా? దీనిని గుర్తు ఉంచుకోవాలి. ధైర్యాన్ని ఎప్పుడూ వదలకూడదు, ఏమై పోయినా కానీ సహాయం లభిస్తుంది. కానీ సగమే గుర్తు పెట్టుకోకండి, పూర్తిగా గుర్తు ఉంచుకోండి. మంచిది. మాతలు వ్యాపారులు కాదా? (అవును) అయితే మాతలు నిశ్చింతా చక్రవర్తులేనా? నౌకరుగా కాకూడదు. యజమాని మరియు చక్రవర్తి అయ్యి ఉండాలి. చింత ఉంటే ఉదాసీనంగా ఉంటారు.

Created by Universal Document Converter

ఉదాశీనంగా అవ్వటం అంటే దాసి అవ్వటం. అందువలన చక్రవర్తిగా అవ్వాలి. మంచిది. మొదటిసారి వచ్చిన క్రొత్త క్రొత్త వారు చేతులు ఎత్తండి! డ్రామానుసారం ఇప్పుడు వచ్చారు కానీ బాప్‌దాదా యొక్క స్లోగన్ స్మృతి ఉందా? లాస్ట్ సో ఫాస్ట్; ఫాస్ట్‌గా (వేగంగా) వెళ్ళి ఫస్ట్ రావచ్చు, అవకాశం ఉంది. ఫస్ట్‌కి వెళ్ళగలరా? కానీ జమ ఖాతాను ఎక్కువలో ఎక్కువగా పెంచుకోండి. మీ భాగ్యం స్మృతి ఉంటుంది కదా! విశేషంగా కొత్తవారికి చెప్తున్నాను. ఎవరికైతే భాగ్యం స్మృతి ఉంటుందో వారు చేతులు ఎత్తండి! మంచిది - ఎవరైతే ఒక సెకనులో మీ సంకల్పాలను ఎక్కడ కావాలంటే అక్కడ, ఏది కావాలంటే అదే ఆలోచించగలం అని భావించే వారు చేతులు ఎత్తండి! మనస్సు ఒక్క సెకనులో కంట్రోల్ అయిపోవాలి. సెకనులో ఇలా అవుతుందా? అలా చేయగలిగితే చేతులు ఎత్తండి! అవుతుంది అని చెప్పేయటం కాదు, కంట్రోల్ అయితేనే చేతులెత్తండి. మంచిది. చేతులు ఎత్తని వారికి ఒక నిమిషం పడుతుందా? లేక దానికంటే కూడా ఎక్కువ పడుతుందా? ఇప్పుడు ఈ అభ్యాసం చాలా అవసరం ఎందుకంటే అంతిమ సమయంలో ఈ అభ్యాసం చాలా పనికొస్తుంది. ఈ శరీరం యొక్క అవయవాలైన చేతులు, కాళ్ళను సెకనులో ఎక్కడికి తీసుకువెళ్ళాలంటే అక్కడికి తీసుకు వెళ్తున్నారు. అదేవిధంగా మనస్సు మరియు బుద్ధిని కూడా నావి అని అంటున్నారు కదా! మనస్సుకి అధికారులు అయినప్పుడు ఈ సూక్ష్మ కర్మేంద్రియాలపై అదుపు ఎందుకు లేదు? సంస్కారాలపై కూడా కంట్రోల్ ఉండాలి. ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే అలా ఈ అభ్యాసం పక్కాగా ఉంటేనే పాస్‌విత్‌హానర్ అవుతారు. అవ్వాల్సింది లక్ష్మీనారాయణులుగా కనుక రాజ్యాన్ని కంట్రోల్ చేసేముందు స్వరాజ్యాధికారి అయినప్పుడే రాజ్యాధికారి అవుతారు. దీనికి కూడా సాధనం ఇదే - జమాఖాతాను పెంచుకోండి. అర్థమైందా! మంచిది. ఈ వాయుమండలంలో, మధువనంలో కూర్చున్నారు. మధువనం యొక్క వాయుమండలం శక్తిశాలి, ఈ వాయుమండలంలో ఈ సమయంలో మనస్సుని అదుపు చేయగలరా? నిమిషంలో చేయండి లేదా సెకనులో చేయండి కానీ అసలు చేయగలుగు తున్నారా? పరంధామ నివాసి అయిపోమని మనస్సుకి ఆజ్ఞ ఇవ్వండి. మనస్సు ఆజ్ఞను పాటిస్తుందో, లేదో చూడండి. (వ్యాయామం) మంచిది.

**నలువైపుల ఉన్న సర్వఖజానాలకు యజమాని అయిన పిల్లలకు, సదా కష్టాన్ని సెకనులో పరివర్తన చేసుకునే సదా సహజయోగులకు, సదా సమయం, సంకల్పం, మాట, కర్మని శ్రేష్ఠంగా తయారు చేసుకునేవారికి, సదా పొదుపు ఖాతాను పెంచుకునేవారికి, సదా మనస్సు యొక్క యజమానులకు, మనస్సు, బుద్ధి, సంస్కారాలను ఆర్డర్‌లో నడిపించేవారికి, ఈ విధమైన స్వరాజ్యాధికారి పిల్లలకు, దేశంలో ఉన్నా, విదేశాలలో ఉన్నా కానీ మనస్సుతో దూరంగా లేరు ఈవిధంగా నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సంకల్పశక్తి యొక్కగొప్పతనాన్ని తెలుసుకుని దానిని పెంచుకోండి మరియు ప్రయోగంలోకి తీసుకురండి ..... 15-12-99

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి తన యొక్క నలువైపుల ఉన్న శ్రేష్టపిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎందుకంటే విశ్వంలోని ఆత్మల కంటే పిల్లలైన మీరు శ్రేష్టమైనవారు అంటే ఉన్నతమైనవారు. ప్రపంచంలో ఉన్నత మైనవారు అని వారు అంటారు కానీ అది ఒక జన్మకోసమే కానీ పిల్లలైన మీరు కల్పం అంతటిలో శ్రేష్టమైనవారు. కల్పమంతా మీరు శ్రేష్టంగా ఉంటారు. తెలుసు కదా? మీ అనాది కాలాన్ని చూడండి - అనాది కాలంలో కూడా ఆత్మలైన మీరందరు బాబాకి సమీపంగా ఉండేవారు. చూస్తున్నారు కదా, అనాది రూపంలో బాబాతో పాటు సమీపంగా ఉండే శ్రేష్ట ఆత్మలు. అందరూ ఉంటారు కానీ మీ స్థానం చాలా సమీపమైనది. కనుక అనాది రూపంలో కూడా ఉన్నతోన్నతమైనవారు. ఆది కాలంలో పిల్లలందరు దైవీపదవితో దేవతా రూపంలో ఉంటారు. మీ దైవీ స్వరూపం స్మృతి ఉందా? ఆది కాలంలో సర్వప్రాప్తి స్వరూపులు; తనువు, మనస్సు, ధనం మరియు జనం నాలుగు స్వరూపాలలో శ్రేష్టమైనవారు. సదా సంపన్నులు, సర్వప్రాప్తి స్వరూపులు. ఈవిధమైన దైవీపదవి మరే ఆత్మలకి లభించదు. ధర్మాత్మలైనా, మహాత్మలైనా కానీ ఈవిధమైన సర్వ ప్రాప్తులతో శ్రేష్టంగా, అప్రాప్తి యొక్క గుర్తులు లేకుండా ఎవరూ అనుభవం చేసుకోలేరు. మధ్యకాలంలోకి రండి; మధ్యకాలంలో కూడా ఆత్మలైన మీరు పూజ్యులుగా అవుతున్నారు. మీ జడచిత్రాలు పూజింపబడుతున్నాయి. ఈవిధమైన విధిపూర్వక పూజ ఎవరికీ జరగదు. పూజ్యాత్మలకు జరిగేటంత విధిపూర్వక పూజ మరెవరికైనా జరుగుతుందా, ఆలోచించండి! ప్రతి కర్మకి పూజ జరుగుతుంది ఎందుకంటే కర్మయోగిగా అవుతున్నారు. కనుక పూజ కూడా ప్రతి కర్మకి జరుగుతుంది. ధర్మాత్మలను, మహాత్మలను కూడా మందిరంలో పెడతారు కానీ విధిపూర్వక పూజ జరగదు. కనుక మధ్యకాలంలో కూడా మీరు ఉన్నతమైనవారు అంటే శ్రేష్టమైనవారు. వర్తమాన అంతిమకాలానికి రండి. అంతిమకాలం ఇప్పుడు సంగమయుగంలో కూడా శ్రేష్టమైనవారు. మీ శ్రేష్టత ఏమిటి? స్వయం పరమాత్మ మరియు ఆది ఆత్మ అంటే బాప్‌దాదా ఇద్దరి ద్వారా పాలన పొందుతున్నారు మరియు చదువు కూడా చదువుకుంటున్నారు, వెనువెంట సద్గురువు ద్వారా శ్రీమతం తీసుకునే అధికారి అయ్యారు. కనుక అనాదికాలం, ఆదికాలం మరియు ఇప్పుడు అంతిమకాలంలో కూడా ఉన్నతమైనవారు, శ్రేష్టమైనవారు. ఇంత నషా ఉంటుందా?

ఈ స్మృతిని ప్రత్యక్షం చేయండి అని బాప్‌దాదా చెప్తున్నారు. మనస్సులో, బుద్ధిలో ఈ ప్రాప్తిని మరలా మరలా గుర్తు చేసుకోండి. స్మృతిని ఎంతగా ప్రత్యక్షంగా ఉంచుకుంటారో అంతగా ఆ స్మృతి ద్వారా ఆత్మికనషా ఉంటుంది, సంతోషం ఉంటుంది, శక్తిశాలిగా అవుతారు. ఇంత ఉన్నత ఆత్మగా అయ్యారు. ఈ నిశ్చయం పక్కాగా ఉందా? మేమే ఉన్నతంగా, శ్రేష్టంగా అయ్యాము మరియు సదా అవుతూ ఉంటాము అనే నషా ఉందా? నిశ్చయం పక్కాగా ఉంటే చేతులు ఎత్తండి! టీచర్స్ కూడా ఎత్తారు. మాతలు సదా సంతోషపు ఊయలలో ఊగుతున్నారు కదా! ఊగుతున్నారా! మాతలకి చాలా నషా ఉంటుంది, ఏ నషా ఉంటుంది? మా కోసం బాబా వచ్చారు అనే నషా ఉంది కదా! ద్వాపరయుగం నుండి అందరూ క్రిందకి పడేసారు, అందువలన మాతలంటే బాబాకి చాలా ప్రేమ మరియు విశేషంగా మాతలకోసమే బాబా వచ్చారు. సంతోషపడుతున్నారు కానీ సదా

Created by Universal Document Converter

సంతోషంగా ఉండాలి. ఇప్పుడు చేతులు ఎత్తుతున్నారు మరలా రైల్లో వెళ్ళిన తర్వాత కొద్ది కొద్దిగా నషా దిగిపోకూడదు. సదా ఏకీరసంగా, అవినాశి నషా ఉండాలి. అప్పుడప్పుడు ఉండే నషా కాదు, సదాకాలిక నషా సదా సంతోషాన్నిస్తుంది. మాతలైన మీ ముఖం దూరం నుండే ఆత్మికగులాబి వలె కనిపించే విధంగా ఉండాలి. ఎందుకంటే ఈ విశ్వవిద్యాలయం యొక్క ఒక విషయం అందరికీ ఇష్టం అనిపిస్తుంది, ఒక విశేషత కనిపిస్తుంది అదేమిటంటే మాతలు ఆత్మిక గులాబీల వలె సదా వికసించిన పుష్పాలుగా ఉంటారు మరియు మాతలే బాధ్యత తీసుకుని ఇంత పెద్ద కార్యం చేస్తున్నారు అని. మహా మండలేశ్వరులు అయినా కానీ వారు కూడా అనుకుంటున్నారు - ఇక్కడ మాతలే నిమిత్తమై ఇంత శ్రేష్ఠ కార్యాన్ని సహజంగా నడిపిస్తున్నారని. మాతలకోసం చెప్తారు - ఇద్దరు మాతలు కలిసి ఏదైనా కార్యం చేయాలన్నా చాలా కష్టం అని. ఇది నిజం కాదు కానీ అలా అంటారు. కానీ ఇక్కడ నిమిత్తులు ఎవరు? మాతలే కదా! ఎవరైనా కలుసుకోవడానికి వస్తే ఏమి అడుగుతారు? మాతలే నడిపిస్తున్నారా, పరస్పరం పోట్లాడుకోవటం లేదా? గొడవలు పెట్టుకోవటం లేదా? అని అడుగుతారు. కానీ వీరు సాధారణమాతలు కాదు, పరమాత్మ ద్వారా తయారైన ఆత్మలు, మాతలు, పరమాత్మ వరదానం వీరిని నడిపిస్తుంది అని వారికేమి తెలుసు! మాతలకేనా గౌరవం మాకు ఏమీ లేదా అని పాండవులు అనుకోకండి. పంచ పాండవులు అని మీ గురించి కూడా మహిమ ఉంది కదా! శక్తులతో పాటు 7 దివ్యశక్తులను మరియు వారితో పాటు ఒక పాండవుడిని కూడా చూపిస్తారు. పాండవులు లేకుండా మాతలు కూడా నడిపించలేరు, మాతలు లేకుండా పాండవులు నడిపించలేరు. రెండు భుజాలు కావాలి. కానీ మాతలను చాలా క్రిందకి పడేసారు కదా. అందువలన బాబా మాతల గురించి ప్రపంచం వారు ఏదైతే అసంభవం అని అన్నారో దానిని సంభవం చేసి చూపిస్తున్నారు. మాతలను చూసి మీకు సంతోషంగా ఉంది కదా? లేక లేదా? సంతోషమే కదా? ఒకవేళ బాబా మాతలను నిమిత్తం చేయకపోతే క్రొత్త జ్ఞానం, క్రొత్త పద్ధతి కారణంగా పాండవులను చూసి చాలా కొట్లాటలు జరిగేవి. ఇది క్రొత్త జ్ఞానం, క్రొత్త విషయాలు కదా అందువలన మాతలు ఢాలు వంటివారు. కానీ అక్కయ్యలతో పాటు అన్నయ్యలు సదా తోడుగానే ఉంటారు. పాండవులు మరియు మాతలు తమ తమ కార్యాలలో ముందు. ఇద్దరి సలహాల ద్వారా నిర్విఘ్నంగా ప్రతి కార్యం జరుగుతుంది. బాప్‌దాదా ప్రతి రోజు పిల్లల యొక్క రకరకాల కార్యాలు చూస్తూ ఉంటారు. కొత్త, కొత్త ప్లాన్స్ తయారవుతూ ఉంటాయి. సమయం అందరికీ స్మృతి ఉందా? ఉందా స్మృతి? 99వ సం॥రం అనే విషయం కూడా పూర్తి అయిపోయింది. 99 వచ్చేసింది, 99 వచ్చేసింది అని అనుకునేవారు కానీ మీ అందరూ సేవ చేయడానికి, నిర్విఘ్నంగా ఉండడానికి ఈ సంవత్సరం లభించింది, 99 సం॥రంలోనే మౌన భట్టీలు చేస్తున్నారు కదా! ప్రపంచం అంతా భయపడుతుంది, కానీ వారు ఎంత భయపడుతున్నారో మీరు అంత స్మృతి యొక్క లోతులకి వెళ్తున్నారు. మనస్సు యొక్క మౌనం అంటే జ్ఞాన సాగరం యొక్క లోతులకి వెళ్ళటం మరియు క్రొత్త, క్రొత్త అనుభవాలనే రత్నాలను తీసుకురావటం. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా సైగ చేసారు - అన్నింటికంటే గొప్ప ఖజానా, వర్తమానం మరియు భవిష్యత్తుని తయారుచేసే శ్రేష్ఠఖజానా - శ్రేష్ఠ సంకల్పాల ఖజానా. సంకల్పశక్తి చాలా గొప్పశక్తి, పిల్లలైన మీ దగ్గర ఉన్నది - శ్రేష్ఠసంకల్పశక్తి. సంకల్పాలు అయితే అందరి దగ్గర ఉంటాయి కానీ శ్రేష్ఠశక్తి, శుభభావన, శుభకామన యొక్క సంకల్పశక్తి, మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేసే శక్తి ఇవి

Created by Universal Document Converter

దగ్గరే ఉంటాయి. ఎంత ముందుకు వెళ్తూ ఉంటారో అంతగా ఈ సంకల్పశక్తిని ఎంతగా జమ చేసుకుంటూ ఉంటారు, వ్యర్ధంగా పోగొట్టుకోరు. వ్యర్ధంగా పోవటానికి ముఖ్య కారణం - వ్యర్ధసంకల్పాలు. బాప్‌దాదా చూసారు - ఎక్కువమంది పిల్లలలో రోజంతటిలో ఇప్పటికీ వ్యర్ధం ఉంది. ఎలా అయితే స్థూల ధనాన్ని పొదుపుగా ఉపయోగించే వారు సదా సంపన్నంగా ఉంటారు మరియు వ్యర్ధంగా పోగొట్టుకునేవారు ఎక్కడో అక్కడ మోసపోతారు. అదేవిధంగా శ్రేష్టసంకల్పంలో ఎంత శక్తి ఉందంటే దాని ద్వారా మీ గ్రహణ శక్తి, తరంగాలను అందుకునే శక్తి చాలా పెరుగుతుంది. వైర్‌లెస్, టెలిఫోన్ మొదలైన విజ్ఞాన సాధనాలు ఏవిధంగా పని చేస్తాయో అదేవిధంగా ఈ శుద్ధ సంకల్పాల ఖజానా కూడా కార్యం చేస్తుంది. లండన్‌లో ఉన్న ఏ ఆత్మ యొక్క తరంగాలు అయినా మీకు ఎలా అందుతాయంటే వైర్‌లెస్, టెలిఫోన్, టి.వి. ఇలా చాలా సాధనాలు వచ్చాయి వాటి కంటే కూడా స్పష్టంగా మీరు గ్రహించగలరు. ఏకాగ్రతా శక్తి ద్వారా గ్రహణశక్తి పెరుగుతుంది. ఈ ఆధారాలన్నీ (సాధనాలు) సమాప్తి కానున్నవి ఈ సాధనాలన్నీ దేని ఆధారంగా పని చేస్తాయి? కరెంట్ ఆధారంగా. సుఖ సాధనాలన్నింటిలో ఎక్కువ కరెంట్ ఆధారంగానే పనిచేస్తాయి. మరయితే మీ ఆధ్యాత్మిక ప్రకాశం, ఆత్మిక ప్రకాశం ఈ పని చేయలేవా! దగ్గరవి లేదా దూర తరంగాలను కూడా గ్రహించగలరు. కానీ ఇప్పుడు మనస్సు, బుద్ధి రెండూ ఏకాగ్రం అవ్వాలి. ఏకాగ్రతా శక్తి ద్వారానే గ్రహణ శక్తి పెరుగుతుంది. చాలా అనుభవాలు చేసుకుంటారు. నిస్వార్ధంగా, స్వచ్ఛంగా, స్పష్టంగా సంకల్పం చేయగానే అవి చాలా త్వరగా అనుభవం చేయిస్తాయి. శాంతిశక్తి ముందు విజ్ఞాన శక్తి ఒంగిపోతుంది. విజ్ఞానంలో కూడా ఏదో లోపం ఉంది దానిని తొలగించుకోవాలి అని ఇప్పుడు కూడా భావిస్తున్నారు. అందువలన బాప్‌దాదా మరలా ధ్యాస ఇప్పిస్తున్నారు - ఇదే అంతిమ స్థితి మరియు అంతిమ సేవ. ఈ సంకల్పశక్తి సేవను చాలా తీవ్రం చేస్తుంది. అందువలన సంకల్పశక్తిపై మరింత ధ్యాస పెట్టండి. పొదుపు చేయండి మరియు జమ చేసుకోండి, ఇది చాలా పనికొస్తుంది. ఈ సంకల్పశక్తి ద్వారానే ప్రయోగిగా కాగలరు. విజ్ఞానానికి గొప్పతనం ఎందుకు ఉంది? ప్రయోగంలోకి వస్తుంది కనుకనే విజ్ఞానం మంచిగా పని చేస్తుంది అని అందరు భావిస్తున్నారు. అదేవిధంగా శాంతిశక్తిని ప్రయోగించడానికి ఏకాగ్రతాశక్తి కావాలి. ఏకాగ్రతకి ముఖ్య ఆధారం - మనస్సుని అదుపులో ఉంచుకునే శక్తి. దీని ద్వారా మనోబలం పెరుగుతుంది. మనోబలానికి గొప్ప మహిమ ఉంది. మంత్రతంత్రాల వారు కూడా మనోబలం ద్వారా అల్పకాలిక అద్భుతాలు చూపిస్తారు. కానీ మీది విధిపూర్వకమైనది, మంత్రతంత్రాలు కాదు. మీరు విధిపూర్వకంగా కళ్యాణం యొక్క అద్భుతాన్ని చూపిస్తారు, అదే వారికి వరదానం అయిపోతుంది. సంకల్పశక్తి యొక్క ప్రయోగం ఆత్మలకు వరదానంగా సిద్ధిస్తాయి. కనుక మొదట మనస్సుని అదుపులో ఉంచుకునే నియంత్రణాశక్తి ఉందా అని పరిశీలించుకోండి. విజ్ఞాన శక్తి స్విచ్ ఆన్ చేస్తే సెకనులో పనిచేస్తుంది, ఆఫ్ చేస్తే ఆగిపోతుంది. అదేవిధంగా ఒక సెకనులో మనస్సుని ఎక్కడ కావాలంటే, ఎలా కావాలంటే, ఎంత సమయం కావాలంటే అంత సమయం అదుపు చేయగలుగుతున్నారా? దీని ద్వారా స్వయం కొరకు మరియు సేవ కొరకు కూడా చాలా మంచి, మంచి సిద్ధి రూపాలు కనిపిస్తాయి. కానీ సంకల్పశక్తి యొక్క జమాఖాతాపై ధ్యాస ఇప్పుడు సాధారణంగా ఉన్నట్లుగా బాప్‌దాదా చూశారు. ఎంత ఉండాలో అంత లేదు. సంకల్పం ఆధారంగా మాట మరియు కర్మ స్వతహాగా ఉంటాయి. వేర్వేరుగా శ్రమ చేయవలసిన అవసరం లేదు. ఈరోజు మాటను అదుపు

Created by Universal Document Converter

చేసుకోవాలి, ఈరోజు దృష్టిపై ధ్యాస పెట్టాలి, ఈరోజు వృత్తిపై ధ్యాస పెట్టుకుని మార్చుకోవానికి శ్రమించటం అనేది ఉండదు. సంకల్పశక్తి శక్తివంతంగా ఉంటే ఇవన్నీ స్వతహాగానే కంట్రోల్‌లోకి వచ్చేస్తాయి. శ్రమ నుండి రక్షించబడతారు కనుక సంకల్పశక్తి యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి.

ఇవన్నీ అలవాటు అవ్వాలనే విశేషంగా భట్టీలు పెడతారు. ఇక్కడి ఈ అలవాటు భవిష్యత్తుకి కూడా ధ్యాస ఇప్పిస్తూ ఉంటుంది అప్పుడే అవినాశి అవుతుంది. గొప్పతనం ఏమిటో అర్ధమైందా? బాబా ఇచ్చిన చాలా ఉన్నతోన్నత ఖజానా మీ దగ్గర ఉంది. శ్రేష్టసంకల్పం, శుభభావన, శుభకామనతో కూడిన సంకల్ప ఖజానా ఉందా? బాబా అందరికీ ఇచ్చారు కానీ నెంబర్‌వారీగా జమ చేసుకుంటున్నారు మరియు ప్రయోగంలోకి తీసుకువచ్చే శక్తి కూడా నెంబర్‌వారీగా ఉంది. శుభభావన, శుభకామన దీని యొక్క ప్రయోగం ఇప్పుడు కూడా చేసారా? విధిపూర్వకంగా చేయటం ద్వారా సిద్ధి అనుభవం అవుతుందా? ఇప్పుడు కొద్ది కొద్దిగా అనుభవం అవుతుంది. చివరికి మీ సంకల్పశక్తి ఎంత గొప్పది అయిపోతుందంటే - సేవలో నోటి ద్వారా సందేశం ఇవ్వడానికి సమయాన్ని, ధనాన్ని ఉపయోగిస్తున్నారు దీని వలన అలసిపోతున్నారు మరియు అలజడిలోకి కూడా వస్తున్నారు కానీ శ్రేష్టసంకల్పాల సేవలో ఇవన్నీ రక్షించబడతాయి. కనుక దీనిని పెంచుకోండి. ఈ సంకల్పశక్తిని పెంచుకోవటం ద్వారా ప్రత్యక్షత కూడా త్వరగా జరుగుతుంది. ఇప్పుడు 62 - 63 సంవత్సరాలు అయిపోయాయి, ఇంత సమయంలో ఎంతమంది ఆత్మలను తయారుచేసారు? 9 లక్షల మంది కూడా పూర్తి అవ్వలేదు. విశ్వమంతటికీ సందేశం అందించాలంటే ఎన్ని కోట్ల ఆత్మలు ఉన్నారు? ఇప్పటి వరకు కూడా భగవంతుడు వీరి టీచర్, భగవంతుడు వీరిని నడిపిస్తున్నారు, చేయించేవాడు పరమాత్మ .... అనేది స్పష్టం అవ్వలేదు. మంచి కార్యం, శ్రేష్ట కార్యం చేస్తున్నారు అనే మాట అయితే వచ్చింది కానీ చేయించేవారు ఇప్పటికీ గుప్తంగా ఉన్నారు. ఈ సంకల్పశక్తి ద్వారా ప్రతి ఒక్కరి బుద్ధిని పరివర్తన చేయగలుగుతున్నారా! అయ్యో ప్రభూ! అనే రూపంలో అయినా లేదా తండ్రి రూపంలో అయినా ప్రత్యక్షమవ్వాలి. కనుక బాప్‌దాదా ఇప్పుడు కూడా మరలా ధ్యాస ఇప్పిస్తున్నారు - సంకల్పశక్తిని పెంచుకోండి మరియు ప్రయోగంలోకి తీసుకువస్తూ ఉండండి. అర్ధమైందా!

మనస్సు ఏకాగ్రం అవ్వాలని బాప్‌దాదా ఏదైతే అభ్యాసం చెప్పారో దానిని చేయాలి ఎందుకంటే సమస్య అకస్మాత్తుగా వస్తుంది కనుక ఆ సమయంలోనే మనోబలం ఉంటే సమస్య సమాప్తి అయిపోతుంది, సమస్య పాఠం చదివించడానికి నిమిత్తం. రోజంతటిలో ఈ వ్యాయామాన్ని అభ్యసిస్తూ ఉండండి. మంచిది!

**నలువైపుల ఉన్నటువంటి శ్రేష్ట ఆత్మలకి, ఆది, మధ్య, అంతిమంలో శ్రేష్టపాత్ర అభినయించే ఆత్మలకు, సదా మీ శ్రేష్టసంకల్ప విధిని అనుభవం చేసుకునేవారికి, సదా సహజయోగితో పాటు వెనువెంట ప్రయోగి అయ్యేవారికి, సంకల్పశక్తి ద్వారా సదా సర్వశక్తులను పెంచుకునేవారికి, మనస్సు, బుద్ధిని నియంత్రణలో ఉంచుకునేవారికి, సదా ప్రయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# క్రొత్త శతాబ్దంలో మీ నడవడిక మరియు ముఖం ద్వారా ఫరిస్తా స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి ..... 31-12-99

ఈరోజు బాప్‌దాదా పరమాత్మ పాలనకు అధికారులు అయిన తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. స్వయంగా పరమాత్మని పాలనలో పాలింప బడుతున్నారంటే ఎంత భాగ్యవంతులు! మమ్మల్ని పరమాత్మ పాలిస్తున్నారు అని ప్రపంచం వారు కూడా అంటారు కానీ ప్రత్యక్షంలో మాత్రం కొద్దిమంది విశేష ఆత్మలైన మీరే పాలింపబడుతున్నారు. పరమాత్మ పాలన, మరియు పరమాత్మ శ్రీమతం లభించాయి, ఆ శ్రీమతం ఆధారంగా నడుస్తున్నారు, పాలింపబడుతున్నారు. స్వయాన్ని ఈవిధమైన విశేష ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారా? మీ మహానత గురించి తెలుసా? వర్తమాన సమయంలో బ్రాహ్మణాత్మలు మహానాత్మలే అంతేకాకుండా భవిష్యత్తులో కూడా సర్వ శ్రేష్ఠ మహానాత్మలు! ద్వాపరయుగంలో కూడా మీ జడచిత్రాలు ఎంత ఉన్నతంగా తయారవుతాయంటే మీ చిత్రాల ముందుకు వెళ్ళగానే నమస్కారం చేస్తారు. మీకు ఎంత గొప్పతనం అంటే ఈనాటి వరకు కూడా ఏ ఆత్మనైనా దేవతగా తయారుచేస్తే అంటే లక్ష్మీ నారాయణులు, సీతారాముల వేషం వేసి తయారు చేస్తే లేదా దేవత యొక్క పాత్రను అభినయిస్తే; వీరు సాధారణ మనుష్యులు అని తెలిసినప్పటికీ కూడా దేవతా పాత్రను అభినయిస్తున్న ఆ సాధారణ ఆత్మకి కూడా నమస్కరించేస్తారు. మీ రూపానికి గొప్పతనం ఎలాగూ ఉంటుంది కానీ నామధారి ఆత్మలను కూడా మహాన్‌గా భావిస్తారు. ఈవిధమైన మహానతను అనుభవం చేసుకుంటున్నారా? తెలుసా, అర్థం చేసుకుంటున్నారా లేక ప్రత్యక్షరూపంలో స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఎందుకంటే అనుభవం చేసుకోవటమే ముఖ్య ఆధారం.

బాప్‌దాదా పిల్లలందరినీ అనుభవీమూర్తిగా తయారుచేస్తున్నారు. కేవలం వినేవారు లేదా తెలుసుకునేవారిగానే కాదు. అనుభవం అనేది ప్రతి ఒక్కరి ముఖం మరియు నడవడిక ద్వారా తెలుస్తుంది. నడవడిక ద్వారా వారి స్థితి తెలిసిపోతుంది. కనుక మా నడవడిక ఎలా ఉంది అని చూసుకోండి. బ్రాహ్మణ నడవడిక ఉందా? బ్రాహ్మణులు అంటే సదా సంపన్న ఆత్మ. శక్తులతో కూడా సంపన్నం, గుణాలతో కూడా సంపన్నం... మరయితే నడవడిక ఆవిధంగా ఉందా? వీరు సాధారణంగా ఉన్నా కానీ అలౌకికంగా ఉన్నారు అని మీ ముఖం ద్వారా కనిపిస్తుందా? మీ అందరి దృష్టి, వృత్తి, వైబ్రేషన్స్ అలౌకికంగా అనుభవం అవుతున్నాయా? అంతిమజన్మ వరకు మీ యొక్క దివ్యత, మహానత జడచిత్రాల ద్వారా అనుభవం చేసుకుంటుంటే మరి వర్తమాన సమయంలో చైతన్య శ్రేష్ఠ ఆత్మలైన మీ ద్వారా అనుభవం అవుతుందా? జడచిత్రాలు మీవే కదా? అమృతవేళ నుండి ప్రతి నడవడికను పరిశీలించుకోండి - మా దృష్టి అలౌకికంగా ఉందా? ముఖకవళికలు సదా హర్షితంగా ఉంటున్నాయా? ఏకీరసంగా,అలౌకికంగా ఉన్నాయా లేక సమయానుసారం మారిపోతూ ఉన్నాయా? కేవలం యోగంలో కూర్చున్నప్పుడు లేదా ఏదో విశేష సేవా సమయంలోనే అలౌకిక స్మృతి, వృత్తి ఉంటు న్నాయా లేక సాధారణ కర్మ చేస్తూ కూడా ముఖం మరియు నడవడిక విశేషంగా ఉంటున్నాయా? మీరు ఏ పనిలోనో బిజీగా ఉన్నప్పుడు, ఏదో అలజడి విషయం ఎదురుగా వచ్చినప్పుడు కూడా ఎవరైనా మిమ్మల్ని చూస్తే, మీరు అలౌకికంగా ఉంటున్నారా? సాధారణ కార్యంలో కూడా మాట, నడవడిక, ముఖం అతీతంగా, ప్రయోగంగా అనుభవం

Created by Universal Document Converter

అవుతున్నాయా? అని పరిశీలించుకోండి. ఏ సమయంలోనైనా ఏ ఆత్మ అయినా అకస్మాత్తుగా మీ ఎదురుగా వస్తే మీ యొక్క వైబ్రేషన్స్ ద్వారా, మాట, నడవడిక ద్వారా – వీరు అలౌకిక ఫరిస్తా అని అనుకుంటున్నారా? ఎందుకంటే ఈరోజు సంగమం యొక్క రోజు. పాత శతాబ్దం వెళ్ళిపోతుంది, క్రొత్తది వస్తుంది. కనుక విశ్వం ముందు ఏమి నవీనత కనిపించాలి? లోపల స్మృతి ఉంటుంది లేదా అర్థం చేసుకుంటున్నారు అనేది వేరే విషయం కానీ స్థాపనా సమయం గురించి ఆలోచించండి – స్థాపన జరిగి ఎంత సమయం గడిచిపోయింది? జరిగిపోయిన సమయం అనుసరించి ఇప్పుడు ఇంకా ఎంత సమయం మిగిలి ఉంది? మరయితే ఏమి అనుభవం అవ్వాలి? చాలా మంచి, మంచి పురుషార్థీలు మంచి పురుషార్థం కూడా చేస్తున్నారు, ఎగురుతున్నారు అని బాప్‌దాదాకి తెలుసు; కానీ ఈ 21వ శతాబ్దంలో బాప్‌దాదా కొత్తదనాన్ని చూడాలనుకుంటున్నారు. అందరు మంచివారు, విశేషమైనవారు, గొప్పవారు కూడా కానీ బాబా యొక్క ప్రత్యక్షతకి ఆధారం – సాధారణ కార్యంలో ఉంటూ కూడా ఫరిస్తా స్థితి మరియు నడవడిక ఉండాలి. విషయం అలాంటిది, పని అటువంటిది, పరిస్థితులు అటువంటివి, సమస్య ఆవిధంగా ఉంది అందువలనే సాధారణత వచ్చేసింది ఇలా బాప్‌దాదా చూడాలనుకోవటం లేదు. ఫరిస్తా స్వరూపం అంటే స్మృతిస్వరూపంలో ఉండాలి, సాకారరూపంలో ఉండాలి. కేవలం అర్థం చేసుకోవటం, స్మృతిలో ఉంచుకోవటం వరకు కాదు; స్వరూపంలో ఉండాలి. ఏ సమయంలోనైనా, ఎటువంటి పరిస్థితిలోనైనా అలౌకిక స్వరూపం అనుభవం అవ్వాలి. ఈవిధంగా పరివర్తన కావాలి. ఇలా ఉన్నారా లేక కొద్దిగా మారుతున్నారా? విషయం ఎలాంటిదో అలాంటి స్వరూపాన్ని తయారు చేసుకోకండి. విషయం మిమ్మల్ని ఎందుకు మార్చాలి? మీరు విషయాన్ని మార్చండి. మాట మిమ్మల్ని మారుస్తుందా లేక మీరు మాటని మార్చుకోవాలా? పరివర్తన అని దేనిని అంటారు? ప్రత్యక్ష జీవితం యొక్క ఉదాహరణ అని దేనిని అంటారు? ఎటువంటి సమయం మరియు ఎటువంటి పరిస్థితియో అటువంటి స్వరూపంగా అవ్వటం అనేది సాధారణ ప్రజలకి కూడా ఉంటుంది. కానీ ఫరిస్తా అంటే పాత లేదా సాధారణ నడవడిక, మాట నుండి అతీతం.

ఇప్పుడు మీ టాపిక్ ఒకటి ఉంది కదా – సమయం యొక్క పిలుపు. విశేష ఆత్మలైన మీ గురించి సమయం యొక్క పిలుపు ఏమిటంటే ఇప్పుడు ఫరిస్తాగా అంటే అలౌకిక జీవితం స్వరూపంలో కనిపించాలి. ఇలా జరుగుతుందా? టీచర్స్ చెప్పండి? ఎప్పుడు జరుగుతుంది? జరుగుతుంది అనేది చాలా మంచి విషయం కానీ ఎప్పుడు జరుగుతుంది? ఒక సంవత్సరం కావాలా? 2000వ సంవత్సరం పూర్తి అవ్వాలా? ఎవరైతే కొద్ది సమయం కావాలంటారో వారు చేతులు ఎత్తండి? ఒక సంవత్సరం కాకపోతే 6 నెలలు, 6 నెలలు కాకపోతే 3 నెలలు కావాలా చెప్పండి! దీనిలో చేతులు ఎత్తడం లేదు. మీ స్లోగన్ ఏమిటి? గుర్తు ఉందా? “ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు” ఈ స్లోగన్ ఎవరిది? బ్రాహ్మణులదా లేక దేవతలదా? బ్రాహ్మణులదే కదా! ఏమైనా కానీ అలౌకికత పోకూడదు, ఈ కొత్త శతాబ్దంలో బాప్‌దాదా ఇదే చూడాలనుకుంటున్నారు. దీనికొరకు నాలుగు మాటలపై ధ్యాస ఉంచు కోవాలి. అవి ఏవి? కొత్త విషయాలు కాదు పాత విషయాలే కానీ మరలా చెప్తున్నాను – 1. శుభచింతకులు 2. శుభ చింతన 3. శుభభావన, వీరు మారితే నేను మారతాను అనే భావన ఉండకూడదు. వారి పట్ల కూడా శుభభావన మరియు మీ పట్ల కూడా శుభభావన 4. శుభ శ్రేష్ఠ స్మృతి మరియు స్వరూపం. శుభం అనే ఒక మాటను స్మృతి

Created by Universal Document Converter

ఉంచుకోండి, దీనిలో నాలుగు విషయాలూ వచ్చేస్తాయి. అన్నింటిలో శుభం అనే ఒక మాటను గుర్తు పెట్టుకోవాలి. ఇది చాలాసార్లు విన్నారు, చాలాసార్లు చెప్పాను కూడా. ఇప్పుడు స్వరూపంలోకి తీసుకురావటంపై ధ్యాస ఉంచుకోవాలి. వీరిని తయారు అవ్వవలసింది వీరే అని బాప్‌దాదాకి తెలుసు మరియు రాబోయే వారు కూడా సాకార రూపంలో మిమ్మల్నే చూస్తారు.

ఈరోజు ఈ సంవత్సరం యొక్క చివరి రోజు కదా! బాప్‌దాదా ఎక్కువమంది పిల్లల యొక్క సంవత్సరమంతటి లెక్కల ఖాతా చూశారు. ఏమి చూసి ఉంటారు? ముఖ్యంగా ఒక కారణాన్ని చూసారు. బాప్‌దాదా ఏమి చూసారంటే తొలగించుకునే మరియు ఇముడ్చుకునే శక్తి తక్కువగా ఉంది. వ్యతిరేఖంగా చూడటం, వినటం, ఆలోచించటం, జరిగిపోయిన విషయాలను తొలగించుకుంటున్నారు కూడా. తెలిసి ఉండి తొలగించుకోవటం ఒకటి, తెలియకుండా తొలగించుకోవటం మరొకటి. తొలగించుకుంటున్నారు కానీ మనస్సు అనే పళ్ళెం (ప్లేట్) లేదా పలక (స్లేట్) లేదా కాగితం ఏదైనా అనండి కానీ పూర్తిగా తొలగించుకోవటంలేదు. ఎందుకు తొలగించు కోలేకపోతున్నారు? దానికి కారణం - ఇముడ్చుకునేశక్తి శక్తిశాలిగా లేదు. సమయం అనుసరించి ఇముడ్చుకుంటున్నారు మరలా సమయానికి బయటికి వచ్చేస్తున్నాయి. అందువలన బాప్‌దాదా ఏవైతే నాలుగు మాటలు చెప్పారో అవి సదా ఉండటం లేదు. మనస్సు అనే పలక లేదా కాగితం పూర్తిగా స్వచ్ఛంగా కాకపోతే, పూర్తిగా చెరపకపోతే మరలా మంచిగా వ్రాసినా కానీ స్పష్టంగా ఉంటుందా? అంటే సర్వ గుణాలు, సర్వ శక్తులు ధారణ చేయాలనుకున్నా కానీ సదా మరియు పూర్తి శాతంలో చేయగలరా? అందువలన పూర్తిగా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా కూడా ఉండాలి. అప్పుడే ఈ శక్తులన్నింటినీ సహజంగా కార్యంలో ఉపయో గించగలరు. ఎక్కువ మంది ఆత్మల యొక్క పలక స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉండటం లేదు. కారణం ఇదే. కొద్దికొద్దిగా జరిగిపోయిన విషయాలు లేదా జరిగిపోయిన నడవడిక, వ్యర్ధవిషయాలు లేదా వ్యర్ధనడవడిక సూక్ష్మంగా అణిగి ఉంటున్నాయి; అవి మరలా సమయానికి సాకార రూపంలోకి వచ్చేస్తున్నాయి. కనుక సమయానుసారం మొదట పరిశీలించుకోండి. మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి, ఇతరులను పరిశీలన చేయటంలో నిమగ్నమవ్వకండి ఎందుకంటే ఇతరులను పరిశీలించడం సహజం అనిపిస్తుంది. స్వయాన్ని పరిశీలించుకోవటం కష్టం అనిపిస్తుంది. నా మనస్సు అనే పలక వ్యర్ధం నుండి మరియు జరిగిపోయిన విషయాల నుండి పూర్తి స్వచ్ఛంగా ఉందా? అని పరిశీలించుకోండి. అన్నింటికంటే సూక్ష్మరూపం - తరంగాల రూపంలో ఉండి పోతుంది. ఫరిస్తా అంటే పూర్తిగా స్వచ్ఛం మరియు స్పష్టం. ఇముడ్చుకునే శక్తి ద్వారా అశుభాన్ని కూడా శుభంలోకి పరివర్తన చేసుకుని ఇముడ్చుకోండి. అశుభాన్ని అశుభంగా ఇముడ్చుకోకండి, శుభంలోకి మార్చుకుని ఇముడ్చుకోండి. అప్పుడే ఈ కొత్త శతాబ్దంలో నవీనత వస్తుంది.

రెండవ విషయం ఏమి చూసానో చెప్పనా? చెప్పనా లేక మోతాదు ఎక్కువ అయిపోయిందా? బాప్‌దాదా ఇంతకు ముందు చెప్పారు - ఎలాగైనా కానీ మిమ్మల్ని నేను నాతోపాటు పరంధామానికి తీసుకువెళ్ళాల్సిందే. కొట్టి అయినా సరే, ప్రేమతో అయినా సరే తీసుకువెళ్ళాల్సిందే. అజ్ఞానులను అయితే కొట్టటం ద్వారా (శిక్షించటం) మరియు పిల్లలైన మిమ్మల్ని ప్రేమతో తీసుకువెళ్తాను. అదేవిధంగా బాప్‌దాదా ఇప్పుడు కూడా చెప్తున్నారు - ఏమి చేసి అయినా కానీ మహానాత్మలను ఫరిస్తా రూపంలో ప్రపంచం ముందు ప్రత్యక్షం చేయవలసిందే. తయారేనా కదా! బాప్‌దాదా చెప్పారు

Created by Universal Document Converter

కదా – ఏమి చేసి అయినా సరే తయారు చేయవలసిందే లేకపోతే కొత్త ప్రపంచం ఎలా వస్తుంది! మంచిది.

మరోవిషయం ఏమి చూశారు? సంవత్సరం యొక్క అంతిమం కదా! బాప్‌దాదా చాలామంది అనే మాట అంటున్నారు. అందరూ అని అనటంలేదు, ఎక్కువమందిలో ఏ విషయం చూశారు? ఎందుకంటే కారణాన్ని నివారణ చేసినప్పుడే నవ నిర్మాణం జరుగుతుంది. రెండవ కారణం – రకరకాల రూపాలలో సోమరితనం చూసారు. కొంతమందిలో చాలా రాయల్‌రూపం యొక్క సోమరితనం కూడా చూసారు.

సోమరితనానికి కారణం ఒకే మాట – "అన్నీ జరుగుతాయి" ఎందుకంటే సాకార రూపంలో అయితే ప్రతి ఒక్కరి ప్రతి కర్మను ఎవరూ చూడలేరు. సాకార బ్రహ్మ కూడా సాకారంలో ఉన్నప్పుడు చూడలేరు కానీ ఇప్పుడు అవ్యక్తరూపంలో ఎవరి యొక్క ఏ కర్మ అయినా చూడవచ్చు. పరమాత్మకి వేల, లక్షల కళ్ళు, లక్ష చెవులు ఉంటాయి అని మహిమ చేస్తారు కదా! ఇప్పుడు నిరాకారుడు మరియు సాకార బ్రహ్మ ఇద్దరు వెనువెంట చూడగలరు. ఎవరు ఎంత దాచినా కానీ కనిపిస్తుంది. దాచటంలో కూడా చాలా రాయల్టీగా (సూక్ష్మంగా) దాస్తున్నారు, సాధారణంగా కాదు. సోమరితనం 1.స్థూల రూపంలో ఉంటుంది, 2. లోతైన రూపంలో ఉంటుంది. కానీ రెండింటిలో ఒకే మాట " అన్నీ అవే జరుగుతాయి, ఏమౌతుందో చూస్తాము, ఏమి అవ్వదు ఇప్పుడయితే నడవండి తర్వాత చూద్దాము".... ఇవన్నీ సోమరితనం యొక్క సంకల్పాలు. కావాలంటే బాప్‌దాదా అందరికీ చెప్పగలరు కూడా. కానీ కొద్దిగా గౌరవం, పద్ధతి కాపాడాలి అని మీరంటారు కదా! అందువలన బాప్‌దాదా కూడా మీ గౌరవమర్యాదలను కాపాడుతున్నారు. కానీ ఈ సోమరితనం పురుషార్థాన్ని తీవ్రం కానివ్వదు, పాస్‌విత్‌ఆనర్ కానివ్వదు. "అన్నీ అవే జరుగుతాయి" అని స్వయం అనుకుంటున్నారు కదా అలాగే ఫలితంలో మీరు నడిచే వెళ్తారు కానీ ఎగరరు. కనుక ఏ రెండు విషయాలు చూసారో విన్నారా! పరివర్తనలో ఏదోక రూపంలో ప్రతి ఒక్కరిలో వేర్వేరు రూపాలలో సోమరితనం ఉంది. పిల్లలు ఏమౌతుందో చూస్తాంలే అంటుంటే ఆ సమయంలో బాబా నవ్వుకుంటున్నారు. బాప్‌దాదా కూడా ఏమౌతుందో చూడండి! అని అంటున్నారు. ఈరోజు ఇది ఎందుకు చెప్తున్నాను? ఎందుకంటే మీరు కావాలనుకున్నా, వద్దనుకున్నా బలవంతంగానైనా మిమ్మల్ని తయారుచేయవలసిందే మరియు మీరు తయారవ్వవలసిందే. ఈరోజు కొద్దిగా కఠినంగా చెప్పాను. ఎందుకంటే మీరు ఇది చేస్తాము, అది చేస్తాము... అని మీరు ప్లాన్స్ తయారు చేస్తున్నారు కానీ కారణాన్ని నివారణ చేయకపోతే అది అల్పకాలికం అవుతుంది. మరలా ఏదైనా విషయం వస్తే విషయమే అలాంటిది కదా! కారణమే అలాంటిది! నా కర్మలఖాతా అలా ఉంది! అని అంటారు. అందువలన తయారవ్వవలసిందే, అంగీకారమే కదా! టీచర్స్‌కి అంగీకారమేనా? విదేశీయులకి అంగీకారమేనా? బాప్‌దాదా చెప్తున్నారు – తయారవ్వవలసిందే. మరలా క్రొత్త శతాబ్దంలో తయారైపోయాము అని చెప్తారు కదా! తక్కువలో తక్కువ సమయం తీసుకోవాలి కదా! కానీ బాప్‌దాదా ఒక సంవత్సరము సమయం ఇస్తున్నారు. సహజమే కదా! విశ్రాంతిగా చేయండి. ఆరామ్ అంటే ఆ రామ్ అంటే బాబాని జ్ఞాపకం చేసిన తర్వాత చేయాలి. ఆరామ్ అంటే డన్‌లప్‌పరుపులపై విశ్రాంతి తీసుకోవటం కాదు. బాప్‌దాదాకి మీపై ఎక్కువ ప్రేమ ఉందా? మీకు బాబాపై ఎక్కువ ప్రేమ ఉందా? ఎవరికి ఉంది? బాబాకా లేక మీకా?

Created by Universal Document Converter

బాప్‌దాదాకి మీ అందరిపై నిశ్చయం ఉంది - పిల్లలైన మీరందరు ప్రేమకి ఫలితంగా బ్రహ్మాబాబా సమానంగా తప్పక తయారవుతారు. తయారవుతారు కదా! బాప్‌దాదా వదిలిపెట్టేది లేదు. ప్రేమ ఉంది కదా! ఎవరితో ప్రేమ ఉంటుందో వారి తోడు వదిలిపెట్టలేరు. బ్రహ్మాబాబాకి మీపై చాలా ప్రేమ ఉంది కనుక నా పిల్లలు ఎప్పుడు వస్తారు అని ఎదురు చూస్తుంటారు. కనుక సమానంగా అయితే తయారవుతారు కదా!

బ్రహ్మాబాబా యొక్క ఒక ఆత్మికసంభాషణ వినిపిస్తున్నాను. ఇప్పుడు జనవరి 18 రానున్నది కదా! కనుక బ్రహ్మాబాబా శివబాబాతో చెప్తున్నారు. నీవు పిల్లలచే తారీఖు నిర్ణయం చేయించు, నేను ఎప్పటి వరకు ఎదురుచూడను? అని. ఈ తారీఖు నిర్ణయించండి అని చెప్తున్నారు. అయితే శివబాబా ఏమి చెప్తారు? నవ్వుకుంటున్నారు. అయినప్పటికీ మరలా బాప్‌దాదా చెప్తున్నారు - పిల్లలే తారీఖు నిర్ణయిస్తారు కానీ బాప్‌దాదా కాదు. బ్రహ్మాబాబా చాలా స్మృతి చేస్తున్నారు. అయితే తారీఖు నిర్ణయిస్తారా?

క్రొత్త సంవత్సరంలో సమానంగా అయ్యే ఈ ధృడసంకల్పం చేయండి. మేము ఫరిస్తాగా తయారవ్వవలసిందే అనే లక్ష్యం పెట్టుకోండి. ఇప్పుడు పాత విషయాలను సమాప్తి చేయండి. మీ అనాది, ఆది సంస్కారాలను ప్రత్యక్షం చేయండి. నడుస్తూ, తిరుగుతూ నేను బాబా సమాన ఫరిస్తాను, నాకు పాత సంస్కారాలు, పాత విషయాలతో ఏ సంబంధం లేదు అని స్మృతి ఉంచుకోండి. అర్ధమైందా? ఈ పరివర్తనా సంకల్పానికి నీరు ఇస్తూ ఉండాలి. ఎలాగైతే బీజానికి నీరు, ఎండ ఉన్నప్పుడే ఫలానిస్తుంది అదేవిధంగా ఈ సంకల్పమనే బీజానికి స్మృతి అనే నీరు మరియు ఎండనిస్తూ ఉండాలి. బాప్‌దాదాతో నేను చేసిన ప్రతిజ్ఞ ఏమిటి? అనేది మాటిమాటికి పునరావృత్తం చేసుకోండి. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి మహాన్ ఆత్మలకు, స్వపరివర్తన శక్తిని ప్రతి సమయం కార్యంలో ఉపయోగించేవారికి, విశ్వపరివర్తన ఆత్మలకు, సదా ధృడనిశ్చయం ద్వారా ప్రత్యక్ష స్వరూపం చూపించే బ్రాహ్మణుల నుండి ఫరిస్తా స్వరూప ఆత్మలకు, సదా ఒక బాబా తప్ప ఇంకెవ్వరు లేరు ఇలా బాబా సమానంగా అయ్యే ఆత్మలకు, బాప్‌దాదా ప్రేమకి రిటన్ ఇచ్చే మహావీర్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter